


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక :25 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శనివారం 28 సెప్టెంబర్ 2024 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :25 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SAT 28 SEPTEMBER 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## నా మతం మానవత్వం..


# ఇదే రాసుకోండి

**ఏపీలో రాక్షస రాజ్యం నడుస్తోంది**

**నా కులం ఏందో అందరికీ తెలుసు.. నా మతం మానవత్వం అని డిక్లరేషన్ లో రాసుకోండి: జగన్**

- దేవుడి దర్శనానికి వెళ్తామంటే అడ్డుకునేందుకు నోటీసులు
- లడ్డూ వివాదంలో డైవర్షన్ కోసమే ఇవన్నీ చేస్తున్నారు
- లడ్డూ పవిత్రతను దెబ్బతీస్తూ బాబు అడ్డంగా దొరికిపోయారు
- బాబు హయాంలో 15 సార్లు, మా హయాంలో కూడా 18 సార్లు నెయ్యి ట్యాంకర్లు వెనక్కి పంపాం
- కల్తీ నెయ్యి ప్రసాదాలకు వాడలేదని ఈ నెల 20న ఈవో చెప్పారు
- భక్తుల్లో అనుమానపు బీజాలు వేయడం దుర్మార్గం కాదా?

- నాలుగు గోడల మధ్య బైబిల్ చదువుతానన్న జగన్
- 15 సార్లకు పైగా తిరుమలకు వెళ్లానన్న మాజీ సీఎం
- తనను డిక్లరేషన్ అడుగుతున్నారని మండిపాటు
- చంద్రబాబును బీజేపీ పెద్దలు ఎందుకు వెనకేసుకొస్తున్నారని ప్రశ్న



పెన్ పవర్ డెస్క్:నా మతం ఏమిటని అడుగుతున్నారు.. నా మతం మానవత్వం.. డిక్లరేషన్‌లో రాసుకోండి అంటూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. నా కులం, మతం ఏంటో ప్రజలందరికి తెలుసు. నా మతం మానవత్వం. నాలుగు గోడల మధ్య నేను బైబిల్ చదువుతా. బయటకు వెళ్తే అన్ని మతాలను గౌరవిస్తా. హిందుమత ఆచారాలను పాటిస్తా. ఇస్లాం, సిక్కు మత సంప్రదాయాలను గౌరవిస్తానని ఉద్ఘాటించారు. ఏపీలో రాక్షస రాజ్యం నడుస్తోందంటూ చంద్రబాబు క్షుద్ర రాజకీయాలపై అధ్యక్షులు,

వివరాలు 2లో..

## కేరళలో రెండో మంకీ పాక్స్ కేసు నమోదు... దేశంలో మూడోది




- వెల్లడించిన కేరళ ఆరోగ్య శాఖ
- విదేశాల నుంచి ఎర్నాకులం తిరిగి వచ్చిన వ్యక్తికి వ్యాధి
- ప్రస్తుతం అతడి పరిస్థితి నిలకడగా ఉందని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:కేరళలో మరో మంకీ పాక్స్ కేసు నమోదైంది. ఇటీవల విదేశాల నుంచి ఎర్నాకులం తిరిగి వచ్చిన వ్యక్తికి ఈ వ్యాధి నిర్ధారణ అయింది. ఈ మేరకు కేరళ ఆరోగ్య శాఖ వెల్లడించింది. అతడి నమూనాలను పరీక్షలకు పంపించగా పాజిటివ్‌గా

వివరాలు 2లో..

## ప్రతి ఒక్కరూ తిరుమల నిబంధనలను పాటించాల్సిందే

- తిరుమల కోట్ల మంది హిందువుల పుణ్యక్షేత్రమన్న చంద్రబాబు
- భక్తుల మనోభావాలను పరిరక్షించేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తుందని వ్యాఖ్య
- ఆలయ ఆచారాలకు భిన్నంగా ఎవరూ వ్యవహరించవద్దని విన్నపం



పెన్ పవర్ డెస్క్:తిరుమల లడ్డూ ప్రసాదం వ్యవహారం పూర్తిగా రాజకీయరంగు పులుముకుంది. తిరుమల పర్యటనకు వెళుతున్నానని జగన్ ప్రకటించిన తర్వాత... ఈ వ్యవహారం మరింత ముదిరింది. క్రైస్తవుడైన జగన్ తిరుమల డిక్లరేషన్ పై సంతకం చేసిన తర్వాతే శ్రీవారిని దర్శించుకోవాలని హిందూ సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ క్రమంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. కలియుగ వైకుంఠమైన తిరుమల శ్రీవారి ఆలయం కోట్ల మంది హిందువుల అతిపెద్ద పుణ్యక్షేత్రమని సీఎం చెప్పారు. ఈ దివ్యక్షేత్రం మన రాష్ట్రంలో ఉండడం మన అందరి అదృష్టమని అన్నారు. ఏడుకొండలవాడి పవిత్రతను కాపాడేందుకు,

వివరాలు 2లో..

## సముద్రంలో మునిగిపోయిన చైనా న్యూక్లియర్ సబ్‌మెరైన్!



- మే-జూన్ సమయంలో మునిగిపోయిందన్న అమెరికా రక్షణశాఖ సీనియర్ అధికారి
- శిక్షణ ప్రమాణాలు, పరికరాల నాణ్యతపై సందేహాలు వ్యక్తం చేసిన అధికారి
- అలాంటి సమాచారం తమ వద్ద లేదన్న వాషింగ్టన్‌లోని చైనా రాయబారి

పెన్ పవర్ డెస్క్:చైనాకు చెందిన అణుశక్తి సామర్థ్యం కలిగిన అత్యాధునిక జలాంతర్గామి ఒకటి సముద్రంలో మునిగిపోయింది. ఈ ఏడాది తొలి నాళ్లలో మునిగిపోయిందని అమెరికా రక్షణ శాఖకు చెందిన సీనియర్ అధికారి ఒకరు గురువారం వెల్లడించారు. చైనా తన సైనిక సామర్థ్యాలను

వివరాలు 2లో..

## పోలీస్ కస్టడీలో కీలక విషయాలను వెల్లడించిన జానీ మాస్టర్...?

- బాధితురాలి ఆరోపణలు నిరాధారమైనవన్న జానీ మాస్టర్
- ఆమెతో తానే ఇబ్బందులు పడ్డానన్న జానీ మాస్టర్
- ఈ విషయాన్ని దర్శకుడు సుకుమార్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు వెల్లడి



పెన్ పవర్ డెస్క్: లైంగిక వేధింపుల కేసులో అరెస్టైన ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌ను నార్సింగి పోలీసులు విచారిస్తున్నారు. అతనిని పోలీసులు మూడోరోజు కస్టడీకి తీసుకున్నారు. రికార్డ్ చేసిన బాధితురాలి స్టేట్‌మెంట్‌ను అతని ముందు ఉంచి పోలీసులు విచారణ జరిపారు. విచారణలో జానీ మాస్టర్ షాకింగ్ విషయాలు చెప్పినట్లుగా వార్తలు వస్తున్నాయి.మీడియా కథనాల మేరకు.... ఆమె చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని విచారణలో జానీ మాస్టర్ తెలిపాడు. ఆమె మైనర్‌గా ఉన్న సమయంలో వేధింపులకు గురి చేసిన

వివరాలు 2లో..

## జగన్ హయాంలోనే తిరుమల లడ్డూలో కల్తీ... సీజేఐకి లేఖ రాశాను

- లడ్డూలో జంతువుల కొవ్వు ఉన్నట్టు ల్యాబ్ పరీక్షల్లో తేలిందన్న షర్మిల
- నిజానిజాలు ప్రజలకు తెలియాలని వ్యాఖ్య
- తిరుమల డిక్లరేషన్ అందరికీ వర్తిస్తుందన్న షర్మిల




పెన్ పవర్ డెస్క్:తిరుమల లడ్డూ కల్తీపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ హయాంలోనే తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందని ఆమె అన్నారు. పవిత్రమైన లడ్డూలో జంతువుల కొవ్వు ఉన్నట్టు ల్యాబ్ పరీక్షల్లో నిర్ధారణ అయిందని చెప్పారు. ఈ దారుణ ఘటనపై ప్రజలకు నిజానిజాలు తెలియాల్సి ఉందని అన్నారు. లడ్డూ కల్తీ వ్యవహారంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి తాను

వివరాలు 2లో..

## జగన్ ఎందుకు సంతకం చేయాలి?

- తిరుమల డిక్లరేషన్ పై జగన్ సంతకం పెట్టరన్న భూమన
- సంతకం చేయకుండానే స్వామివారిని దర్శించుకుంటామని వ్యాఖ్య
- తమను ఎవరూ అడ్డుకోలేరన్న టీటీడీ మాజీ చైర్మన్



పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తిరుమల పర్యటన ఉత్కంఠను రేకెత్తించిన సంగతి తెలిసిందే. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారిపై తమకు విశ్వాసముందంటూ డిక్లరేషన్ లో జగన్ సంతకం చేయాల్సిందేనని కూటమి నేతలు, హిందూ సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలో వైసీపీ నేత, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి స్పందించారు. డిక్లరేషన్ పై జగన్ ఎందుకు సంతకం పెట్టాలని భూమన ప్రశ్నించారు. జగన్ ఆ పని చేయరని స్పష్టం చేశారు. సంతకం చేయకుండానే శ్రీవారిని దర్శించుకుంటామని చెప్పారు. తమను ఎవరూ అడ్డుకోలేరని అన్నారు. మరోవైపు చివరి క్షణంలో తిరుమల పర్యటనను జగన్ రద్దు చేసుకోవడం గమనార్హం.

## న్యమతస్తుల కోసం టీటీడీ కీలక నిర్ణయం... తిరుమలలో బోర్డులు ఏర్పాటు

- జగన్ తిరుమల పర్యటన ప్రకటనతో తెరపైకి డిక్లరేషన్ అంశం
- హిందూయేతరులు పాటించాల్సిన నిబంధనలతో బోర్డులు
- టీటీడీ నిబంధనలు తప్పక పాటించాల్సిందేనన్న సీఎం చంద్రబాబు

పెన్ పవర్ డెస్క్: వైసీపీ అధినేత జగన్ తిరుమల పర్యటనకు వెళతానని ప్రకటన వెలువడగానే, అన్యమతస్తులు-డిక్లరేషన్ అంశం తెరపైకి వచ్చింది. ఈ నేపథ్యంలో, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక నిర్ణయం తీసుకుంది.తిరుమల శ్రీవారి దర్శనానికి

వివరాలు 2లో..



## వందేళ్ల క్రితమే వైఎస్ కుటుంబం క్రైస్తవ మతం తీసుకుంది... అప్పటి నుంచి వాళ్లు క్రీస్తునే నమ్ముతున్నారు

- జగన్ పెళ్లి క్రైస్తవ సాంప్రదాయం ప్రకారం జరిగిందన్న ఆనం
- వైఎస్ సమాధి వద్ద శిలువ ఉంటుందని వ్యాఖ్య
- తిరుమల డిక్లరేషన్ పై జగన్ సంతకం చేయాల్సిందేనన్న ఆనం



పెన్ పవర్ డెస్క్: వైసీపీ అధినేత జగన్ ఒక హాఫ్ టికెట్ అని టీడీపీ నేత ఆనం వెంకటరమణారెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన హిందువా? లేక క్రిస్టియనా? అని ప్రశ్నించారు. వందేళ్ల క్రితం 1925లో వైఎస్ కుటుంబం క్రైస్తవ మతం తీసుకుందని చెప్పారు. ఆనాటి నుంచి ఇప్పటి వరకు వైఎస్ కుటుంబం ఏసుక్రీస్తునే నమ్ముతోందని తెలిపారు. జగన్ తల్లి విజయమ్మ, భార్య భారతి, సోదరి షర్మిల

వివరాలు 2లో..

## నేడు హైదరాబాద్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము... నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు



- హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు
- ఉదయం తొమ్మిది గంటల నుంచి పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపు
- బేగంపేట నుంచి బొల్లారం వరకు ట్రాఫిక్ మళ్లింపు ఉంటుందన్న అడిషనల్ సీపీ

పెన్ పవర్ డెస్క్:భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ రాను న్నారు. రాష్ట్రపతి రాక నేపథ్యంలో రేపు నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నారు.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# దశాబ్దంలో ఎంతో మార్పు... ఫలితాలు ఇస్తున్న మేక్ ఇన్ ఇండియా

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం నిర్వహిస్తున్న 'మేక్ ఇన్ ఇండియా క్యాంపెయిన్' 10 ఏళ్లు పూర్తి చేసుకుంది.సాధ్యమైనన్ని రకాలుగా 'మేక్ ఇన్ ఇండియా'కు ప్రోత్సాహాన్ని ఇవ్వడానికి భారత ప్రభుత్వం కట్టుబడి ఉన్నది. సంస్కరణల మార్గంలో భారతదేశం పురోగతిలో సాగిపోతూనే ఉంటుంది. మనమందరం కలిసికట్టుగా స్వయంసమృద్ధి ('ఆత్మనిర్భర్ భారత్') దిశగా, అభివృద్ధి చెందినటువంటి భారతదేశాన్ని ('వికసిత్ భారత్'ను) ఆవిష్కరించుదామని ప్రధాని పిలుపు ఇచ్చారు. మేక్ ఇన్ ఇండియా ఇతర ప్రధాన విజయాలు 2023-24లో రూ. 1.55 లక్షల కోట్ల విలువైన ఖాదీ విక్రయాలు పీఎల్ఐ పథకం కింద రూ.1.28 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఇది 8.5 లక్షలకు పైగా ఉద్యోగాలను సృష్టించింది. 4 లక్షల కోట్లకు పైగా ఎగుమతులు పెరిగాయి. 2020లో టాయ్‌ల కోసం జాతీయ కార్యాచరణ ప్రణాళికను అమలు చేసినప్పటి నుంచి ఎగుమతులు 239 శాతం పెరిగాయి. గడచిన దశాబ్ద కాలంగా దీక్ష విజయవంతం కావడానికి అవిశ్రాంతంగా కృషి చేసిన వారికి ప్రధాన మంత్రి తన కృతజ్ఞతలు తెలిపారు.భారత్ మారుతోంది. ఒప్పుడు ఎన్నో దిగుమతులు.. ఇప్పుడు అన్నీ ఉత్పత్తులే. మేకిన్ ఇండియా నినాదం క్రమంగా ప్రతిఫలాలను ఇస్తోంది. ప్రధాని మోదీ కలలు సాకారమవుతుండడంతో పాటు.. దేశం అన్ని రంగాల్లో పురోగమిస్తోంది. 2014లో ప్రతిష్టాత్మకంగా మేకిన్ ఇండియాను లాంచ్ చేశారు మోదీ. భారత్‌ను ప్రపంచంలో టాప్ ఉత్పత్తి దేశంగా మార్చేందుకు కలలు కన్నారు. దీనికోసం పక్కా ప్రణాళికలతో ముందుకు సాగారు. పదేళ్ల తర్వాత ఇప్పుడు దాని ప్రతిఫలాలను దేశం చూస్తోంది. 2014లో దేశంలో 80శాతం మొబైల్ ఫోన్లను దిగుమతి చేసుకునే పరిస్థితుల్లో ఉంటే.. ఇప్పుడు 99.9శాతం మొబైల్స్ ఇక్కడే ఉత్పత్తి అవుతున్నాయి. అంతేకాదు.. యూకే, నెదర్లాండ్స్, ఆస్ట్రియా, ఇటలీ, సౌతాఫ్రికా వంటి దేశాలకు ఎగుమతులు కూడా సాగుతున్నాయి. డిఫెన్స్ ప్రొడక్షన్‌తోపాటు.. అంతరిక్షం, ఎలక్ట్రిక్ వాహనాలు, సెమీకండక్టర్ల తయారీ, నిర్మాణ రంగం, రైల్వే ఇన్‌ఫ్రాలోనూ అద్భుత ఫలితాలను సాధిస్తోంది.10 సంవత్సరాల క్రితం సెప్టెంబరు 25, 2014న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన ఈ చొరవ, తయారీపై భారతదేశం పునరుద్ధరణ దృష్టిని లక్ష్యంగా చేసుకుంది. భారతదేశాన్ని అత్యంత ఇష్టపడే ప్రపంచ తయారీ కేంద్రంగా ప్రోత్సహించడమే ప్రధాన ఉద్దేశ్యం. పెట్టుబడులను ఆకర్షించడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం, అత్యున్నత స్థాయి మౌలిక సదుపాయాలను నిర్మించడం ద్వారా భారతదేశాన్ని గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా ఉంచడం లక్ష్యంగా పెట్టుకుంది. వివిధ రంగాలలో ఎగుమతులను పెంచడంలో సహాయపడింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసింది. ప్రపంచ వేదికపై భారతీయ వ్యాపారాలు తమ సామర్థ్యాలను ప్రదర్శించడానికి అవకాశాలను సృష్టించింది. 'మేక్ ఇన్ ఇండియా' వెనుక ఉన్న విశాల దృక్పథాన్ని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.ఆత్మనిర్భర్ భారత ని నిర్మించాలనే తన ప్రభుత్వ లక్ష్యంతో ఎలా సక్సెస్ అయ్యిందో పేర్కొన్నారు. మేక్ ఇన్ ఇండియా క్యాంపెయిన్‌తో ఈ 10 సంవత్సరాలలో భారతదేశం ఎంత మారిపోయింది. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన, స్వయం సమృద్ధిగల దేశంగా మార్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మోదీ హామీ ఇచ్చారు. సంస్కరణలలో భారతదేశం పురోగతి కొనసాగుతుంది. మనం కలిసి ఆత్మనిర్భర్ విక్షిత్ భారత్‌ను నిర్మిస్తామని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు.మేక్ ఇన్ ఇండియా ప్రచారం వివిధ రంగాలలో ఎగుమతులను ఎలా పెంచింది. సామర్థ్యాలను సృష్టించింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసింది.దేశంలో స్టార్టప్‌ల సంఖ్య 2014లో 350 ఉండగా, 10 ఏళ్లలో స్టార్టప్ ఇండియా ప్రోగ్రామ్ కింద నమోదైన వాటి సంఖ్య 1.48 లక్షలకు పెరిగింది. టైర్ ఐఐ , టైర్ ఐఐఐ నగరాల నుండి వచ్చే స్టార్టప్‌లలో 45 శాతం వాటాను 2014 నుండి మంజూరు చేసిన 1 కోటి పేటెంట్లపై కూడా ప్రభుత్వం దృష్టి సారించింది. దేశంలో స్టార్టప్ ప్రారంభించిన ప్రతి గంటకు 15 లక్షల ఉద్యోగాలు సృష్టించబడుతున్నాయి. ఎంఎస్ఎంఈ లకు సంబంధించి, ఉద్యమ్ పోర్టల్‌లో 1.85 కోట్ల మహిళా యాజమాన్యంలోని ఎంటర్‌ప్రైజెస్‌తో సహా 4.91 కోట్లకు పైగా నమోదిత ఎంఎస్ఎంఈ లు కొనసాగుతున్నాయి. నమోదిత యూనిట్లు 21.17 కోట్ల ఉద్యోగాలను సృష్టించాయి. 2022-23లో భారతదేశ జీడీపీ కి 30.1 శాతం అందించాయి.బుల్లెట్ రైలు ప్రాజెక్టులు, కొత్త విమానాశ్రయాలు, స్మార్ట్ సిటీలు, రోడ్డు, రైలు నెట్‌వర్క్‌ల విస్తరణతో సహా అనేక పెద్ద మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు మేక్ ఇన్ ఇండియాతో ప్రారంభమైనవే.. ఇది లాజిస్టిక్స్ సమస్యలను పరిష్కరించడమే కాకుండా పారిశ్రామిక యూనిట్లకు మద్దతునిచ్చింది.మేక్ ఇన్ ఇండియాతో, డిజిటలైజేషన్, సాంకేతిక పురోగతి అనేక రంగాలలో కూడా కనిపించింది. ఎలక్ట్రానిక్స్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌లో స్వావలంబన పెరిగింది. మొబైల్ తయారీలో భారతదేశం అగ్ర దేశంగా మారింది. ఆపిల్, శాంసంగ్ సహా అనేక ఇతర ప్రపంచ కంపెనీలు భారతదేశంలో మొబైల్ తయారీ యూనిట్లను ఏర్పాటు చేశాయి. 2014లో, భారతదేశంలో కేవలం 2 యూనిట్లు మాత్రమే ఉత్పత్తి చేసేవి. ఇది 2020 నాటికి 200 కంటే ఎక్కువ యూనిట్లకు పెరిగింది.మేక్ ఇన్ ఇండియా రక్షణ రంగంలో స్వావలంబనను ప్రోత్సహించింది. భారతీయ కంపెనీలు ఇప్పుడు సైనిక పరికరాలు, ఆయుధాల ఉత్పత్తికి పెద్ద ఎత్తున సహకరిస్తున్నాయి. రక్షణ రంగంలో ఎఫ్‌డీఐ పరిమితిని ప్రభుత్వం 74 శాతానికి పెంచింది. తేలికపాటి యుద్ధ విమానం 'తేజస్' సహా అనేక స్వదేశీ రక్షణ పరికరాల ఉత్పత్తి ఈ చొరవలో ముఖ్యమైన భాగం

# నా మతం మానవత్వం.. ఇదే రాసుకోండి

- మొదటి పేజీ తరువాయి

మాజీ సీఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం ఆయన తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. దేవుడి దర్శనానికి వెళ్తామంటే అడ్డుకునేందుకు చూస్తున్నారని.. నోటీసులు ఇచ్చి అడ్డుకునే ప్రయత్నం చేశారని ధ్వజమెత్తారు. వైయస్ఆర్‌సీపీ నేతలకు నోటీసులిచ్చి అడ్డుకున్నారు. దర్శనానికి వెళ్తుంటే అడ్డుకోవడం దేశంలో ఇదే మొదటిసారి. దర్శనానికి వెళ్తామంటే అరెస్ట్ చేస్తామంటున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి బీజేపీ నేతలను తిరుపతికి రప్పించారు. బీజేపీ అగ్రనాయకత్వానికి ఈ విషయం తెలుసా? అని వైయస్ జగన్ ప్రశ్నించారు. నేను తిరుమలకు వెళ్తానంటే వేలాది మంది పోలీసులను మోహరించారు. లడ్డూ వివాదంలో డైవర్షన్ కోసమే ఇవన్నీ చేస్తున్నారు.

### లడ్డూ విశిష్టతను దెబ్బ తీసింది నువ్వు కాదా?

లడ్డూ పవిత్రతను దెబ్బతీస్తూ బాబు అడ్డంగా దొరికిపోయారు. రాజకీయ దుర్బుద్ధితోనే లడ్డూ విశిష్టతను దెబ్బ తీశారు. జంతువుల కొవ్వు కలిపినట్లు దుష్ప్రచారం చేశారు. చంద్రబాబు అబద్ధాలకు రెక్కలు కట్టాడు. ఆరు నెలకొకసారి నెయ్యి కొనుగోలు టెండర్లు జరుగుతాయి. ఎల్1 ఎవరొచ్చారో వారికే టెండర్లు ఇస్తారు. దశాబ్దాలుగా ఈ ప్రక్రియనే జరుగుతూ ఉంది. ప్రతి ట్యాంకర్ ఎన్ఏబీఎల్ సర్టిఫికెట్ తేవాలి. ట్యాంకర్ వచ్చాక కూడా టీటీడీ 3 టెస్టులు చేస్తుంది. ఒక్క టెస్ట్ ఫెయిల్ అయినా ట్యాంకర్‌ను వెనక్కి పంపుతారు. బాబు హయాంలో కూడా 15 సార్లు ట్యాంకర్లను వెనక్కి పంపారు. మా హయాంలో కూడా 18 సార్లు వెనక్కి పంపాం. తిరుమలలో ఇంత గొప్ప వ్యవస్థ ఉందని వైయస్ జగన్ వివరించారు.

### టీడీపీ ఆఫీస్‌లో ఎన్‌డీడీబీ రిపోర్ట్

జూలై 6, 12 తేదీల్లో నాలుగు ట్యాంకర్లు వచ్చాయి. ఆ నాలుగు ట్యాంకర్లు టెస్టులు ఫెయిల్ అయ్యాయి. టెస్టులు ఫెయిల్ అయిన 4 ట్యాంకర్లను వెనక్కి పంపారు. టెస్టులు ఫెయిల్ అయితే మైసూర్ ల్యాబ్‌కు పంపుతారు.. కానీ మొదటిసారిగా ఈ శాంపిల్స్‌ను గుజరాత్‌కు పంపారు. ట్యాంకర్లను వెనక్కి పంపి సదరు కంపెనీకి నోటీసులు ఇచ్చారు. 2 నెలల తర్వాత చంద్రబాబు యానిమల్ ఫ్యాట్ కలిసిందన్నారు. ఆ మరుసటి రోజే టీడీపీ ఆఫీస్‌లో ఎన్‌డీడీబీ రిపోర్ట్‌ను బయటపెట్టారు." అని వైయస్ జగన్ చెప్పారు.

### కల్తీ నెయ్యి కలిసిందని అబద్ధాలు

కల్తీ నెయ్యి ప్రసాదాలకు వాడలేదని ఈ నెల 20న ఈవో చెప్పారు. ఈ నెల 22న ఈవో ఇచ్చిన నివేదికలో కూడా ట్యాంకర్ల వెనక్కి పంపినట్లు ఉంది. అయిన సరే బాబు కల్తీ నెయ్యి కలిసిందని అబద్ధాలు చెప్పారు. అబద్ధాలతో చంద్రబాబు తిరుమల ప్రతిష్టను దెబ్బతీస్తున్నారు. భక్తుల్లో అనుమానపు బీజాలు వేయడం దుర్మార్గం కాదా?రాజకీయ స్వార్థం కోసం లడ్డూ ప్రతిష్టను దిగజారుస్తున్నావ్" అంటూ వైయస్ జగన్ మండిపడ్డారు.

### అన్ని మతాలను గౌరవిస్తా

చంద్రబాబు పాపాలు ఒక్కొక్కటిగా బయటకొస్తున్నాయి. నా కులం, మతం ఏంటో ప్రజలందరికి తెలుసు. నా మతం మానవత్వం. నాలుగు గోడల మధ్య నేను బైబిల్ చదువుతా. బయటకు వెళ్తే అన్ని మతాలను గౌరవిస్తా. హిందుమత ఆచారాలను పాటిస్తా. ఇస్లాం, సిక్కు మత సంప్రదాయాలను గౌరవిస్తా. నా మతం ఏమిటని అడుగుతున్నారు. నా మతం మానవత్వం.. డిక్లరేషన్‌లో రాసుకోండి. ఎన్డీఏ కూటమిలోని బాబు లడ్డూను విశిష్టతను కించపరుస్తుంటే బీజేపీ ఎందుకు ప్రశ్నించడం లేదు. మతం పేరుతో రాజకీయాలు చేయడం దుర్మార్గం. చంద్రబాబు చెప్పు చేతల్లో ఉండే అధికారులతో సిట్ వేశారు. రాజకీయాల కోసం హిందూ ధర్మాన్ని వాడుకుంటున్నారు. అని వైయస్ జగన్ దుయ్యబట్టారు.

### ఇది ధర్మమేనా?

రాజకీయ లబ్ధి కోసమే చంద్రబాబు ఆరోపణలు చేశారు. దగ్గరుండి కావాలని అబద్ధాలు చెప్పించి అనుమాన బీజాలు నాటారన్నారు. ప్రసాదం తినేవారిలో అనుమానాలు కలిగిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాజకీయ స్వార్థం కోసం స్వామివారి విశిష్టతను దెబ్బతీస్తున్నారన్నారు. యానిమల్ ఫ్యాట్‌తో ప్రసాదాన్ని తయారు చేసినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. ఇది ధర్మమేనా అంటూ ప్రశ్నించారు. రోజుకో అబద్ధాన్ని ప్రమోట్ చేస్తున్నారన్నారు. 2015-108 వరకు చంద్రబాబు హయాంలో నందిని డెయిరీ బ్రాండ్‌ను ఎందుకు వాడలేదని ప్రశ్నించారు. మా ప్రభుత్వ హయాంలో కూడా నందిని డెయిరీ సంస్థ అప్పుడప్పుడు టెండర్లలో పాల్గొందని తెలిపారు. 2015-19 మధ్య ఏ రేటు నెయ్యిని కొన్నారని ఆయన ప్రశ్నలు గుప్పించారు.

### డైవర్ట్ పాలిటిక్స్

అప్పటి నుంచి ఇప్పటివరకు అవే డెయిరీలు, అవే ధరలు, అదే నెయ్యి అని ఆయన తెలిపారు. ఉన్న రేటు రూ.320 అయినప్పుడు కొంటే తప్పేంటని పేర్కొన్నారు. మీ హయాంలో కూడా ఇదే రేటుకు నెయ్యి కొన్నారన్నారు. నెయ్యి రేట్లు పెంచి హెరిటేజ్‌కు లాభం చేకూర్చాలని చంద్రబాబు అనుకున్నారని జగన్ ఆరోపించారు. తప్పులను జనం నిలదీయడంతో చంద్రబాబు టాపిక్ డైవర్ట్ చేశారు. నా కులం, నా మతం ఏంటో ప్రజలకు తెలియదా అంటూ జగన్ అన్నారు. గతంలో తన తండ్రి స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారని.. నేను ఆయన కొడుకునే కదా అంటూ ఆయన వ్యాఖ్యానించారు. పాదయాత్ర ముగిశాక కూడా స్వామివారిని దర్శించుకున్నానని వైయస్ జగన్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అప్పుడు ప్రభుత్వం నడుపుతుంది చంద్రబాబే కదా అంటూ వెల్లడించారు. తిరుమలకు వెళ్లకూడదని ఇప్పుడు నోటీసులు పంపుతున్నారని తెలిపారు.

### ఐదేళ్లు శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించా..

ఒక సీఎంగా ఐదేళ్లు శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన వ్యక్తిని తిరుమలకు వెళ్లకూడదని అంటారా అంటూ జగన్ ప్రశ్నించారు. మతం ఏంటని ప్రశ్నిస్తారా అంటూ మండిపడ్డారు. ఇంట్లో తాను బైబిల్ చదువుతానని.. బయటకు వెళ్తే హిందూ, ఇస్లాం, సిక్కు మతాలను గౌరవిస్తానన్నారు. తన మతం మానవత్వమని జగన్ పేర్కొన్నారు. డిక్లరేషన్‌లో రాసుకుంటే రాసుకోండన్నారు. సెక్యులర్ అనే పదానికి అర్థం తెలుసా అంటూ ఆయన ప్రశ్నించారు. గుడికి వెళ్లాలని అనుకుంటే ఏ మతం అని అడుగుతున్నారన్నారు. ఒక మాజీ సీఎంకే ఈ పరిస్థితి ఎదురైతే.. దళితుల పరిస్థితి ఏంటన్నారు. మతం పేరుతో రాజకీయాలు చేయడం దౌర్భాగ్యమన్నారు. హిందూయిజానికి మేమే ప్రతినిధులమని బీజేపీ చెప్పుకుంటుందన్నారు. కూటమిలోని వ్యక్తి తిరుమలను, లడ్డూపై తప్పుడు ప్రచారం చేస్తుంటే బీజేపీ ఎందుకు మందలించట్లేదని ప్రశ్నించారు. చంద్రబాబును మీరెందుకు వెనకేసుకొస్తున్నారని.. ఇదే హిందుత్వమని ప్రశ్నలు గుప్పించారు. చెడు చేసే వారిని మంచి హిందువుగా గుర్తించనని వైయస్ జగన్ పేర్కొన్నారు. రేపు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో వైయస్ఆర్‌సీపీ శ్రేణులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయాలని వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# పోలీస్ కస్టడీలో కీలక విషయాలను వెల్లడించిన జానీ మాస్టర్...?

- మొదటి పేజీ తరువాయి

మాట అవాస్తవమని చెప్పాడు. 'ఢీ' షో ద్వారా పరిచయమైనట్లు చెప్పాడు. పెళ్లి చేసుకోవాలని తనను చాలాసార్లు అడిగిందని, తనను ఇబ్బందులకు గురి చేసిందని చెప్పాడు.
బాధితురాలి తీరుతో తాను పడిన బాధలను దర్శకుడు సుకుమార్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు పోలీసులకు చెప్పాడు. ఆమెను పిలిచి కూడా సుకుమార్ మాట్లాడినట్లు చెప్పాడు. తనపై కుట్ర జరిగిందని జానీ మాస్టర్ పోలీసులకు చెప్పాడు. తన ఎదుగుదలను చూసి ఓర్వలేకనే ఈ కేసులో ఇరికించినట్లు చెప్పాడు.

# సముద్రంలో మునిగిపోయిన చైనా న్యూక్లియర్ సబ్‌మెరైన్!

- మొదటి పేజీ తరువాయి

మరింత బలోపేతం చేసుకుంటున్న క్రమంలో జరిగిన ఈ పరిణామం ఆ దేశానికి కాస్త ఇబ్బందిపెట్టేదేనని ఆయన వ్యాఖ్యానించారు.అమెరికా రక్షణశాఖకు చెందిన మరో సీనియర్ అధికారి మాట్లాడుతూ.. చైనాకు చెందిన సరికొత్త న్యూక్లియర్-పవర్డ్ అటాక్ సబ్‌మెరైన్ మే-జూన్ మధ్య కాలంలో మునిగిపోయిందని చెప్పారు. చైనా జలాంతర్గామి మునిగిపోవడానికి కారణమేమిటి, ఆ సమయంలో అణు ఇంధనం ఉందా లేదా అనేది స్పష్టంగా తెలియరాలేదని ఆయన వివరించారు.శిక్షణ ప్రమాణాలు, పరికరాల నాణ్యతపై సందేహాలు వ్యక్తం చేశారు. జలాంతర్గామి మునిగిపోవడంతో పీపుల్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్ఏ) అంతర్గత జవాబుదారీతనం, రక్షణ పరిశ్రమ పర్యవేక్షణపై లోతైన ప్రశ్నలను లేవనెత్తుతోందని అన్నారు. చైనా చాలా కాలంగా అవినీతితో బాధపడుతోందని ఆయన ప్రస్తావించారు. జలాంతర్గామి మునిగిపోయిన విషయాన్ని పీఎల్ఏ రహస్యంగా దాచిపెట్టడంలో ఎలాంటి ఆశ్చర్యం లేదని వ్యాఖ్యానించారు.కాగా జలాంతర్గామి మునిగిపోవడంపై తమ వద్ద ఎలాంటి సమాచారం లేదని వాషింగ్టన్‌లోని చైనా రాయబార కార్యాలయ ప్రతినిధి తెలిపారు. "మీరు చెబుతున్న అంశం గురించి మాకు తెలియదు. చెప్పడానికి మా దగ్గర ఎలాంటి సమాచారం లేదు" అని ప్రతినిధి స్పష్టం చేశారు. కాగా 370 నౌకలతో ప్రపంచంలోనే అతిపెద్ద నౌకాదళాన్ని కలిగి ఉన్న దేశంగా చైనా కొనసాగుతోంది. కొత్త తరం అణ్వాయుధ జలాంతర్గాములను ఉత్పత్తి చేసుకోవడంపై ఆ దేశం దృష్టిసారించింది.

# అన్యమతస్తుల కోసం టీటీడీ కీలక నిర్ణయం... తిరుమలలో బోర్డులు ఏర్పాటు

- మొదటి పేజీ తరువాయి

వచ్చే ఇతర మతాల వారి కోసం బోర్డులు ఏర్పాటు చేయనుంది. అన్యమతస్తులు తిరుమల వచ్చినప్పుడు పాటించాల్సిన నియమ నిబంధనలను ఆ బోర్డుల్లో పొందుపరచనున్నారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్, ఏటీసీ సర్కిల్, గోకులం గెస్ట్ హౌస్ వద్ద ఈ బోర్డులు ఏర్పాటు చేయనున్నారు. శ్రీవారి సన్నిధికి వెళ్లే ప్రతి ఒక్కరూ టీటీడీ నిబంధనలు పాటించాల్సిందేనని సీఎం చంద్రబాబు ఇప్పటికే ట్వీట్ చేసిన నేపథ్యంలో... టీటీడీ బోర్డుల ఏర్పాటు నిర్ణయం ప్రాధాన్యత సంతరించుకుంది.

# వందేళ్ల క్రితమే వైఎస్ కుటుంబం క్రైస్తవ మతం తీసుకుంది... అప్పటి నుంచి వాళ్లు క్రీస్తునే నమ్ముతున్నారు

- మొదటి పేజీ తరువాయి

అందరూ క్రైస్తవులేనని చెప్పారు. జగన్ పెళ్లి క్రైస్తవ సాంప్రదాయం ప్రకారమే జరిగిందని వెంకటరమణారెడ్డి తెలిపారు. వైఎస్ రాజశేఖరరెడ్డి, భారతి తండ్రి అంత్యక్రియలు క్రైస్తవ సాంప్రదాయం ప్రకారమే జరిగాయని చెప్పారు. వైఎస్ సమాధి వద్ద శిలువ ఉంటుందని అన్నారు. జగన్ క్రిస్టియన్ కాకపోతే అక్కడున్న శిలువను తొలగించాలని చెప్పారు. క్రైస్తవులను కూడా జగన్ మోసం చేస్తున్నారని మండిపడ్డారు. సీబీఐకి ఇచ్చిన అఫిడవిట్ లో జగన్ తనను క్రిస్టియన్ గానే చెప్పుకున్నాడని తెలిపారు. జగన్ ఏదో ఒక మతంలో మాత్రమే ఉండాలని ఆనం అన్నారు. జగన్ హిందువయితే... తల్లి, భార్య, కూతుళ్లతో కలిసి తిరుమలకు రావాలని... స్వామివారికి జగన్ తలనీలాలు సమర్పించాలని చెప్పారు. జగన్ కుటుంబమంతా దొంగలేనని అన్నారు. సోనియాగాంధీ, అబ్దుల్ కలాం వంటి గొప్ప వాళ్లు తిరుమలకు వచ్చినప్పుడు డిక్లరేషన్ పై సంతకాలు చేశారని... నువ్వు వాళ్ల కంటే గొప్పవాడివా? అని ప్రశ్నించారు. తిరుమల డిక్లరేషన్ పై జగన్ సంతకం చేయాల్సిందేనని అన్నారు.
ఇదే సమయంలో వైవీ సుబ్బారెడ్డి, పొన్నవోలు సుధాకర్ రెడ్డిపై ఆనం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఒరేయ్ సుబ్బిగా నువ్వు గురుస్వామివా? అని
ప్రశ్నించారు. టీటీడీ ఛైర్మన్ గా ఉన్నప్పుడు వైవీ సుబ్బారెడ్డి పింక్ డైమండ్ కేసును విత్ డ్రా చేసుకోవాలనుకున్నాడని... అయితే కోర్టు అంగీకరించలేదని చెప్పారు. పొన్నవోలు కనపర్తిపాడులో పందులు మేపేవాడని... అందుకే పంది కొవ్వు ధరలు చెపుతున్నాడని ఎద్దేవా చేశారు.

# జగన్ హయాంలోనే తిరుమల లడ్డూలో కల్తీ... సీజేఐకి లేఖ రాశాను

- మొదటి పేజీ తరువాయి

లేఖ రాశానని షర్మిల తెలిపారు. ఈ వ్యవహారాన్ని సుమోటోగా తీసుకుని విచారణ జరపాలని సీజేఐని కోరామని చెప్పారు. తిరుమల డిక్లరేషన్ రూల్ అందరికీ వర్తిస్తుందని... ప్రతి ఒక్కరూ రూల్స్ పాటించాల్సిందేనని అన్నారు.

# నేడు హైదరాబాద్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము... నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు

- మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు అదనపు సీపీ (ట్రాఫిక్) విశ్వప్రసాద్ వెల్లడించారు. రేపు ఉదయం తొమ్మిది గంటల నుంచి బేగంపేట, హెచ్‌పీఎస్, పీఎన్‌టీ జంక్షన్, రసూల్‌పురా, సీటీవో ప్లాజా, టివోలీ, కారా నా, తిరుమలగిరి, లోతుకుంట, బొల్లారం రాష్ట్రపతి నిలయం ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపు ఉంటుందని తెలిపారు.నిన్న బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక, అటవీ, విద్యుత్, తదితర శాఖల ఏర్పాట్లపై కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమీక్ష నిర్వహించారు. రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా భద్రతా ఏర్పాట్లు, బందోబస్తును పర్యవేక్షించాలన్నారు. అనంతరం రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటు చేసిన 8 రాష్ట్రాలకు సంబంధించిన స్టాళ్లను, 4 ఫుడ్ కోర్టులను, మీడియా సెంటర్‌ను, ఇతర స్టాల్స్‌ను పరిశీలించారు.

# ప్రతి ఒక్కరూ తిరుమల నిబంధనలను పాటించాల్సిందే

- మొదటి పేజీ తరువాయి

భక్తుల మనోభావాలను పరిరక్షించేందుకు తమ ప్రభుత్వం ఎప్పుడూ అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని చెప్పారు. తిరుమల దర్శనానికి వెళ్లే ప్రతి భక్తుడు అత్యంత నియమనిష్ఠలతో, శ్రద్ధాసక్తులతో స్వామివారిని కొలుస్తారని అన్నారు.భక్తులు అత్యంత పవిత్రంగా భావించే ఈ క్షేత్ర పవిత్రతను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. శ్రీవారి సన్నిధికి వెళ్లే ప్రతి ఒక్కరూ ఆలయ నియమాలను, ఆగమశాస్త్ర ఆచారాలను, టీటీడీ నిబంధనలను తప్పక పాటించాలని కోరుతున్నానని అన్నారు. భక్తుల మనోభావాలకు, ఆలయ ఆచారాలకు భిన్నంగా ఎవరూ వ్యవహరించవద్దని విజ్ఞప్తి చేస్తున్నానని చెప్పారు. 'ఓం నమో! శ్రీ వెంకటేశాయ నమః' అని ట్వీట్ చేశారు.మరోవైపు, జగన్ తన తిరుమల పర్యటనను రద్దు చేసుకున్నారు. కాసేపట్లో ఆయన మీడియా ముందుకు రానున్నారు.

# కేరళలో రెండో మంకీ పాక్స్ కేసు నమోదు... దేశంలో మూడోది

- మొదటి పేజీ తరువాయి

తేలిందని తెలిపారు. ప్రస్తుతం అతడి పరిస్థితి నిలకడగా ఉందని తెలిపింది. కేరళలో ఇది రెండో కేసు. భారత దేశంలో మాత్రం ఇది మూడో కేసు. సెప్టెంబర్ 9న తొలి మంకీ పాక్స్ కేసు నమోదయింది. అంతకుముందు, సెప్టెంబర్ 18న యూఏఈ నుంచి మలప్పురానికి వచ్చిన వ్యక్తికి మంకీ పాక్స్ నిర్ధారణ అయినట్టు ఆరోగ్య శాఖ ధృవీకరించింది.
ప్రపంచవ్యాప్తంగా చూస్తే... 122 దేశాల్లో 99,518 మంకీ పాక్స్ కేసులు నమోదయినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. మంకీ పాక్స్ ఆఫ్రికా దేశాల్లో విస్తృతంగా వ్యాప్తిస్తుండటంతో అక్కడ హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించారు.ఈ నేపథ్యంలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ మన దేశంలో పలు మార్గదర్శకాలను జారీ చేసింది.

10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

ఉభయ గోదావరి

కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

## రాష్ట్ర హోం మంత్రిని కలిసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**జీలుగుమిల్లి, పెన్ పవర్, సెప్టెంబర్ 27** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత నూ శుక్రవారం రాష్ట్ర సచివాలయి నందు కలిసినట్లు పోలవరం ఎమ్మెల్యే సిరి బాలరాజు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గంలోని కొయ్యలగూడెం మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ మరియు షాపింగ్ కాంప్లెక్స్ నూతన నిర్మాణానికి కృషి చేయాలని వినత పత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఆంధ్ర తెలంగాణ సరిహద్దుల్లో మాదకద్రవ్యాలు నియంత్రించాలని మంత్రిని కోరారు. ప్రభుత్వ బాలికల పాఠశాలలలో స్త్రీ ఉపాధ్యాయులలోనే నియమించాలని కోరారు. అదేవిధంగా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని కూడా కలిసి ఐటీడీఏకి అతనపు నిధులు కేటాయించాలని కోరినట్లు తెలిపారు .ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి కొరకు దృష్టి సారించాలని తెలిపినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉభయ పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్, ప్రధాన కార్యదర్శి కరాటం సాయి ,టిడిపి రాష్ట్ర కార్యదర్శి జయవరపు శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ఉత్పత్తులు సాధించాలి



### - కలెక్టర్ నాగరాణి

### -ఉండిలో అట్టహాసంగా ఆక్వా కల్చర్ ఎక్స్ ఫో 2024 కార్యక్రమం

**పోడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ -27:**వ్యవసాయ, ఆక్వా సాగులో నాణ్యమైన ఉత్పత్తులను సాధించాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. ఉండి మండలం కోట్ల ఫంక్షన్ హాల్లో శుక్రవారం ఎక్స్‌పో చీఫ్ ఎగ్జిక్యూటివ్, ఆక్వా ఇంటర్నేషనల్ ఆంగ్ల మాసపత్రిక ఎడిటర్ ఎం.ఏ నజీర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆక్వాకల్చర్ ఎక్స్‌పో 2024కు కలెక్టర్ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆక్వాకల్చర్ ఎక్స్‌పో 2024ను ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు ప్రారంభించారు. ఈ ఆక్వా ఎక్స్ పో లో ఆక్వాకల్చర్ రంగంపై రెండు రోజుల పాటు సెప్టెంబర్ 27, 28 తేదీల్లో ప్రదర్శన జరుగుతుందన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆక్వా సాగుదారుల్లో రొయ్యలు, చేపలు, పీతల పెంపకం, వివిధ ఉత్పత్తులు, సాంకేతికత, వ్యవసాయ పద్ధతులు, ఆక్వాకల్చర్‌లో మెరుగైన దిగుబడి, ఉత్పాదకత, ఫలితాలను పొందడానికి అందుబాటులో ఉన్న సేవలపై అవగాహన తీసుకురావడానికి ఈ ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆక్వాకల్చర్ ఎక్స్‌పో ప్రదర్శన ద్వారా ఆక్వా కల్చర్‌లోని వివిధ అంశాలపై తమ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ఆక్వాకల్చర్ రైతులకు ఎక్స్‌పో ఒక అద్భుతమైన అవకాశం అని అన్నారు.ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ ఆక్వాకల్చర్ రంగానికి సంబంధించిన ఉత్పత్తులు, సేవల తయారీ, సరఫరాతో వ్యవహరించే కంపెనీలు తమ ఉత్పత్తులను ఆక్వా కల్చర్ ఎక్స్ పోలో ప్రదర్శనను ఆక్వా రైతులు తిలకించి పరిజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. ఆక్వాకల్చర్‌పై పరిశోధన, అభివృద్ధి ఉన్న సంస్థలు కూడా ఇందులో పాల్గొనడంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈ రంగంలో ఉన్న కొనుగోలుదారులు, అమ్మకందారులకు కూడా ఈ ప్రదర్శన ఒక అవకాశం అని ఆయన తెలిపారు.ఆక్వా ఎక్స్ పో ప్రారంభించిన అనంతరం, వివిధ పరికరాలు, ఉత్పత్తులు ప్రదర్శించిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యుడు, నెల్లూరు బిఎంఆర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ చైర్మన్ బి.మస్తాన్ రావు, కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఎం పెడ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ టీజీ మనోజ్ కుమార్, జిల్లా మత్స్యశాఖ అధికారి ఆర్.వి.ఎస్.వి. ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ ఆక్వా డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ కృష్ణం రాజు, ఆంధ్రప్రదేశ్ మత్స్యకారుల సంఘం, అధ్యక్షులు నంబూరి వెంకటరామరాజు, ఆక్వా ప్రొఫెషనల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.శ్రీనివాసరావు, సూర్యమిత్ర ఎగ్జిమ్ ప్రైవేట్ లిమిటెడ్‌ఎం.డి డాక్టర్. ఇ. సూర్యారావు, భీమవరం మిక్రాల్ ఆక్వా ల్యాబ్ ఏ.శ్రీనివాసరావు, ఆకివీడు గీత ఆక్వా ల్యాబ్ పి.గోవిందరావు, భీమవరం దీపక్ నెక్స్‌జెన్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆర్.ఎం ఎస్.నాగభూషణ రావు, సిపిఎఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ జిఎం చక్రిధర్, విశాఖపట్నం అరుణోదయ ఆక్వా ల్యాబ్ ఫీడ్స్ సీడ్స్ జగన్మోహన్, రైతులు, వివిధ ఉత్పత్తుల ప్రదర్శనదారులు, పాల్గొన్నారు.

## టెట్-2024కు పటిష్ట ఏర్పాట్లు చేయాలి



### -జేసీ రాహుల్ మీనా ఆదేశం

**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 27 :**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ నిర్వహిస్తున్న టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్)-2024కు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్-2024కు సంబంధించిన ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా రెవిన్యూ, పాఠశాల విద్యాశాఖ, పోలీస్, వైద్య ఆరోగ్యం, ప్రజా రవాణా, విద్యుత్ తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్ 03 నుంచి 21వ తేదీ వరకు ఉపాధ్యాయ అర్హత పరీక్షను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు.ఆన్ లైన్ లో నిర్వహించే ఉపాధ్యాయ అర్హత పరీక్ష నిమిత్తం కాకినాడ జిల్లాలో నాలుగు కంప్యూటర్ సెంటర్లలో ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. ఉదయం 9:30 నిమిషాలు నుంచి 12 గంటల వరకుబీ మధ్యాహ్నం 2:30నిమిషాల నుంచి 5 గంటల వరకు రెండు సెషన్స్ లో జరిగే టెట్ పరీక్షకు 21471 మంది అభ్యర్థులు హాజరుకానున్నరన్నారన్నారు. ఉపాధ్యాయ అర్హత పరీక్ష రాసే అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ పరీక్ష నిమిత్తం నలుగురు విద్యాశాఖ అధికారులు, నలుగురు డిపార్ట్మెంట్ అదికారులను నియమించడం జరిగిందని, ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులను నియమించుటం జరిగిందని జేసీ తెలిపారు. ఆయా సెంటర్లలో వికలాంగులకు సంబంధించి 27 మంది స్క్రయిబ్ లను నియమించడం జరిగిందన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రమునకు లేటెస్ట్ ఫోటో మరియు గుర్తింపు కార్డ్ తో అభ్యర్థులు తప్పక హాజరుకావలెన్నారు.

పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా చూడాలని విద్యుత్ అధికారులను జేసీ ఆదేశించారు. పరీక్ష కేంద్రాలు, అభ్యర్థుల సంఖ్య దృష్టిలో ఉంచుకొని ప్రజా రవాణా అధికారులు తగినన్ని బస్సులు నడపాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహించడంతో పాటు వైద్య శిబిరాలు నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ఆదేశించారు.సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పే నాయక్, పాఠశాల విద్య, వైద్య ఆరోగ్యం, ప్రజా రవాణా, విద్యుత్ తదిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## త్వరలోనే అప్పన్నపాలెం బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుడతాం




### - ప్రత్తిపాడు ఎమ్మెల్యే.

**ఏలేశ్వరం, పెన్ పవర్, సెప్టెంబర్ 27:** ఇటీవల భారీ వర్షాలకు ఏలేరు వరదల వల్ల పూర్తిగా కూలిపోయిన బ్రిడ్జి నిర్మాణానికి త్వరలోనే 15 కోట్ల రూపాయల అప్పన్నపాలెం బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుడతామని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. ఇది మంచి ప్రభుత్వం పేరిట ఏలేశ్వరం నగర పంచాయతీ ఎనిమిదవ వార్డ్ లో నిర్వహించిన ప్రజా వేదిక కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్య ప్రభ శుక్రవారం పాల్గొన్నారు. తొలుత ఇది మంచి ప్రభుత్వం పోస్టర్, స్టిక్కర్ లను ఆవిష్కరించిన అనంతరం ఎన్డీయే కూటమి ప్రభుత్వ వంద రోజుల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే ప్రజలకు వివరించడం జరిగింది. ఆమె నగర పంచాయతీ వార్డ్ లలో గల సమస్యలు అడిగి తెలుసుకొని , ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించారు. త్వరలోనే వాటన్నింటినీ పరిష్కరిస్తానని వారికి ఆమె హామీ ఇచ్చారు.ఏలేశ్వరం పట్టణ టిడిపి అధ్యక్షుడు మూది నారాయణస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వరుపుల తన్నయ్య బాబు మాట్లాడుతూ అప్పన పాలెం బ్రిడ్జి నిర్మాణానికి అధికారులుచే నివేదిక తయారు చేయించి ఎమ్మెల్యే తో పాటు వెళ్లే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఇవ్వడం జరిగిందని, వెంటనే ఫైల్ పై గ్రీన్ సిగ్నల్ ఇస్తూ పవన్ కళ్యాణ్ సంతకం చేశారన్నారు. ఇది మాటల ప్రభుత్వం కాదు, పనిచేసే ప్రభుత్వం అని తమ్మి బాబు అన్నారు. ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత 100 రోజుల్లోనే పెన్షన్లు, ప్రజా సంక్షేమ



కార్యక్రమాలు సకాలంలో నిర్వహించి, రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ప్రకారం అన్నా క్యాంటీన్లు ప్రారంభించడం జరిగిందన్నారు. వరదల వల్ల ఏలేశ్వరం నుంచి అప్పన్నపాలెం కు నిర్మించిన వారిది పూర్తిగా శిథిలమైందని, దీని స్థానే కొత్త బ్రిడ్జి నిర్మించడానికి ప్రభుత్వానికి నివేదికలు పంపించడం జరిగిందని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించారని, మిగతా అనుమతులు పొందిన తర్వాత త్వరలోనే నాలుగైదు నెలలలోనే బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు మీ మధ్యకు వస్తానని ప్రజల హర్షధ్వానాల మధ్య సత్యప్రభ ప్రజలకు హామీ ఇచ్చారు. వరదల కారణంగా అప్పన్నపాలెం గ్రామానికి తీవ్ర నష్టం జరిగిందని మానవ సంబంధాలతో బంధం తెగిపోయి స్కూల్ పిల్లలు చదువులకు దూరమైన సంగతి తెలుసుకొని వెంటనే స్పెషల్ బస్సులు వేయించి విద్యార్థులకు చదువులకు ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకున్నాను అన్నారు.దీపావళి పర్వదినాన్ని పురసరించుకొని మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అలమండ చలమయ్య, బదిరెడ్డి గోపాలకృష్ణ, ఎండగుండి నాగబాబు, పెంద్ర శ్రీను, నియోజకవర్గ పరిశీలకుడు దాసరి సత్యనారాయణ, మండల ఎన్డీయే కూటమి శ్రేణులు, మండల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట వేసే కూటమి ప్రభుత్వం



### -ఇది మంచి చేసే ప్రభుత్వం

### -ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు

**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 27 :**కూటమి ప్రభుత్వంలో మీ పిల్లల భవిష్యత్తు బంగారుమయం కానుందని కాకినాడ నగర ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన వెల్లడించారు. స్థానిక 41, 43, 44, 45, 46 డివిజన్లకు సంబంధించి 'ఇది మంచి ప్రభుత్వం' ప్రజా వేదిక కార్యక్రమం శుక్రవారం సాయంత్రం కొండయ్యపాలెం హై స్కూల్లో నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ మనోహర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వనమాడి మాట్లాడుతూ.. తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలోనూ కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికే ప్రాధాన్యమిస్తోందన్నారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం పాలన చేపట్టిన వందరోజుల్లోనే.. అర్హులందరికీ పింఛన్ల సొమ్ము పెంచి అందజేసిందన్నారు. అధికారులు, ప్రజల మధ్య సత్సంబంధాలు నెలకొల్పడం కోసమే వారందరినీ ప్రజావేదిక కార్యక్రమానికి రప్పిస్తున్నామని, వారందరి ఫోన్ నంబర్లు తీసుకుని సమస్యలేమైనా ఉంటే నేరుగా ఫోన్ చేయవచ్చని ప్రజలకు సూచించారు. అధికారులను ప్రజలకు పరిచయం చేశారు. అలాగే కాకినాడ నగరంలో ఉన్న అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, కాకినాడ నగరాన్ని స్వచ్ఛ నగరంగాను, గంజాయి రహిత నగరంగాను తయారు చేస్తామన్నారు.



ఇప్పటికే కాకినాడలో గంజాయి తగ్గుముఖం పట్టిందన్నారు. ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇళ్లు అందజేస్తామన్నారు.

రైతులకు రుణ సాయం, నిరుద్యోగులకు మెగా డీఎస్సీ ప్రకటించారన్నారు. అలాగే త్వరలో దీపావళికి గ్యాస్ సిలిండర్, సంక్రాంతికి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందించనున్నామన్నారు. గత ప్రభుత్వం స్థలాల పేరుతో ప్రజలను నిలువునా ముంచిందన్నారు. ఎక్కడో నగరానికి దూరంగా కొమరగిరిలో లే అవుట్లు వేసి ప్రజలకు నరకం చూపించారన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ మనోహర్, నగరపాలక సంస్థ కార్యదర్శి ఏసుబాబు, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, టీపీఆర్వో శైలజ, మెప్మా సిటీ మెషీన్ మేనేజర్ డి.వెంకట్రాజు, ఇంజినీరింగ్, రెవెన్యూ అధికారులు, సచివాలయాల సిబ్బంది, యానిమేటర్లు,టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## చిన్న తరహా పరిశ్రమల పార్కు ఏర్పాటు కు సమగ్ర సర్వే అధ్యాయనం చేయాలి- కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులు కు ఆదేశాలు.





**అమలాపురం పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 27:** కొబ్బరి, క్వాయరు ఉద్యాన మత్స్య రొయ్యలు ఆక్వా ఉత్పత్తులపై దృష్టి సారించే గ్రామీణ చిన్న తరహా పరిశ్రమల పార్కును ఏర్పాటు చేసేందుకు సమగ్ర సర్వేను నిర్వహించి అధ్యయనం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శు క్రవారం కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్ర మలు గ్రామీణాభి వృద్ధి శాఖ వ్యవసాయం ఉద్యాన శాఖల అధి కారులు రైతు ఉత్పత్తి దారుల సంఘాల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సంప్రదింపుల సమావేశం నిర్వహించి పొరుగు రాష్ట్రం ఛత్తీస్ గఢ్‌లో రూరల్ ఇండస్ట్రి యల్ పార్క్స్ వంటి విజయ వంతమైన ప్రాజెక్టులను అభివృద్ధి చేయడంలో కీలకపాత్ర పోషించిందని ఆ నమూనా దిశగా స్థానికంగా కూడా గ్రామీణ పరిశ్రమల పార్కులు నిర్వహణకు శాఖల సమన్వయంతో ప్రతిపా దనలు రూపొందించాల ని సూచించారు. గ్రామీణ పరిశ్రమల పార్కుల విధాన రూపకల్పన, వ్యవ సాయం, అనుబంధ రంగాలు ఆక్వా, కమ్యూ నిటీ సమీకరణ గ్రామీణ జీవనోపాధిలో నైపుణ్యా లు కల్పన అంశాలపై అధ్యయనం చేస్తూ జిల్లా సమ్మిళిత ఆర్థికాభివృద్ధి కి విలువైన సూచనలను అందించవలసినదిగా కోరారు. పారిశ్రామిక పార్కులు ఏర్పాటుకు సంబంధించిన మార్గా లను అన్వేషించి చిన్న తరహా పరిశ్రమల స్థాపన కు ఉన్న అవకా శాలతో పాటుగా ఇతర అంశాలైన రిసోర్సెస్ రా మెటీరియల్ లభ్యత, విలువ ఆధారిత వస్తువుల తయారీ ఉత్ప త్తులకు డిమాండ్ సరఫ రా ,తగిన మార్కెటింగ్ సదుపాయం ఇత్యాది అంశాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. వికేంద్రీకృత ఉత్పత్తి మండలాలు మరియు స్వయం సహాయక బృందాల ద్వారా గ్రామీణ యువత మరియు మహిళలకు అర్థవంతమైన ఉపాధిని సృష్టించాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యద ర్శి, పరిశ్రమలు %డ% వాణి జ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ విభాగాలతో గ్రామీణ పరిశ్రమల పునరుజ్జీవన బృందంతో ఒక సమావేశాన్ని ఏర్పా టు చేసి రాష్ట్రంలో మూడు జిల్లాల్లో పైలట్ అధ్యయనం నిర్వహిం చాలని బృందానికి సూచించిందన్నారు. తొలుతగా అధ్యయన బృందం చత్తీస్గడ్ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతంలో నెలకొల్పిన రూరల్ పారిశ్రామిక పార్కుల నిర్వహణ తీరు గూర్చి పవర్ పాయింట్ ద్వారా వివరించారన్నా రు. రాష్ట్రంలో అమలు చేయడానికి అనువైన నమూనాను అభివృద్ధి చేయడానికి. పైలట్ అధ్యయనం కోసం అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లా , డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ కోనసీమ జిల్లా చిత్తూరు జిల్లాలను ఎంపిక చేసిగ్రామీణ పరిశ్రమల పునరుజ్జీవన బృందం పైలట్ అధ్యయ నాన్ని చేపట్టిందన్నారు. ఈ మేరకు జిల్లాలోని పరిశ్ర మలశాఖ, జిల్లా పంచాయతీ అధికారి వ్యవసాయశాఖ ఉద్యాన వాటి అనుబంధ రంగాలు జిల్లా గ్రామీణా భివృద్ధి సంస్థ తదితర శాఖలతో సుదీర్ఘమైన సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని పైలెట్ ప్రాజెక్టు అధ్యయన వివరాలను అధ్యయన బృందానికి ఎప్పటికప్పుడు సమ ర్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గ్రామీణ పరిశ్రమల పార్కులు నిర్వహణ కొరకు రాయి తీలతో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పీ కే పీ ప్రసాద్, డి ఆర్ డి ఏ పి డి డాక్టర్ శివ శంకర్ ప్రసాద్, ఎల్ డి ఎం కేశవ వర్మ, జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, పరిశ్రమల శాఖ ఏడి శివరాం ప్రసాద్ రైతు ఉత్పత్తుదారుల సంఘాల ప్రతినిధులు వివిధ శాఖలఅధికారులు తదిత రులు పాల్గొన్నారు.

### బదిలీపై వెలుతున్న జగ్గంపేట ఎంపీడీవోకు ఘన సత్కారం



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 27:** సాధారణ బదిలీల్లో భాగంగా జగ్గంపేట ఎంపీడీవో కె.వసంత్ కుమార్ శ్రీకాకుళం జిల్లా పలాస ఎంపీడీవోగా బదిలీపై వెళు న్నారు. ఆయనను శుక్రవారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ శాలువాతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. అదేవిధంగా జగ్గంపేట పంచాయతీ కార్యాలయం సెక్రెటరీ రాజన్ రాజ్ ఆధ్వర్యంలో సిబ్బంది అధికారులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగ్గంపేట ఎంపీడీవో మండల అభివృద్ధికి అన్ని విధాలా సహకరించారన్నారు. వివాదరహితుడిగా ఉంటూ ఎవరు వచ్చిన ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను పరిష్కరించే వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నాగబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, తహసీల్దార్ జివిఆర్ రమేష్, ఏపీవో కృష్ణంరాజు, సచివాలయ సిబ్బంది, అధికారులు, నాయకులు ఉన్నారు.

### సి సి రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**ఆత్రేయపురం పెన్ పవర్ సెప్టెంబర్ 27** మండలంలో వాడపల్లి గ్రామంలో శుక్రవారం 40 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డుకు కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు శంకుస్థాపన చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే నియోజకవర్గంలో అభివృద్ధికి బాటలు పడ్డాయని తెలిపారు. భవిష్యత్తులో పూర్తి స్థాయిలో అభివృద్ధి పనులు చేపడతామని సత్యానందరావు అన్నారు . ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ ),కరుటూరి నరసింహారావు, కాయల జగన్నాధం పాల్గొన్నారు.

## పలు బీటీ రోడ్డుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్







### 253. 5 లక్షల రూపాయలు ఎపీఎమ్ నిధులతో .

**రామచంద్రాపురం/అమలాపురం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 27:** స్థానిక నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నడిపే దిశగా పలు బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శుక్రవారం ఉదయం రామచంద్రపురం మండలం వెల్ల గ్రామంలోని వెల్ల లాకులు దగ్గర ఉన్న గుడి పక్కన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. వెల్ల గ్రామం నుండి కందుల పాలెం గ్రామం వరకు (వయా వెల్ల సావరం ) 94.50 లక్షల రూపాయల అంచనా విలువతో బీటీ రోడ్డు, ద్రాక్షారామ గ్రామం నుండి వెల్ల గ్రామం వరకు (వయా ఆదివారపు పేట) 106.50 లక్షల రూపాయల అంచనా విలువతో బీటీ రోడ్డు, యనమదల గ్రామం నుండి నరసాపురపు పేట వరకు 52.50 లక్షల రూపాయల అంచనా విలువతో బీటీ రోడ్డు మొత్తంగా 253.05 లక్షల రూపాయల ఏపిఎమ్ నిధులతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. త్వరలోనే పనులు మొదలుపెట్టి రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం పంచాయతీరాజ్ విభాగం కార్యనిర్వాహక , ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు ఏసు రాజు, భూషణ ప్రసాద్, వెల్ల, కందుల పాలెం, ద్రాక్షారామ, యనమదల గ్రామ సర్పంచులు సూరిబాబు, కృష్ణవేణి, అరుణ, వీర వెంకటరమణ, ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక కేంద్ర పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఆనందరావు.





### -రెండు కోట్ల అంచనా వ్యయంతో.

### -ఎస్ యానం బీచ్ ఆడిటోరియం, బీచ్ పార్క్, రెస్టారెంట్లు,

**ఉప్పలగుప్తం పెన్ పవర్ సెప్టెంబర్ 27,** ఎస్ యానం బీచ్ను పర్యాటక కేంద్రంగా సుమారు రూ 2 కోట్ల అంచనా వ్యయంతో తీర్చిదిద్దడం జరుగుతుందని స్థానిక శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు. శుక్రవారం ఎస్.యానం బీచ్ వద్ద ఆడిటోరియం, రెస్టారెంట్, బీచ్ పార్కు మరియు వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజ శంకుస్థాపన శిలాఫలకాన్ని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తో కలిసి ఆయన ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ బీచ్ ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడం వల్ల స్థానికంగా ఉపాధి అవకాశాలు ప్రత్యక్షంగా పరోక్షంగా మెరుగవుతాయని సూచించారు. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే దిశగా ప్రభుత్వాన్ని పర్యాటక మంత్రిని జిల్లా కలెక్టర్ ని ఒప్పించి పర్యాటక అభివృద్ధికి శ్రీకారం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. పెద్ద ఎత్తున సముద్రపు పోటు వాటర్ కలిగిన ఇంత పెద్ద బీచ్ స్థానికంగా ఎక్కడా లేదని, స్థానికంగా పర్యాటకాన్ని ప్రమోట్ చేస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆదివారం మరియు సెలవు దినాలలో బస్సు సర్వీసును కూడా పునరుద్ధరించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. స్థానికంగా ఉన్న కట్టడాలను రీ మోడలింగ్ చేస్తూ రెండు ఎకరాల భూములలో ఆహ్లాదకరమైన పార్కును పర్యాటకుల నిమిత్తం నిర్మించడం జరుగుతుందన్నారు. వేదాంతం వారి సామాజిక కార్పొరేట్ నిధులతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం పర్యాటక రంగ దినోత్సవం పురస్కరించు కొని కోటి రూపాయల అంచనా వ్యయంతో పంచాయతీరాజ్ ద్వారా చేపట్టనున్న పనులకు శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమాలు నిర్వహిం చామన్నారు. ఎస్.యా నంలో టూరిజం పరంగా ఒక ఆస్తి సృష్టించబడి ఎంతో మందికి జీవనోపా దులు కల్పించగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామస్తులు సహకారంతో ఈ ప్రాంతం అభివృద్ధికి అవకాశాలు మెరుగుపడ నున్నాయన్నారు. గ్రామ స్తులకు ప్రాంతాన్ని క్లీనింగ్ ఎల్లప్పుడూ ఉంచాలని అప్పుడే పర్యాటకులు ఆకర్షితులు అవుతారని ఆయన సూచించారు. 24/7 ఈ ప్రాంతాన్ని పరిశు భ్రంగా ఉంచాలని ఆయన గ్రామస్తులకు సూచించారు. పంచాయ తీ అధికారుల పర్యవేక్షణ లో నిత్యం పరిశుభ్రతను పాటించాలన్నారు. అదేవి ధంగా భద్రత కూడా అంతే ముఖ్యమని ఆయన తెలిపారు . ఈ ప్రాంత సర్వేలో కూడా గ్రామస్తులు తోడ్పాటును అందించాలన్నారు. వివి ధ కట్టడాలునిర్మించడానికి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించడం జరిగిం దని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి పర్యాటక పరంగా నాంది పలకడం సంతోషదాయకమన్నారుఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, సర్పంచ్ స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీరాజ్ ఇంజనీ ర్లు రాజకుమార్ తదితరు లు పాల్గొన్నారు.



## ఇచ్చిన హామీలను అన్నింటిని నెరవేర్చే ప్రభుత్వం మాది

### - జగ్గంపేట ఎమ్మెల్యే నెహ్రూ



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 27:** కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని, ఇచ్చిన హామీలను అన్నింటినీ నెరవేర్చే ప్రభుతం అని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. శుక్రవారం జగ్గంపేట ఆర్యవైశ్య కళ్యాణమండపంలో జరిగిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో శాసన శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా, జగ్గంపేట నియోజకవర్గం జనసేన, బిజెపి ఇన్చార్జిలు తుమ్మలపల్లి రమేష్, దాట్ల కృష్ణ వర్మ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అన్ని వర్గాల అభివృద్ధికి పాటుపడతుందన్నారు.

రాష్ట్రం ఆర్థిక కష్టాల్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా ముందుకు సాగుతున్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాలను తొందరలోనే అమలు చేస్తామని దీపావళికి ఉచిత సిలిండర్, ప్రతి మహిళకు ఉచిత బస్సు ప్రయాణం అందించేందుకు కొత్త బస్సులు కూడా కొనుగోలు చేస్తున్నామన్నారు. ఆడబిడ్డ నిధి కింద సంక్రాంతి నుంచి ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు అందిస్తామని సూపర్ సిక్స్ పథకాలు అందిస్తామని అన్నారు. జగ్గంపేట పంచాయతీలో రూ. 3.50కోట్లతో సిమెంట్ రోడ్లు, 8 కోట్లతో సిమెంట్ డ్రైన్లు ఏర్పాటుకు నిధులు తెచ్చానన్నారు. ఇల్లు ప్రతి పేదవాడికి మూడు సెంట్లు స్థలం, నాలుగు లక్షల రూపాయలు హౌసింగ్ లోన్ ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, ఎంపీపీ అత్తులూరి నాగబాబు, కందుల చిట్టిబాబు, సర్పంచ్ బచ్చల నాగరత్నం, అడబాల వెంకటేశ్వరరావు, బుర్రి సత్తిబాబు, రుచి హోటల్ నాగేంద్ర, వేములకొండ జోగారావు, ఎమ్మార్వో, ఎంపీడీవో, సర్పంచులు, ఎంపీటీసీలు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు అన్ని శాఖల అధికారులు, అధిక సంఖ్యలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దీక్షకు మద్దతుగా సర్పంచ్ పూజలు

**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 27:** గత ప్రభుత్వంలో లడ్డు కల్తీ అయిన కారణంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేస్తున్న ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ 108 కొబ్బరికాయలు కొట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం కాసులకు కక్కుర్తి పడి హిందువులు ఎంతో పవిత్రంగా భావించే తిరుపతి లడ్డును కల్తీ చేశారన్నారు. అలాంటి గత ప్రభుత్వంపై సిబిఐ ఎంక్వయిరీ వేసి



విచారణ జరిపించాలన్నారు. గత ప్రభుత్వం హిందూ మనోభావాలను దెబ్బతీసిందన్నారు. గత ప్రభుత్వంలో అనేక ఆలయాల్లో విగ్రహాలు ధ్వంసం అయ్యాయని దాని కారకుల పై చర్యలు తీసుకోవాలని తుమ్మలపల్లి గుణశేఖర్ కోరారు.

# వాడపల్లి వెంకన్నఆలయానికి మహర్దశ...





## అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తాం : ఎమ్మెల్యే సత్యానందరావు.

**ఆత్రేయపురం పెన్ పవర్ సెప్టెంబర్ 27** కోనసీమ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ కలియుగ పుణ్యక్షేత్రం లో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చందన వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో భక్తులు తాకిడి ఎక్కువగా ఉండడంతో ఆలయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వంలో మహర్దశ పట్టనుంది అన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు అన్నారు. శుక్రవారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఆలయానికి విచ్చేశారు. ఆలే మర్యాదలతో స్వాగతించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ప్రసాదాల అందజేసి స్వామి వారి చిత్రపటాన్ని అందజేస్తారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా గ్రామంలో సిమెంట్ రోడ్డు శంకుస్థాపనకు శ్రీకారం చుట్టారు. అనంతరం అన్న ప్రసాద శాలను పరిశీలించి అక్కడ పరిస్థితులను భక్తులను అడిగి తెలుసుకున్నారు. తదాంతరం మీడియాతో మాట్లాడుతూ ఏడు శని వారాల దేవుడిగా అభివర్ణిస్తున్న వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి దేవస్థానాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రానున్న స్వామి వారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు.అందుకు అనుగుణంగా కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు .ప్రభుత్వం,దేవస్థానం నిధులు అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నామని పేర్కొన్నారు.లొల్ల గ్రామం నుండి రజకపేటకు 45 లక్షలతో రోడ్డు నిర్మాణం చేపడతామని,దేవస్థానం వద్ద పార్కింగ్ స్థలాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు.భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు డార్మిటరీ,మొబైల్ టాయిలెట్స్, ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు.అంతేకాక యూనియన్ బ్యాంక్ వారు రెండు బస్సులు,కెనరా బ్యాంక్ వారు రెండు బస్సులను స్వామి వారికి అందజేస్తున్నారని వాటిని భక్తుల కోసం ఉచితంగా ప్రయాణార్థం వినియోగించాలన్నారు.ఐ డీ ఎఫ్ సీ బ్యాంకు వారు కోటి రూపాయల వ్యయంతో స్వామివారి దర్శనానికి నడక మార్గంలో వచ్చేవారికోసం నడక మార్గంలో మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయబోతున్నారని తెలిపారు.

స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా శానిటేషన్ పనులు చేస్తామని,కోటి రూపాయలతో హెల్త్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామన్నారు.అలాగే సి ఎం ఆర్ ఆధ్వర్యంలో బొబ్బర్లంక వద్ద 55 లక్షల రూపాయలతో స్వాగత ద్వారం ఏర్పాటు చేస్తామన్నారు.

రావులపాలెం కళా వెంకట్రావు బొమ్మ వద్ద,మేర్లపాలెం కొత్త వంతెన వద్ద స్వాగత ద్వారాలను ఏర్పాటు చేస్తామని సత్యానందరావు తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు( గబ్బర్ సింగ్).కరుటూరి నరసింహారావు, కాయల జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌కు పనీ పాట లేదు..!





### - మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం పెన్ పవర్ సెప్టెంబర్ 27 :** ఏ పని పాట లేకుండా ఖాళీగా ఉన్న పులివెందుల ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి బెంగుళూరు నుంచి తాడేపల్లి చేరుకుని అక్కడ కొంతమంది ఇచ్చే పనికిమాలిన సహాలు సూచనలు తీసుకుని రాష్ట్రంలో అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ఆరోపించారు. మెయిన్ రోడ్డులోని హోటల్ జగదీశ్వరిలో జరిగిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడారు. శ్రీవారికి పట్టువస్త్రాలు గత అయిదేళ్లలో జగన్ దంపతులు ఇరువురు ఎందుకు సమర్పించలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సమస్యలు సృష్టించి మత విద్వేషాలు రెచ్చగొట్టాలని జగన్ చూస్తున్నారని ఆరోపించారు. పరామర్శలంటే ఇష్టం ఉన్న జగన్ వాటి కోసమే ఎదురుచూస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇటీవల తమ ప్రభుత్వం నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం బహిరంగ సభలకు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందన్నారు. ఇది మంచి ప్రభుత్వం... ప్రజల ప్రభుత్వం అని అన్నారు. రాజమండ్రిలో ఈ నెల 21 నుండి 26వ తేది వరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం రాజమండ్రి సిటీలో 8 బహిరంగ సభలు నిర్వహించామని సుమారు 25 వేల మంది హాజరైనట్టు తెలిపారు. 100 రోజుల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ, సంక్షేమానికి తూట్లు పొడిచిన వైయస్ఆర్ సీపీ పాలన పై ప్రజల్లో అవగాహన కల్పించామన్నారు. 100 రోజుల్లో పెన్షన్లు పెంచామని, అన్న క్యాంటీన్లు ప్రారంభించామని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, చెత్తపై పన్ను రద్దు చేశామన్నారు. ప్రజల సమస్యలు విని అవగాహన చేసుకున్నాని వాటిని ముఖ్యమంత్రి దృష్టికి వెళు తున్నామన్నారు. వైయస్ఆర్ సీపీ పాలనలో ఒక్క రేషన్ కార్డులు ఇవ్వకపోగా ఉన్నవి తొలగించారన్నారు. ప్రజలంతా కూటమి ప్రభుత్వంలో ఆనందంగా ఉన్నారన్నారు. విజయవాడ వరద సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించిన తీరుకి ప్రజలు హర్షిస్తున్నారన్నారు. అభద్రతా భావంలో వైయస్ఆర్‌సీపీ నాయకులు ఉన్నారన్నారు. ప్రధానంగా ఇళ్ల పట్టాల సమస్య ఉందని, గత ప్రభుత్వంలో స్థానిక నాయకులు స్థలాలు కొనుగోలు, ఇళ్ల పట్టాల విషయం, ఆవ భూములు కొనుగోలు చేసిన అవినీతి అక్రమాలు వెలికి తీస్తున్నామని, 4 లేదా 5 నెలల్లో వాటిని బయటపెడతామన్నారు. మీ భద్రత మా బాధ్యత పేరుతో ప్రజల్లోకి వెళ్తున్నామన్నారు. మహిళల రక్షణ కోసం షి టీమ్స్ రాజమండ్రి పరిదిలో ప్రారంభించాలని ఎస్పీకి విన్నవించినట్టు తెలిపారు. వైయస్ఆర్ సీపీ హయంలో ఒక్క సీఎంఆర్ఆర్ చెక్కు ఇవ్వలేదని, తాము తన నియోజకవర్గ పరిధిలో 100 రోజుల్లో 16 లక్షల రూపాయిలు సి.ఎం.ఆర్.ఎఫ్ ద్వారా చెక్కులు ప్రజలకు ఆందించామన్నారు. మరి కొన్ని ఆమోదం కోసం సెక్రటేరియట్‌లో ఉన్నాయన్నారు. తాము అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే నగరంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని, దగ్గరుండి డ్రైనేజీల్లో సిల్టును తీయించడం జరిగిందన్నారు. అంటే ఎంతటి భారీ వర్షం వచ్చినప్పటికీ కొద్ది సేపటికే వర్షపు నీరు రోడ్లపై లేకుండా ఉంటోందన్నారు. నగరంలో ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. విజయవాడ వరద బాధితుల కోసం దాతలు తమకు అందచేసిన రూ. 25 లక్షలను ముఖ్యమంత్రికి అందచేసినట్టు తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ సహకారం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆలోచనలతో రాష్ట్రం అభివృద్ధి చెందుతోందన్నారు. అనంతరం పది మందికి సుమారు 16 లక్షల రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అర్హులకు అందచేశారు. మీడియా సమావేశంలో కూటమి నాయకులు అత్తి సత్యనారాయణ, చల్లా శంకరరావు, బొమ్మన జయకుమార్, యెనుముల రంగబాబు, బూరా రామచంద్రరావు, తవ్వా రాజా, రొబ్బి శేఖర్, మండవిల్లి శివ, యిన్నమూరి దీపు, పోలాకి పరమేష్, పిల్లి శ్యామ్, బుడ్డిగ రవి, సతీష్, కంటిపూడి రాజేంద్రప్రసాద్, మన్నే కిషోర్ పాల్గొన్నారు.

# ముసుగు తొలగేదెప్పుడు....



### - నిద్రావస్థలో మూలుగుతున్న వైద్యాధికారి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 27 :**నూతన ప్రభుత్వం ఏర్పడి దాదాపు నాలుగు నెలలైంది. ప్రభుత్వం మారినప్పుడు గత ప్రభుత్వానికి సంబంధించిన చిత్ర పటాలు, ఫ్లెక్ బోర్డులు, తదితర వస్తువులు, మార్పులు చేర్పులు చేసి నూతనంగా ఏర్పడిన ప్రభుత్వానికి సంబంధించిన (డిస్ప్లే బోర్డులు) వస్తువులు దర్శనమిస్తాయి. ఆ డిస్ప్లే బోర్డులో సంబంధిత శాఖల కు సంబంధించిన పలు సేవలను(అంశాలను) నిక్షిప్త పరుస్తారు. ఎన్నికల కోడ్ అమలు అయిన సమయం నుండి ఎన్నికల ఫలితాలు వెల్లడించే వరకు సంబంధిత డిస్ప్లే బోర్డులో గత ప్రభుత్వానికి సంబంధించిన గుర్తుతోకూడిన చిత్రపటాన్ని ముసుగువేస్తారు. ఎన్నికల ఫలితాలు వెల్లడించిన తర్వాత ఏర్పడిన నూతన ప్రభుత్వం ఫ్లెక్స్ బోర్డు లో వారి పార్టీకి చెందిన చిత్రపటం, ఆయా శాఖలకు సంబంధించిన సేవలను (అంశాలను) నిక్షిప్త పరుస్తారు.

**సతమతమవుతున్న రోగులు....**

నూతన ప్రభుత్వం ఏర్పడి దాదాపు నాలుగు నెలలైనప్పటికీ ప్రభుత్వ ఆసుపత్రిలో డిస్ప్లే బోర్డు, ఆరోగ్య శ్రీ , తదితర బోర్డులు ముసుగులోనే దర్శనమిస్తున్నాయి. ఓ.పి. వద్ద ఉన్న ఆరోగ్య శ్రీ బోర్డు, ఆసుపత్రి బ్లాక్ లో ఉన్న బోర్డు ముసుగుతో ఉండడంవల్ల పలువురు పేషెంట్లు, పెషెంట్లకు సంబంధించిన బందువులు



ఇబ్బందులకు గురవుతున్నారు. ఎక్కడ ఏ వైద్య సేవలు అందిస్తున్నారో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఏ వైద్యానికి ఏవేమి కావాలి, ఏ వైద్యుని వద్దకు వెళ్ళాలి, ఎక్కడకు వెళ్ళాలి అనేది అర్థంకాక సతమతమౌతున్నారు. ఏ వైద్యుని వద్దకు వెళ్లాలని సిబ్బందిని అడిగినప్పటికి నిర్లక్ష్య సమాధానం చెప్తూ అక్కడెక్కడో బోర్డులో ఉంటాది చూసుకోండని అనే సమాధానం ఎదురౌతున్నది. ఆసుపత్రి అధికారుల అలసత్వమే నిర్లక్ష్యానికి ప్రధానకారణని పలువురు వాపోతున్నారు. డిస్ప్లే బోర్డు ముసుగు వేసినప్పటికీ బోర్డులో విద్యుత్తు వెలుగులు నింపడం హాస్యాస్పదంగా ఉందని పలువురు హేళన చేస్తున్నారు.

# బాణసంచా నిల్వలు, తయారీ, విక్రయాలకు అనుమతులు తప్పనిసరి

### - తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 27 :**లైసెన్సు కల్గిన వారు మాత్రమే ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి బాణసంచా తయారీ లేదా విక్రయాలు చేయాలని తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ హెచ్చరించారు. దీపావళి పండుగ వస్తున్న నేపథ్యంలో బాణసంచా ప్రేలుళ్ళు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని సిబ్బందికి పలు ఆదేశాలు జారీ చేశారు. ఎస్పీ అదేశాలు ప్రకారం జిల్లా అంతట దీపావళి మందుగుండు సామాగ్రి స్టోరేజ్ గోడౌన్లు మరియు అమ్మకాలు జరిగే ప్రదేశాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన తూర్పుగోదావరి జిల్లా పోలీస్ వారు ఆకస్మిక తనిఖీలు చేసి, ప్రభుత్వ నిబంధనల ప్రకారము భద్రత చర్యలు తీసుకుంటున్నారా? లేదా..? అని క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భముగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దీపావళి మందుగుండు సామగ్రి తయారీ, నిల్వ కేంద్రాలు, దుకాణాల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలపై రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలను నిర్దేశించిందని, దానికి అనుగుణంగా మందుగుండు సామగ్రి తయారీ, నిల్వ గోడౌన్లు, దుకాణ దారులు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి అని అన్నారు.

# ఏపీ షెడ్యూల్ ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసు కి సన్మానం



**జీలుగుమిల్లి,పెన్ పవర్, సెప్టెంబర్ 27** పోలవరం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి బొరగం శ్రీనివాస్ గత ప్రభుత్వంలో టిడిపి పార్టీలో పడిన కష్టానికి ప్రతిఫలం గా ఏపీ షెడ్యూల్ ట్రైకర్ చైర్మన్ దక్కిందని మాజీ జెడ్పీటీసీ రాజబాబు,మాజీ ఎంపిపి గూడపాటి అరుణ్ కుమార్,అన్నారు.శుక్రవారం కామయ్యపాలెం నుండి కూటమి నాయకులు ఆధ్వర్యం లో బుట్టాయిగూడెం బొరగం శ్రీనివాస్ నివాసం లో ఆయనకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.శాలువాలతో, పూల బొకెల తో సత్కరించి అభినందించారు.అనంతరం గ్రామం లో ఉన్న సమస్యలపై చర్చించారు,పలు అభివృద్ధి పనులు చేపట్టే దిశగా ముందుకు సాగాలని కోరారు. బొరగం పార్టీకి చేసిన కృషి పై అధిష్టానం గుర్తించి మొదట తఫా లో నామినేటెడ్ హెూదా కల్పించడం నియోజకవర్గం లో ఉన్న కూటమి నాయకులకు సంతోష దాయకం అన్నారు.ఈకార్యక్రమం లో కూటమి నాయకులు, పేరుబోయిన నాగరాజు, జనసేన గ్రామ ప్రెసిడెంట్ బండారు అనిల్,గుడెల్లి లక్ష్మి నారాయణ,సిరిబత్తుల స్వామి, సిరిబత్తుల మధు, సాయి,పురుషోత్తం,జగన్,రాజేష్,సిద్దు,శ్రీను పాల్గొన్నారు.

# ఏకగ్రీవమైన ఛాంబర్ ఎన్నికలు





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 27:** అత్యంత ప్రతిష్టాత్మకమైన ది రాజమండ్రి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలు ఏకగ్రవం అయ్యాయి. ఈ ఎన్నికలకు సంబంధించి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తనద్కైన మార్కును చూపించారు. ఛాంబర్ పాలకవర్గానికి సంబంధించి ఈ నెల 30వ తేదీన ఎన్నికలు జరగాల్సిఉండగా ఆయా పదవులకు తవ్వా రాజా ప్యానెల్ నుంచి నామినేషన్లు వేసిన వారు మినహా మిగిలిన తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో పోటీ లేకుండానే పోయింది. అలాగే ఎన్నికల తంతు లేకుండా అన్ని వర్గాల వారిని ఒప్పించి కూటమి నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన తవ్వా రాజా ప్యానెల్‌ను ఏకగ్రీవం చేసేలా ఆదిరెడ్డి వ్యూహాలు ఫలించాయి. చాంబర్ రాజకీయాల్లో కాకలుతీరిన నాయకులకు కూడా అంగీకారం అయ్యేలా చేయగలిగారని వర్తకులు భావిస్తున్నారు. ఒక అధ్యక్ష పదవి, రెండు ఉపాధ్యక్షులు, ఒక సంయుక్త కార్యదర్శి, ఒక కోశాధికారి, 15 డైరెక్టర్లు, 3 ట్రస్టు బోర్డు సభ్యులకు తవ్వా రాజా ప్యానెల్‌తో పాటు పలువురు నామినేషన్లు దాఖలు చేశారు. తవ్వా రాజా ప్యానల్ సభ్యులు తప్ప మిగిలిన వారు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో తవ్వా రాజా ప్యానెల్ మొత్తం ఏకగ్రీవం అయ్యింది.

తవ్వా రాజా ప్యానెల్ :

అధ్యక్ష పదవికి : తవ్వా రాజా

రెండు ఉపాధ్యక్ష పదవులకు : ఒంటెద్దు సూరిబాబు, ఇయ్యపు మురళీధర్

కార్యదర్శిగా : ఆకుల శ్రీనివాస్

సంయుక్త కార్యదర్శి పదవికి : తోట లక్ష్మినారాయణ (కన్నా)

కోశాధికారిగా : అల్లంకి నాగేశ్వరరావు (బి10)

డైరెక్టర్ పదవులకు : భేరూలాల్ జైన్, దొండపాటి జయసింహ, యెక్కల వీర నాగేశ్వరరావు, మండవల్లి సత్యనారాయణమూర్తి, కొండ్రెడ్డి సత్యనారాయణ మూర్తి, మునగ రమేష్, సలాది సుబ్రహ్మణ్యం, తాడి సత్యనారాయణ, ఇన్నమూరి ప్రదీప్, ఉప్పులూరి బ్రహ్మాజీ, పామర్ల వీర వెంకట సత్యనారాయణ మూర్తి, పులవర్తి వీర వెంకటేశ్వరరావు (వెంకటేష్), కుంచే దుర్గాప్రసాద్, కొల్లేపల్లి సుభాష్, గునిశెట్టి విజయ్ కిరణ్ 3 బోర్డు డైరెక్టర్ పదవులకు : పచ్చి గోళ్ళ సురేష్, కొయ్యాన కుమారి, గ్రంధి బ్రహ్మానందం(రాజా) ఉన్నారు.

# గ్రామాలలో సైబర్ క్రైమ్ పై అవగాహన కలిగి ఉండాలి



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, సెప్టెంబర్ 27** బీప్రతి గ్రామంలో సైబర్ క్రైమ్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని జీలుగుమిల్లి సిఐ బి వెంకటేశ్వరరావు సూచించారు. శుక్రవారం జీలుగుమిల్లి పోలీస్టేషన్లో గ్రామ మహిళ సంరక్షణ కార్యదర్శి లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలలలో బాలికలకు ఇబ్బందులు ఉంటే సంరక్షణ కార్యదర్శులకు ముందుగా సమాచారం ఇవ్వాలని అన్నారు. సెల్ ఫోన్ల నుండి ఎవరైనా ఫోన్ చేసి పలానా బ్యాంక్ నుండి మాట్లాడుతున్నాము మీకు ఓటిపి వస్తది మాకు చెప్పండి అని వారు అంటే చెప్పకూడదు అని వివరించారు .కార్యక్రమంలో ఎస్సై పి నవీన్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ రాధాకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలయాల వద్ద భద్రత ఏర్పాటు చేసుకోండి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 27:**ఆలయాల వద్ద భద్రత ఏర్పాట్లు చేసుకోవాలని స్థానిక డిఎస్పి విశ్వనాథ్ కోరారు. శుక్రవారం మాగంటి ఫంక్షన్ హాల్ లో తాడేపల్లిగూ డెం సబ్ డివిజన్ పరిధిలోని దేవాలయ ధర్మ కర్తల, కమిటి సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఆలయాల భద్రత తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అంతేకాకుండా ఆలయాలు పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ సీఐ సుబ్రహ్మణ్యం, తణుకు సీఐ కొండయ్య పాల్గొన్నారు.

# పీఎం జీవన్ జ్యోతి బీమానే ఆర్థిక భరోసా: మేనేజర్ దుర్గారావు

**బీమా సొమ్ము బాధిత కుటుంబాలకు అండ, చేయూత**

**ముగ్గురు లబ్ధిదారులకు రూ.6 లక్షల చెక్కుల పంపిణీ**

**పోడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ –27:** ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం పేదలకు గొప్ప వరం అని పోడూరు ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు అన్నారు. బ్యాంక్ ఆవరణలో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం పథకం ముగ్గురు లబ్ధిదారులకు రూ. 6 లక్షల చెక్కులను గ్రామ సర్పంచి శెట్టిబత్తుల సువర్ణరాజు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ బొంతు దుర్గారావు మాట్లాడుతూ పోడూరు గ్రామానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులు వెర్రింకి అంకాలమ్మ దేవి , శీలం సూరిబాబు, దొంగ దేవిలకు ఒక్కొక్కరికి 2 లక్షలు చొప్పున అందజేశామన్నారు. పోడూరు ఇండియన్ బ్యాంక్ లో ఖాతాదారులైన ముగ్గురు పీఎం జీవనజ్యోతి యోజన పథకం ద్వారా రూ.436 సంవత్సరానికి ప్రీమియం చెల్లించగా సాధారణ మరణం చెందడంతో ఈ పథకం ద్వారా బీమా సొమ్ము రూ.2 లక్షలు చొప్పున కుటుంబ సభ్యులకు అందించమన్నారు. కేంద్ర ప్రభుత్వం భద్రతా పథకాలు, పొదుపు ఆవశ్యకత పై అవగాహన కల్పించారు. తక్కువ




ప్రీమియంతో ఎక్కువ మేలు జరిగే పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సర్పంచి శెట్టిబత్తుల సువర్ణ రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేసే ఈ బీమా పథకం గతం నుంచి ఉన్నప్పటికీని ప్రజల్లో అవగాహన చైతన్యం లేకనే ప్రజలు ముఖ్యంగా బ్యాంకు లబ్ధిదారులు పథకానికి దూరంగా ఉన్నారన్నారు. కొత్తగా వచ్చిన బ్యాంక్ మేనేజర్ దుర్గారావు ఈ పథకం ఆవశ్యకతను ప్రజలు, లబ్ధిదారులను చైతన్యపరిచే విధంగా ఇటువంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. గ్రామ ప్రజలు బీమాపై నిర్లక్ష్యం చూపకుండా వెంటనే బీమా ప్రీమియం అని చెల్లించి పథకంలో చేరాలన్నారు. దురదృష్టవశాత్తు జరిగిన సాధారణ ప్రమాద మరణాలకు కుటుంబానికి చేయూతగా, ఆదికాండగా ఈ పథకం భీమా సొమ్ము ఉపకరిస్తుందన్నారు. బీమా పథకంలో చేరి ఏడాదికి కేవలం రూ. 436 లు ప్రీమియంతో రెండు లక్షల ఇన్సూరెన్స్ పొందవచ్చు అన్నారు. 18 నుంచి 50 సంవత్సరాలు ఉన్న బ్యాంక్ ఖాతాదారులందరూ ఈ ప్రభుత్వ పథకంలో చేరి లబ్ధి పొందవచ్చు అన్నారు. బ్యాంక్ అకౌంట్లో రూ.436 లు రూపాయలు ఉంటే ఆటో డెబిట్ ప్రాసెస్లో సంవత్సరానికి ఒకసారి ఎకౌంట్ నుండి జమవుతుందని రోజుకు సుమారు గా ఒక రూపాయి మాత్రమే పడిందని ప్రజలందరూ ఈ పాలసీ తీసుకుని లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది ఏబీఎం ఎన్ ముని చరణ్, ఫీల్డ్ ఆఫీసర్ జి సత్యనారాయణ స్వామి, క్యాషియర్ ప్రమోద్ కుమార్ , క్లర్క్ సతీష్ కుమార్ అటెండర్ లు మీసాల పుల్లారావు , కె లక్ష్మీనారాయణ , గోల్డ్ అప్రైసర్ రవి పాల్గొనడం జరిగింది పాల్గొన్నారు. బీమా డబ్బులను అందజేసిన బ్యాంక్ మేనేజర్ దుర్గారావును సర్పంచ్ అభినందించారు.

# లడ్డు కల్తీ సంఘటనపై టీటీడీ ఈవో శ్యామలరావును ట్రాన్స్ఫర్ చేయాలి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 27 :** మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ను విమర్శించే స్థాయి ఇన్నమూరి దీపుకు లేదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కానుబోయిన సాగర్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వైసిపి ఎస్సీ సెల్ నాయకులు మార్తి నాగేశ్వరరావు, బిల్డర్ చిన్న, తదితరులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్ ను టిడిపి నాయకులు ఇన్నమూరి దీపు విమర్శించడం నక్కకి నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని విమర్శించారు. భరత్ రామ్ స్నేహ ధర్మాన్ని పాటించి ఆదరించి ఉన్నత పదవి ఇస్తే అన్నీ మరిచిపోయి మాట్లాడడం తగదని అన్నారు. గోదావరి బండ్ పై ప్రముఖ హాస్య నటులు రేలంగి విగ్రహానికి ఏర్పాటు చేయడానికి మాజీ ఎంపీ అడ్డు చెప్పారని విమర్శిస్తున్నారని, అయితే ఎన్నికలలో అదే సామాజిక వర్గానికి చెందిన నటుడి విగ్రహం ఏర్పాటు చేస్తే ఇబ్బందులు రావచ్చు అనే ఉద్దేశంతోనే తాను ఎటు మాట్లాడలేదని అన్నారు. విగ్రహం ఆవిష్కరణ సమయంలో ఎంపీ భరత్ రామ్ ను గౌడ సిటిబిలిజే నాయకులు సన్మానించారని గుర్తు చేశారు. మాజీ ఎంపీ భరత్ రామ్ ను తొక్కేయాలని చూస్తున్నారని ముమ్మాటికి అది జరగదని అన్నారు. రాజమండ్రి ప్రజల మనసుల్లో భరత్ రామ్ ఉన్నారని పేర్కొన్నారు. ఎంపీ ఓటమి టిడిపి విజయం కాదని ఈ.వీ.ఎంలు మ్యానుప్లాట్ జరిగినట్టు ఆంధ్రప్రదేశ్ ప్రజల అందరి మనసులో ఉందని అన్నారు. వైసీపీపై టిడిపి కుట్ర చేస్తుందని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై రాష్ట్ర ప్రజలలో విపరీతమైన ఆకర్షణ



ఉందని అన్నారు. పిఠాపురం పర్యటనలో ప్రజాదరణ తగ్గలేదని నిరూపితం అయిందని పేర్కొన్నారు. టిడిపి, జనసేన పార్టీలు కలిసి కుట్ర చేసి లడ్డు వివాదాన్ని తెరపైకి తెచ్చారని అన్నారు. లడ్డులో కల్తీ జరిగినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆయన కుమారుడు నారా లోకేష్ టిడిపి పార్టీ కార్యాలయంలో ప్రకటించారని అన్నారు. ఈ సంఘటనపై రెండో ఒపీనియన్ ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు గుజరాత్ లోని ల్యాబ్ ఉందా? ఎక్కడ లేదా అని ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వంలో 18 సార్లు నెయ్యి ట్యాంకర్లను వెనక్కి పంపించిన దాఖలాలు ఉన్నాయన్నారు. తిరుపతి లడ్డు కల్తీ సంఘటనపై సిబిఐతో విచారణ జరిపి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి తో కమిటీ వేయాలని అన్నారు. టీటీడీ ఈవో శ్యామలరావును ఆ పదవి నుంచి వెంటనే తొలగించాలని సూచించారు. షిట్ సంస్థతో విచారణ జరిపితే చంద్రబాబు షీట్ అంటే షిట్ అవుతుందని పేర్కొన్నారు. హిందువుల మనోభావాలు కాపాడాలంటే లడ్డు విషయంలో సిబిఐతో విచారణ జరపాలని కోరారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో.........

## ఆరోగ్య రక్షణ శక్తి, పర్యావరణంలో న్యూక్లియర్ సైన్స్ పై జాతీయ సదస్సు.







**ఏలేశ్వరం, పెన్ పవర్, సెప్టెంబర్ 27:** స్థానిక ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో ఆరోగ్య రక్షణ శక్తి పర్యావరణంలో న్యూక్లియర్ సైన్స్ పై జాతీయ సదస్సు శుక్రవారం నిర్వహించారు. భౌతిక,రసాయన, గణిత శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్య రక్షణ శక్తి , పర్యావరణంలో న్యూక్లియర్ సైన్స్ అనే అంశంపై బాబా అటామిక్ రీసెర్ సెంటర్ విశాఖపట్నం సౌజన్యంతో సంయుక్తంగా జాతీయ సదస్సును నిర్వహించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. సునీత అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడుతూ జాతీయ సదస్సు మొదటిసారిగా కళాశాలలో ఏర్పాటు చేసినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆన్లైన్, ఆఫ్లైన్ ద్వారా అభ్యర్థులు పాల్గొంటున్నారని న్యూక్లియర్ సైన్స్ అభివృద్ధి చెందిన తర్వాత మానవాళి అభివృద్ధిలో పెను మార్పులు సంభవించాయని పవరోత్పత్తిలో ఉండే సాంకేతిక పరిజ్ఞానం, క్యాన్సర్ వ్యాధిని గుర్తించడంలో కొత్త రకాల మందులు తయారీలోనూ, వ్యవసాయ రంగంలో అధిక ఉత్పత్తి, మానవ జీవితకాలం పెంచడంలోనూ మరియు వ్యాధి నిరోధకరకాల అభివృద్ధి చేయడంలో న్యూక్లియర్ సైన్సు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు

ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ కళాశాల విద్య జాయింట్ డైరెక్టర్ డా. చప్పిడి కృష్ణ ఆన్లైన్లో సదస్సు ముఖ్య ఉద్దేశ్యము , విద్యార్థులకు ఏ విధంగా ఉపయోగపడుతుందో వివరించారు. తదుపరి బాబ అటామిక్ రీసెర్చ్ సెంటర్ విశాఖపట్నం శాస్త్రవేత్తలు డా. ఎం. వి. సూర్యనారాయణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శక్తి మానవ విలువల్లో ప్రత్యేక పాత్ర పోషించి వారి అభివృద్ధికి దోహదపడుతుందని తెలియజేశారు. శాస్త్రవేత్త డా. బి. గౌరీ శంకర్ డైరెక్టర్ ఆఫ్ అటామిక్ రీసెర్చ్ లో ఉండే వృత్తిపరమైన అవకాశాలు గూర్చి విద్యార్థులకు వివరించారు. బి ఏ ఆర్ సి శాస్త్రవేత్త డాక్టర్ ఎస్. డి. వి. ఎస్. జగన్నాథ రాజు డైరెక్టర్ ఆఫ్ అకాడమిక్ రీసెర్చ్ లో జరిగే భౌతిక శాస్త్ర పరిశోధన గూర్చి విద్యార్థులకు వివరించారు. మరో శాస్త్రవేత్త డా. కే. రాఘవేంద్ర ఇండియన్ ఫ్యూజన్ ప్రోగ్రాం గూర్చి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా సదస్సు కన్వీనర్స్ డా. డి. చిన్నారావు, శ్రీ కే. వెంకటేశ్వర రావు ఈ సదస్సు యొక్క ప్రాముఖ్యతని వివరించారు. ప్రోగ్రాం ఆర్గనై జర్స్ డా. ప్రయాగమూర్తి ప్రగడ, శ్రీ కె. సురేష్ అధ్యాపకులు వి. రామా రావు, డాక్టర్ ఎస్. కె. మదీనా, వి. వి. ఎస్ ప్రసాదు విన్నకోట, బి. వీరభద్రరావు, లక్ష్మి, డాక్టర్ కె. బంగార్రాజు, కుమారి మేరీ రోజ్ లీనా, పుష్ప, సతీష్ అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు అంకురార్పణ.

**ఏలేశ్వరం, పెన్ పవర్, సెప్టెంబర్ 27:** స్థానిక దిబ్బల పాలెం సంతోషిమాత గుడి వద్ద పందిరిరాట వేసి శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు శుక్రవారం అంకురార్పణ చేశారు . ప్రతి ఏటా రంజిత్ చక్రవర్తి దంపతుల ఆధ్వర్యంలో 14, 15 వార్డుల పెద్దలు, మహిళలు భారీ ఎత్తున పాల్గొని ఉత్సవాలు అత్యంత సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించడం ప్రత్యేకత. అలాగే ఈ సంవత్సరం సంతోషిమాత గుడి వద్ద రంజిత్ చక్రవర్తి దంపతులు, గ్రామపెద్దలు పాల్గొన్న కార్యక్రమంలో బాజా భజంత్రీలు వేద పండితుల మంత్రోత్సరణల మధ్య శాస్త్రోక్తంగా పందిరి రాట వేసి శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు మూది నారాయణ స్వామి, వై ఎస్ ఆర్ సి పి పట్టణ అధ్యక్షులు శిడగం వెంకటేశ్వర్రావు త్రివేణి దంపతులు, మీసాల సత్యం, ఒమ్మి కృష్ణ,శంకాని బాబ్జి, చల్లా ప్రసాద్,శిడగం సురేష్, కర్రి రాంబాబు, గుణపు అశోక్ , భక్తులు పాల్గొన్నారు.



## గంగవరం ఎస్ఐగా భూషణం బాధ్యతలు స్వీకరణ



**గంగవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 27:** గంగవరం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా డి. భూషణం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలలో భాగంగా ఏలూరు నుండి గంగవరం పోలీస్ స్టేషన్ కు ఉన్నతాధికారులు బదిలీ చేశారు. ఇక్కడ బాధ్యతలు నిర్వర్తిస్తున్న బి రామకృష్ణ వై రామవరం పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్లారు .నూతనంగా బాధ్యత స్వీకరించిన భూషణం కు పోలీసు సిబ్బంది ఘన స్వాగతం పలికారు. మండలంలో శాంతిభద్రతలు కాపాడుతామని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ఆ సాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

## జిల్లాస్థాయి క్రీడలకు పోస్ట్ బేసిక్ విద్యార్థుల ఎంపిక




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 27 :** జిల్లాస్థాయి క్రీడా పోటీలకు పెంటపాడు పోస్ట్ బేసిక్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. తాడేపల్లిగూడెం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఎస్ జి ఎఫ్ సెలక్షన్స్ జరిగాయి. ఈ పోటీల్లో పెంటపాడు మండలం ప్రభుత్వ పోస్ట్ బేసిక్ పాఠశాల నుండి 16 మంది విద్యార్థులు హాజరయారు. వారిలో 10 మంది విద్యార్థులు జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. అండర్ 14 వాలీబాల్ విభాగంలో ముగ్గురు బాలికలు,అండర్ 17 వాలీబాల్ లో ఆరుగురు బాలికలు, అండర్ 17 బాలుర వాలీబాల్ విభాగంలో ఒక విద్యార్థి ఎంపికయ్యారు. అదేవిధంగా అండర్ 14 కబడ్డీ విభాగంలో ఒక బాలుడు జిల్లా స్థాయికి ఎన్నికయ్యారు. ఎన్నికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు నారిపాటి రాజేష్ అభినందించారు. విద్యార్థులు చదువులోనే కాక, క్రీడల్లో బాగా రాణిస్తే వారికి ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని అన్నారు. ఈ విజయానికి కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.దిలీప్, ఎం పోసియ్యను అభినందించారు.

## ఎర్రకాలువపై వంతెన నిర్మించాలి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 27:** కంసాలి పాలెం, మాధవరం మధ్యన ఉన్న ఎర్ర కాలువకు వంతెన నిర్మించాలని సిపిఎం మాధవరం శాఖ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బాపన కోడు ఎర్ర కాలువ గట్లను పటిష్టం చేయాలని కోరింది. తాడేపల్లిగూడెం నుండి మాధవరం వచ్చే అన్ని రహదారులను తక్షణమే నిర్మించాలని తెలిపింది. సిపిఎం పార్టీ గ్రామ శాఖ మహాసభ గోపాల వెంకటరావు అధ్యక్షతన మాధవరం లో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా మండల కన్వీనర్ పాలు పూరి సత్యనారాయణ మండల నాయకులు కండెల్లి సోమరాజు హాజరయ్యారు. శాఖ పరిధిలో గత మూడు సంవత్సరాల కార్యకలాపాలను చర్చించి రాబోయే మూడు సంవత్సరాల భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకొని కార్యకర్తలు పని చేసుకునేలా గ్రామంలో పార్టీని బలోపేతం చేయడానికి కార్యకర్తలకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు . గత మూడు సంవత్సరాల కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టగా చర్చించి సభ్యులు ఆమోదించారు. నూతన కార్యదర్శిగా పురిటిగడ్డ జయమ్మ తిరిగి శాఖ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో శాఖ సభ్యులు నిచ్చిన కోళ్ల రాముడు, మల్లుల పరమేశు, నేరు గుందల వయ్యేరి తదితరులు పాల్గొన్నారు.

## రావులపాలెం టౌన్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన శేఖర్ బాబు.



**కొత్తపేట, పెన్ పవర్ సెప్టెంబరు 27** రావులపాలెం పోలీస్ స్టేషన్ కు టౌన్ సీఐగా శేఖర్ బాబు నియామకం జరిగింది. అయిన శుక్రవారం స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం దేవరపల్లి ఇన్చార్జి సిఐగా చేస్తూన్న ఆయన బదిలీపై రావులపాలెం టౌన్ సిఐగా వచ్చి బాధ్యతలు చేపట్టారు . ఈయన గతంలో ఆత్రేయపురం ,ఆలమూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎస్సైగా పని చేసిన అనుభవం ఉంది. ఈ సందర్భంగా శేఖర్ బాబు మాట్లాడుతు గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదన్నారు

# మండపేట పట్టణంలో జంగిల్ క్లియరెన్స్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే వేగుళ్ళ.

## టౌన్ పరిధిలో సీసీ రోడ్ నిర్మాణం నకు ప్రతిపాదనలు సిద్ధం.



**మండపేట . పెన్ పవర్.సెప్టెంబర్ 27 :**మండపేట పెద్ద కాల్వ ఆర్చి నుండి గుమ్మిలేరు రోడ్ బైపాస్ ఆర్చి వరకు మూడు కిలోమీటర్లు పరిధిలో త్వరలోనే సీసీ రోడ్ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. మండపేట గుమ్మిలేరు రోడ్డు వైపు పురపాలక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన జంగిల్ క్లియరెన్స్ పనులను ఆయన శుక్రవారం పరిశీలించారు. మాజీ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి, కమిషనర్ టివి రంగారావు లతో కలిసి ఆయన పర్యటించారు.
ఆలమూరు రోడ్ లో డ్రైన్ కు అటు ఇటు పొదలు పెరిగిపోయిన నేపథ్యం లో తుప్పలు తొలగించారు. పారిశుధ్య కార్మికులు చెత్త ను ట్రాక్టర్ ల్లో తరలించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండపేట మెయిన్ రోడ్డు అతుకుల బొంత గా వుందన్నారు. దీన్ని సీసీ రోడ్ గా నిర్మించాలని ఆర్%డ%బి అధికారులకు ఆదేశాలు ఇచ్చామని ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయని పేర్కొన్నారు. నిధులు విడుదల అయిన వెంటనే పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. మండపేట పారిశుధ్య కార్మికులు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ డి ఇ శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ ముత్యాల సత్తిరాజు, సూపర్ వైజర్ లు చుండ్రు రామకృష్ణ, సందక మహేష్, సిబ్బంది పాలచర్ల లీలా కృష్ణ, పారిశుధ్య కార్మికులు, సచివాలయం సానిటరీ సెక్రటరీ లు పాల్గొన్నారు.

# చేనేతలను ఆదరించాలి-ఎమ్మెల్యే వనమాడి



**కాకినాడ. పెన్ పవర్ సెప్టెంబర్ 27**: చేనేత వస్త్రాలను, హస్తకళలను ఆదరించి వారికి తోడ్పాటు అందించాలని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు) అన్నారు. శుక్రవారం కాకినాడ దేవాలయం వీధిలో ఉన్న శ్రీ పైండా చలమయ్య శ్రీనివాస కళ్యాణం మండపంలో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళ హ్యాండ్లూమ్స్ అండ్ క్రాఫ్ట్ ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న దుకాణ సముదాయాలన్నీ పరిశీలించారు. ఈ సందర్భంగా వనమాడి మాట్లాడుతూ చేనేతలను కొనుగోలు చేసి తద్వారా సంప్రదాయం, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. కాకినాడ పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలంతా ఈ ప్రదర్శనను తిలకించి కొనుగోలు చేసి వాటిని ప్రోత్సహించాలని కొండబాబు సూచించారు. ఈ ప్రదర్శన అక్టోబర్ 13వ తేదీ వరకు ఉంటుందని దీన్ని సద్వినియోగ పరుచుకోవాలని మేనేజర్ ఎ.సింహాద్రి, యాజమాన్యం యాజమాని బి. సురేష్ చెప్పారు.

# కాకినాడలో కేంద్రప్రభుత్వ హెల్త్ స్కీమ్(సి జి హెచ్ ఎస్) వెల్ నెస్ సెంటర్ ఏర్పాటుచేయాలి

## కేంద్ర ప్రభుత్వ పెన్సనర్ ల సంఘం వినతి



**కాకినాడ. పెన్ పవర్ సెప్టెంబర్ 27 :** స్థానిక విద్యుత్ నగర్ లో గల కాకినాడ పార్లమెంటు సభ్యులు శ్రీమాన్ తంగెళ్లాఉదయ్ శ్రీనివాస్ కార్యాలయంలో ఎం.పికి కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ ల సంఘం కాకినాడ లో కేంద్ర ప్రభుత్వ హెల్త్ స్కీమ్(సి జి హెచ్ ఎస్) లబ్ధిదారులకు వెల్ నెస్ సెంటర్ (ఆరోగ్య కేంద్రం) ఏర్పాటు చెయ్యాలని వినతి పత్రం సమర్పించారు సంఘ అధ్యక్షుడు కె.వి.రంగయ్య ,కార్యదర్శి సాయిరాం, మరియు చీఫ్ అడ్వైజర్ ఆర్.రవిశంకర్ పట్నాయక్ లు కలసి విజ్ఞప్తి లేఖను అందజేసి కాకినాడ లో వెల్ నెస్ సెంటర్ నీ ఏర్పాటుచేయవలసిన ఆవశ్యకతను వివరించారు.గౌరవ పార్లమెంటు సభ్యులు ఉదయ్ సానుకూలంగా స్పందించి వెంటనే తగు సూచనలిచ్చి కేంద్రప్రభుత్వం మరియు సంబంధిత శాఖల తో సంప్రదించి కాకినాడలో ఒక మంచివెల్ నెస్ హాస్పిటల్ ను శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేయు ప్రయత్నాలు చేస్తామని అన్నారు. పెన్షనర్స్ పారడైస్ గా పిలువబడే కాకినాడలో ఈ సెంటర్ స్థాపించవల్సిన ఆవశ్యకత ఎంతో వుందన్నారు.శీఘ్రగతిన తగు చర్యలు చేపడతాం అన్నారు.ఏం.పి.ఉదయ్ సానుకూల స్పందనకు పెన్స నర్స్ సంఘ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.పైండా చలమయ్య శ్రీనివాస కళ్యాణం మండపంలో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళ హ్యాండ్లూమ్స్ అండ్ క్రాఫ్ట్ ప్రదర్శనను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా అక్కడ ఉన్న దుకాణ సముదాయాలన్నీ పరిశీలించారు. ఈ సందర్భంగా వనమాడి మాట్లాడుతూ చేనేతలను కొనుగోలు చేసి తద్వారా సంప్రదాయం, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. కాకినాడ పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలంతా ఈ ప్రదర్శనను తిలకించి కొనుగోలు చేసి వాటిని ప్రోత్సహించాలని కొండబాబు సూచించారు.ఈ ప్రదర్శన అక్టోబర్ 13వ తేదీ వరకు ఉంటుందని దీన్ని సద్వినియోగ పరుచుకోవాలని మేనేజర్ ఎ.సింహాద్రి, యాజమాన్యం యాజమాని బి. సురేష్ చెప్పారు.

# బిఓఎం హౌసింగ్ ఫైనాన్స్ శాఖ ప్రారంభం



**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 27:** బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఆధ్వర్యంలోని కాకినాడ రామారావు పేటలో హౌసింగ్ ఫైనాన్స్ శాఖను ప్రారంభించారు. ఈ శాఖను క్రెడై కాకినాడ బ్రాంచ్ అధ్యక్షుడు కె విజయ రామకృష్ణ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాకినాడలో ఇంటి ఇంటి నిర్మాణాలకు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఆధ్వర్యంలో ఈ బ్రాంచ్ రుణాలకు వినియోగించుకోవాలని కోరారు. జోనల్ మేనేజర్ అరుణ్ వైద్యనాథ్ మాట్లాడుతూ తమ బ్యాంకు ప్రారంభించి 90 ఏళ్ళు పూర్తయిందని 91లో అడుగు పెట్టిన సందర్భంగా కాకినాడలో ఇదే తొలి బ్రాంచ్ ప్రారంభమని చెప్పారు. కాకినాడ ప్రజలు ఇంటి రుణాలకు ఉపయోగించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ బి వెంకటేష్, క్రెడై సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భారీ అన్నదానం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 27:**స్థానిక రామారావు పేట గణేష్ యూత్ ఆధ్వర్యంలో భారీ అన్నదానం నిర్వహించారు. మన సంస్కృతి ని సంప్రదాయాన్ని భావి తరాలకు తెలియచేస్తుందని పేరిచర్ల ఫౌండేషన్ చైర్మన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు అన్నారు . 23 సంవత్సరాలు గా గణేష్ యూత్ సభ్యులు గణపతి నవరాత్రులు ఉత్సవాలు ఘనంగా జరిపి భారీ అన్నదానం జరపడం ఆనవాయితీ గా వస్తుందని తెలిపారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా భక్తులు తరలి రావడం శుభ సూచకమని అన్నారు. సహకారం అందిస్తున్న దాతలకు యువత కు కృతజ్ఞతలు తెలిపారు. ధార్మిక కార్యక్రమాల్లో యువత ముందు%శీ%డడం స్ఫూర్తి దాయకం అన్నారు.
ఈ కార్యక్రమంలో గణేష్ యూత్ సభ్యులు రుద్రా వినయ్, తాళ్ల సూరిబాబు, రుద్రా గణేష్ మురళీ, చేపల శివ వేంపల జ్యోతి స్వరూప్, రుద్ర గిరి, అమల కంటి రమేష్ నాయుడు రుద్రా ప్రభాకర్ తాళ్ల ప్రసాద్, పెదకాపు వెంపలి జగన్నాధం, కొల్లేపర రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా తయారీ స్థావరాలపై దాడి చేసిన ఎస్సై షరీఫ్.

## 15లీటర్ల నాటుసారా స్వాధీనం.

## 100 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం.



**దేవీపట్నం,పెన్ పవర్,సెప్టెంబర్27:**మండలంలో అంగులూరు గ్రామంలో నాటుసారా తయారీ స్థావరాలపై ఎస్సై కే.షరీఫ్ దాడులు నిర్వహించారు. ఈ దాడిలో భాగంగా 100 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. 15 లీటర్ల నాటుసారాతో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా నాటుసారా తయారీ రవాణా అమ్మకం చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని,సారా తయారు చేసే వాళ్ళు ఎవరైనా తమ పద్ధతిని మార్చుకోకపోతే పీడీ యాక్ట్ పెట్టి జైలు పంపేందుకు కూడా వెనకాడబోమని తెలియజేశారు.

# మున్సిపల్ కమిషనర్ గా ఏసుబాబు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 27:**పురపాలక సంఘ మున్సిపల్ కమిషనర్ గా ఏసుబాబు నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు కమిషనర్ గా పనిచేసిన మురళీకృష్ణ నూతనంగా కమిషనర్ గా వచ్చిన ఏసు బాబుకు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు కమిషనర్ ఏసుబాబు స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ను కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఇంతవరకు కమిషనర్ గా పనిచేసిన మురళీకృష్ణ కు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ ఆయనను సత్కరించారు.

# పెనుమంట్ర ఏ ఎస్ ఐ గా సత్యనారాయణ



**పెనుమంట్ర,పెన్ పవర్, సెప్టెంబర్ 27:**పెనుమంట్ర ఏ ఎస్ ఐ గా మొనవర్తి సత్యనారాయణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన పెనుమంట్ర పోలీస్ స్టేషన్ లో గత కొంత కాలం నుంచి హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తూ ఏ ఎస్ ఐ గా పదోన్నతి పొంది ఇదే స్టేషను లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆయనను అభినందించారు.

# గూడెం డీఎస్పీగా విశ్వనాధం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 27:**స్థానిక డిఎస్పీగా ధర్మవరపు విశ్వనాథం నియమితులయ్యారు. ఇంతవరకు ఇక్కడ డిఎస్పీగా పని చేసిన మూర్తి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో విశ్వనాథం ఇక్కడికి వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన డిఎస్పి స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాసును కలిశారు.

## పొంగి ప్రవహిస్తున్న కాకుల మామిడి కాలువ



**వై రామవరం, పెన్ పవర్,సెప్టెంబర్ 27 :** గురువారం రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో ఉన్న కాకుల మామిడి కాలువ పొంగి ప్రవహిస్తుందని స్థానికులు తెలిపారు. మండలంలో లోయర్ పార్ట్ లో ఉన్న పలు కొండ కాలువలు గురువారం రాత్రి నుండి శుక్రవారం ఉదయం వరకు కురిసిన భారీ వర్షాలకు పొంగి ప్రవహిస్తున్నాయని స్థానికులు తెలిపారు. అదేవిధంగా పెద్దేరు, కన్నేరు లు కూడా ప్రమాద స్థాయిలో ప్రవహిస్తున్నాయని తెలిపారు. దాలిపాడు పెద్దవులెంపాడు గ్రామాల మధ్యలో ఉన్న కొండ కాలువ బ్రిడ్జి పై నుండి ప్రవహించడంతో రంపచోడవరం నుండి కోట మీదుగా వైరామవరం వెళ్లే ఆర్టీసీ బస్సు అరగంట పైగా నిలిచిపోయిందని స్థానికులు తెలిపారు.

## నల్లా పవన్ కు న్యూ ఢిల్లీ లో యంగ్ ఎంటర్ ప్రెన్యూర్ అవార్డు



**అమలాపురం రూరల్, పెన్ పవర్, సెప్టెంబర్, 27**ఈ నెల 26 వ తేదీ గురువారం రాత్రి న్యూడిల్లీ ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్ నందు దేశవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు ఉన్న సంస్థ రాజనీతికీ పాఠశాల దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వే లో ఆంధ్రప్రదేశ్ కు చెందిన భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు, వ్యాపార దిగ్గజం నల్లా పవన్ కుమార్ కు యంగ్ ఎంటర్ ప్రెన్యూర్ అవార్డు దక్కింది. ఈ అవార్డు ఉత్తర్ ప్రదేశ్ ఎంపీ చందన్ చౌహాన్ మరియు అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ న్యూఢిల్లీ నీతూ శర్మ, రాజనీతికీ పాఠశాల సంస్థ జాతీయ అధ్యక్షులు అజయ్ ఫాండా, సంస్థ కన్వీనర్ ధీరజ్ శర్మ చేతుల మీదుగా నల్లా పవన్ కుమార్ అవార్డు అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఈ అవార్డు అందుకున్నందుకు యువ వ్యాపార దిగ్గజం నల్లా పవన్ కుమార్ కు పలువురు అభినందనలు తెలియజేశారు.

## సుధాకర్ ప్రసాద్ కు ఘన నివాళి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 27:**ఉద్యోగుల హక్కుల కోసం తుది వరకు పోరాడిన వ్యక్తి తోట సుధాకర్ ప్రసాద్ అని పలువురు అన్నారు. సుధాకర్ ప్రసాద్ వర్ధంతి సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లాలో శుక్రవారం ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ మేరకు తాడేపల్లిగూడెం తహశీల్దార్ కార్యాలయంలో ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్. శివ శంకర్, తహసిల్దార్ సునీల్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

## భీమవరం మున్సిపల్ కమిషనర్ గా చోడగం నియామకం



**పెనుమంట్ర,పెన్ పవర్, సెప్టెంబర్ 27:** భీమవరం పురపాలక సంఘం అసిస్టెంట్ కమీషనర్ గా చోడగం వెంకటేశ్వరరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘంలో పారదర్శకమైన పాలన కోసం, పట్టణంలో త్రాగునీరు, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. పురపాలక సిబ్బంది భీమవరం పట్టణ ప్రజల కోసం అంకితభావంతో విధులు నిర్వహించాలన్నారు.

## 30న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**పెద్దాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 27 :** పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈనెల 30వ తేదీన నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసీ మంగతాయారు అధ్యక్షతన స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరుగనున్న ఈ సమావేశానికి వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, కౌన్సిలర్లు హాజరవుతారని ఆమె తెలిపారు.

# కోకనాడ చాంబర్ చైర్మన్ గా బాబు ఎన్నిక

**కాకినాడ. పెన్ పవర్ సెప్టెంబర్ 27:** 156 ఏళ్ల చరిత్ర కలిగిన ది కోకనాడ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా వివి రాఘవులు (బాబు) ఎన్నికయ్యారు. గురువారం రాత్రి పోర్టు రోడ్డులో ఉన్న కోకనాడ చాంబర్ కార్యాలయంలో 2024-25 సంవత్సరానికి సంబంధించి కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలో బాబు ఐదవ సారి తిరిగి చైర్మన్ గా ఎన్నికవ్వగ మిగిలిన 8 మంది సభ్యులను ఎన్నుకున్నారు. బాబు చైర్మన్గా సభ్యులుగా ఏకే విశ్వనాథం, ఏవీ రంగారావు, గాదం మహేష్, పివి రావు, దంటు భాస్కర్, ఎమ్మెస్ కుమార్, శ్రీరాం భగవతి, సి నరసింహారావులు ఎన్నికయ్యారు. అంతకుముందు 2023- 24 వార్షిక సంవత్సరానికి సంబంధించి జమ, ఖర్చులు ఆడిట్ వివరాలు సమావేశం దృష్టికి తీసుకురాగా వాటిని ఆమోదించారు. అలాగే కాకినాడ పోర్టులో జరిగే ఎగుమతి దిగుమతుల గురించి సభ్యులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ బాబు మాట్లాడుతూ కాకినాడ పోర్టు సుదీర్ఘమైన చరిత్ర కలిగినదని ఆ ప్రతిష్టను కాపాడేందుకు తన వంతు కృషి చేస్తానని బాబు చెప్పారు. అనంతరం బాబును పుష్పగుచ్చాలిచ్చి పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో చాంబర్ కార్యదర్శి మంగయ్య పంతులు పరసా సిబ్బంది కేఎస్ఆర్ ఫణి, వీ ప్రసాద్, సిహెచ్ సుబ్బారావు, బి విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక అభివృద్ధిని పెంచడంలో పర్యటక రంగం ముఖ్యపాత్ర పోషిస్తుంది



### జిల్లా పర్యాటక శాఖ,సాంస్కృతిక శాఖ అధికారి పసుపులేటి పోశయ్య

**కాకినాడ. పెన్ పవర్ సెప్టెంబర్ 27 :**ఆర్థిక అభివృద్ధిని పెంచడంలో పర్యటక రంగం ముఖ్యపాత్ర పోషిస్తుందని, పర్యటక రంగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ప్రతి ఏడాది సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం నిర్వహించుకుంటున్నామని జిల్లా పర్యాటక శాఖ,సాంస్కృతిక శాఖ అధికారి పసుపులేటి పోశయ్య అన్నారు.ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం కాకినాడ లక్ష్మీనారాయణ నగర్ లోని శ్రీ చైతన్య స్కూల్ లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వివిధ అంశాల పై పోటీలు నిర్వహించి విజేతలైన బాల బాలికలకు మెమొంటోలు, ప్రసంశాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పర్యాటక అధికారి పోసయ్య మాట్లాడుతూ ఆర్థిక అభివృద్ధిని పెంచడంలో పర్యటక రంగం ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఎన్నో పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని వాటి చరిత్ర, విశిష్టతలను తెలుసుకోవాలన్నారు.ఈ సందర్భంగా పర్యాటక రంగం యొక్క ఆవశ్యకత ఇతర ఉపయోగాలను జిల్లా పర్యాటక అధికారి పోసయ్య విద్యార్థులకు వివరించారు.ప్రతీ విద్యార్థి తల్లితండ్రులతో పర్యాటక ప్రదేశాలను సందర్శించడమే కాకుండా వాటిని పరిరక్షించవలసిన బాధ్యత ఉందని.శ్రీ చైతన్య స్కూల్స్ రీజనల్ ఇంచార్జ్ పి.గోపినాద్, పాఠశాల ప్రిన్సిపాల్ మున్వర్ సుల్తానా పేర్కొన్నారు.కార్యక్రమంలో వయోజన విద్యా శాఖ నోడల్ అధికారి ఎ. వెంకటరావు రెడ్డి, సహాయ ప్రాజెక్ట్ అధికారి వి.త్రిమూర్తులు (పర్యాటకం), గణాంక సహాయకులు వి.సునీల్ ఆనంద్ బాబు, హౌసింగ్ అసిస్టెంట్ మేనేజర్ పి.రాజేష్, అకడమిక్ డీన్ పి.నవీన్, శ్రీ చైతన్య పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెత్త సేకరణ సక్రమంగా నిర్వహించకుంటే చర్యలు



### -కమిషనర్ భావన

**కాకినాడ. పెన్ పవర్ సెప్టెంబర్ 27 :**కాకినాడ నగరంలో ఇంటింటా చెత్త సేకరణ సక్రమంగా నిర్వహించాలని నగరపాలక కమిషనర్ భావన పారిశుధ్య నిర్వహణ అధికారులకు సిబ్బందికి సూచించారు.అలాగే నగర ప్రజలు కూడా తడి, పొడి చెత్తలను వేరువేరుగా అందజేసి కాకినాడ నగరం స్వచ్ఛంగా ఉండేందుకు సహకరించాలని ఆమె కోరారు. శుక్రవారం ఉదయం కాకినాడ నగరంలో 42వ డివిజన్ రవిచంద్ర హాస్పిటల్ పరిసర ప్రాంతంలో, 41వ డివిజన్లోని గాంధీనగర్ చాగంటి వారి వీధిలో పారిశుధ్య నిర్వహణ పనులను కమిషనర్ తనిఖీ చేశారు. ఇంటింటికి చెత్త సేకరణ ఎలా జరుగుతుందన్నది పరిశీలించారు. చెత్త సేకరణ సక్రమంగా నిర్వహించాలని ఈ సందర్భంగా సిబ్బందికి సూచించారు. లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. స్థానికులతోనూ కమిషనర్ మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య నిర్వహణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్ రాంబాబు,పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# మెప్మా అర్బన్ మార్కెట్ ప్రదర్శన ఏర్పాటు



**కాకినాడ. పెన్ పవర్ సెప్టెంబర్ 27 :**మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన, మరియు అమ్మకాలకు సంబంధించిన మెప్మా అర్బన్ మార్కెట్ను కాకినాడ నగరంలో శుక్రవారం ఉదయం ప్రారంభించారు. కాకినాడ నగరంలోని రిజర్వ్ పోలీసు లైన్ సమీపంలోని ఉన్న ఓల్డ్ మీ సేవా కేంద్రంలో ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు. నగరంలోని పలు మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన పలు ఉత్పత్తులను ప్రదర్శనగా ఉంచారు. ఈ ప్రదర్శనను మెప్మా పీడీ ప్రియంవద ప్రారంభించారు. కాకినాడ నగర పాలక సంస్థ, మెప్మా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ టీపీఆర్వో శైలజ, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ డి.వెంకట్రాజు, సూపరింటెండెంట్ సతీష్, సీఓలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ ప్రదర్శనలో పలు ఉత్పత్తులను ఉంచారు. నగర ప్రజలు ఈ అర్బన్ మార్కెట్ను సందర్శించి మహిళా స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించాలని నిర్వాహకులు కోరారు.

## జడ్పీ సీఇఓగా లక్ష్మణరావు బాధ్యతలు స్వీకరణ



**కాకినాడ. పెన్ పవర్ సెప్టెంబర్ 27:** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ (సిఇఓ)గా వివివిఎస్ లక్ష్మణ రావు బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం కాకినాడ నగరంలో ఉన్న జిల్లా పరిషత్ కార్యాలయంలోని తన చాంబర్ కు చేరుకుని బాధ్యతలు తీసుకున్నారు. ఆయనకు ఇంచార్జ్ జిల్లా పరిషత్ సీఇఓ పాఠంశెట్టి నారాయణరావు బాధ్యతలు అప్పగించారు. లక్ష్మణరావు డ్వామా విభాగంలోని గరివిడి క్లస్టర్లో ఏపీడిగా పనిచేస్తూ పదోన్నతిపై సిఇఓగా వచ్చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్లో ఉన్న వివిధ విభాగాల అధిపతులతోనూ ప్రజా ప్రతినిధులతో జిల్లాపై సమగ్ర విశ్లేషణ సేకరించి ప్రజా ప్రతినిధులతో కలిసి జిల్లా పరిషత్ అభివృద్ధికి కృషి చేస్తానని సిఇఓ లక్ష్మణరావు తెలిపారు.ఈ సందర్భంగా సిఇఓ లక్ష్మణరావును జిల్లా పరిషత్ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలిచ్చి స్వాగతించారు. అనంతరం సిఇఓ లక్ష్మణరావు జిల్లా కలెక్టర్ ను కలిసేందుకు బయలుదేరారు.

## నగరాన్ని అందంగా తీర్చిదిద్దుతూ స్వచ్ఛతా హీ సేవా



**కాకినాడ. పెన్ పవర్ సెప్టెంబర్ 27 :**స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు కాకినాడ నగరంలో పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. ఈనెల 17వ తేదీ నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమాలు అక్టోబర్ రెండో తేదీన ముగియనున్నాయి. దీనిలో భాగంగా సంపూర్ణ స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా సుందరీకరణ పనులు చేపడుతున్నారు. జగన్నాథపురంలోని ఎన్టీఆర్ బ్రిడ్జిని అందంగా రంగులతో ఇలా తీర్చిదిద్దుతున్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ ఆలయం వద్ద పందిరిరాట మహోత్సవం.



**ఏలేశ్వరం, పెన్ పవర్, సెప్టెంబర్ 27:**పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ ఆలయం వద్ద శుక్రవారం పందిరి రాట మహోత్సవంలో శుక్రవారం నిర్వహించారు. కాకినాడ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు ఉమ్మిడి వెంకట్రావు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మిడి వెంకటరావు మాట్లాడుతూ రానున్న శరన్నవరాత్రుల సందర్భంగా ముందుగా పందిరి రాట వేయడం ఆనవాయితీగా వస్తుందని,ఈ పందిరి రాట మహోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గుత్తుల భ్రమరాంబిక, అర్చకులు, పసుపులేటి శీను, ప్రగళ్లపాటి కామేష్ తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్,కార్యాలయం వద్ద నిరసన





**వి.ఆర్.పురం పెన్.పవర్.సెప్టెంబర్.27**మండలంలోని వడ్డిగూడెం గ్రామప్రజలకు,ప్రభుత్వం ద్వారావచ్చే వరద పరిహారంలో అవకతవకలు జరిగాయని,గ్రామస్థులు శుక్రవారం తహసీల్దార్,కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఇటీవల వచ్చిన గోదావరి వరదలు కారణంగా ప్రతి సంవత్సరం సర్వం కోల్పోతున్న వరద గృహల బాధితులకు,పదివేల రూపాయలు ఇచ్చే సహాయంలో అవకతవకలు జరిగాయని,స్థానిక వి.ఆర్.ఓ.ద్వారా తమకు అన్యాయం జరిగిందని,వరద సమస్య పై విచారణ జరిపించాలని,ఆవేదన ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం మండల తహసీల్దార్,ఎస్,సుబ్బారావుకు వినతిపత్రాన్ని, అందజేయడం జగిగింది.వరద బాధితులకు వచ్చే పరిహారం పై తగు చర్యలు తీసుకుంటామని,వరదబాధితులకు,తహసీల్దార్,భరోసా ఇచ్చారు.ఈకార్యక్రమంలో లోళ్ళ ప్రసాద్, కర్నాటి రాంబాబు,(యేసు)ముత్యాల శ్రీరామ మూర్తి, పొద్దూల శంకర్ రావు,పొద్దూల నరసింహరావు,బాగుల అంజనరావు,నాళ్లరపు రాజు,ముత్యాల శివకుమార్, దాసుకొండ రాజు,రామగిరి రమణయ్య,ముత్యాల సురేష్, పిడుగు నాగేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

# డ్వామా పిడి అప్పారావు పదవీ బాధ్యతలు స్వీకరణ

## ఏపీడీలు, సిబ్బంది శుభాకాంక్షలు



**పోడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ -27:**పశ్చిమగోదావరి జిల్లా గ్రామీణ నీటి యాజమాన్య సంస్థ పథకం సంచాలకులు(పీడీ)గా డాక్టర్ కె సిహెచ్ అప్పారావు శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు డ్వామా పీడీ గా పనిచేసిన ఏం.ప్రభాకర్ రావు తాడేపల్లిగూడెం డివిజన్ డెవలప్మెంట్ ఆఫీసర్ గా బదిలీపై వెళ్ళినారు. డాక్టర్ కె సిహెచ్ అప్పారావు ఇంతవరకు నరసాపురం డివిజన్ డెవలప్మెంట్ అధికారి, జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారిగా పనిచేస్తూ బదిలీపై వచ్చారు. ఈ రోజున పశ్చిమ గోదావరి జిల్లా పథక సంచాలకులుగా కలెక్టరేట్ లోని డ్వామా కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు.పదవి బాధ్యతలు చేపట్టను సందర్భంగా సిబ్బంది, ఏపీడిలు, ఏ పీ ఓ లు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్ లు అభినందనలు తెలిపారు.

# మావోయిస్టులకు వ్యతిరేకంగా ర్యాలీ





**అమాయాక గిరిజనులపై మావోయిస్టుల దురాగతం**

**ఇకనైనా ఆపండి**

**మన్యం అభివృద్ధి కావాలంటే పోలీసు అవుట్ పోస్టులు**

**ఇంకా రావాలి**

**చింతూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 27:**ఏడుగురాళ్ల సంత లో గిరిజనులు మావోయిస్టులకు వ్యతిరేక ర్యాలీ నిర్వహించాలి. ఈ సందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ, మావోయిస్టుల వారోత్సవాల పేరుతో ప్రతి నెల వారం రోజులకు పైగా బంద్ లు నిర్వహిస్తూ ప్రజలకు ఆటంకం కలిగిస్తున్నారని, గిరిజన హంతకులు మావోయిస్టులనీ, గిరిజన ద్రోహులను కఠినంగా శిక్షించాలి అని, అభివృద్ధి కి మావోయిస్టుల అడ్డంకులుగా మారుతున్నారని నినాదాలు చేశారు. గిరిజనులను బెదిరించి మావోయిస్టులు వారి పనులకు వాడుకుంటూ గిరిజనలమైన మమ్మల్ని చంపడం అపరా అని గిరిజనుల ప్రాణాలు మీకు లెక్కలేదా అని అన్నారు. మీకు దాహంగా ఉంటే నీళ్లు తాగండి మా అడవి బిడ్డల నెత్తురు కాదని, గిరిజనుల అభివృద్ధి కోసమే మా పోరాటం అని, మేము ప్రయాణించే బస్సులను తగల బెడుతున్నారు. మేము నడిచేందుకు రోడ్లు వేస్తున్న యంత్రాలను కాల్చేస్తున్నారు అని అన్నారు. అమాయాక గిరిజనులపై మావోయిస్టుల దురాగతం ఇకనైనా ఆపండి అంటూ, మా మధ్యే ఉంటూ, మా మెతుకులే తింటూ, మమ్మల్నే చంపటమా మీ ఉద్యమం ముఖ్య ఉద్దేశం, మాకొద్దు మీ వారోత్సవాలు అంటూ అభివృద్ధి ని అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఆదివాసీలు. మన్యం అభివృద్ధి కావాలంటే పోలీసు అవుట్ పోస్టులు ఇంకా రావాలి అని గిరిజనలమైనా మా బతుకులలో వెలుగులు నిండాలని కి అని ఏడుగురాళ్ళ పల్లి వారంతపు సంతలో ర్యాలీ నిర్వహించారు.

# కూటమి ప్రభుత్వంలో అభివృద్ధికి రెక్కలు






**కాజులూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 27:** మండల పరిధిలోని తనుమళ్ళ గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి అధ్యక్షురాలుగా గ్రామ సర్పంచ్ పోతుల భవాని వ్యవహరించారు.శుక్రవారం కార్యక్రమాన్ని ఎంపీడీవో నాగేశ్వర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ భవానీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షోభంలో కూడా సంక్షేమ పథకాలు అమలు చేయడం విశేషమన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధికి రెక్కలు వచ్చాయని ఆమె వివరించారు. గత వైసీపీ ప్రభుత్వంలో గాడి తప్పిన పాలనను, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చక్కదిద్దేందుకు చర్యలు చేపట్టారని ఆమె వివరించారు. కూటమి ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా తను మల్ల గ్రామంలో ఇదీ మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం అర్షనీయమన్నారు. అనంతరం ఎంపీడీవో నాగేశ్వర శర్మ మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఓటమి ప్రభుత్వంలో రైతాంగానికి పెద్దపీట వేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. జనసేన నాయకులు దేగల సతీష్ మాట్లాడుతూ ఇటీవల భారీ వర్షాలు వరదలకు విజయవాడ వాసులు సర్వం కోల్పోయారని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో రైతులు కోలుకోలేని దెబ్బతిన్నారన్నారు. అలాంటి ఆపత్కాల సమయంలో నేనున్నానంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరద బాధితులకు అండగా నిలిచారన్నారు. అంతేకాక సరవేగంగా నష్టం అంచనా వేయించి కేంద్రానికి నివేదిక పంపించారని సతీష్ గుర్తు చేశారు. 15 రోజుల్లోనే వరద బాధితులకు పరిహారం చెల్లించి, వారంతా వరదలు వచ్చిన విషయాన్ని మర్చిపోయేలా చేసిన ఘనత చంద్రబాబు, పవన్ కళ్యాణ్ దేని ఆయన వివరించారు. అలాగే నష్టపోయిన కుటుంబాలకు 25 వేల రూపాయల చొప్పున పరిహారం అందించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వం ముద్రించిన స్వర్ణాంధ్ర పోస్టర్ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శర్మ, భూల అప్పారావు, పలివెల రాజు, పేపకాయల బాబ్జి, రెడ్డి శేషారావు, పోతుల భీమరాజు, పోతురాజు భీమారావు, ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలి

## -సిఐటియు



**కూనవరం,పెన్ పవర్, సెప్టెంబర్ 27.**మండలంలోని వాలంటీర్స్ సిఐటియు ఆధ్వర్యంలో కోతులుగుట్ట నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు గౌరవ అధ్యక్షులు కొమరం పెంటయ్య మాట్లాడుతూ వాలంటీర్స్ ప్రభుత్యం ఉద్యోగాల భద్రత కల్పించాలని,పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని,రాజీనామా చేసిన వారిని విధులలోకి తీసుకోవాలని,వాలంటీర్స్ పెంచిన వేతనంతో కూడిన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం వాలంటీర్స్ మా సమస్యలను పరిష్కరించాలంటూ ఎంపీడీవో కార్యాలయం నందు జూనియర్ అసిస్టెంట్ కె శ్రీనివాస్ కు వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో చిచ్చడి మహేష్, సొందె పద్మ, మడకం రవి వాలంటీర్స్ పాల్గొన్నారు.

## క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



**పెద్దాపురం / సామర్లకోట, పెన్ పవర్, సెప్టెంబర్ 27 :** పెద్దాపురం నియోజకవర్గ స్థాయిలో ఇటీవల నిర్వహించిన క్రీడా పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరచినట్లు సామర్లకోట పట్టణంలోని అయోధ్యరామపురం మున్సిపల్ ఉన్నత పాఠశాల హెచ్ఎం తోటకూర సాయిరామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ఈ పోటీల్లో తమ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులు జిల్లాస్థాయి, ఒక విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. అండర్ - 14 ఖోఖో బాలికల విభాగంలో పి. జ్యోత్స్న, దుర్గాసాయి, జి. లక్ష్మి వర్షిణి, పి. దుర్గా సృజన, కె. యశ్వంత్ రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ సభ్యులు, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు తాళ్లూరి వైకుంఠం, కోచ్ రవి, ఉపాధ్యాయులు, తదితరులు అభినందించారు.

## మరిడమ్మ సన్నిధిలో

## వైభవంగా స్వర్ణ పుష్పార్చన



**పెద్దాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 27 :** పెద్దాపురం పట్టణంలో కొలువై ఉన్న మరిడమ్మ దేవస్థానంలో శుక్రవారం అమ్మవారికి స్వర్ణ, రజత పుష్పాలతో ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువజామున నిత్య కైంకార్యాలు నిర్వహించిన అనంతరం ఉత్సవమూర్తులను మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ గర్భగుడి నుంచి ఆస్థాన మండపానికి తీసుకొచ్చారు. మండపంలోని ప్రత్యేక వేదికపై అమ్మవారిని అధిష్టింపచేసి వేదపండితుల పవిత్ర మంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి, ఆలయ సిబ్బంది, వేద పండితులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బేటి- బచావో- బేటి

## బడావో పై అవగాహన



**పెనుమంట్ర, పెన్ పవర్,సెప్టెంబర్ 27:**మండలంలోని మార్టేరు పూర్ణోదయ కళాశాల నందు విద్యార్థినులకు బేటి- బచావో- బేటి బడావో పై అవగాహన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమములో ఈ క్రింది అంశాలపై ఆరోగ్య విద్య బోధన చేసి ఉన్నారు. ఈ సందర్భంగా బేటి బచావో -బేటి బడావో, కిశోర బాలికల ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, రక్తహీనత వల్ల కలిగే నష్టాలు, పౌష్టిక ఆహారంపై విద్యాబోధనగురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎగ్జిక్యూటివ్ పి బి రామారావు, ఎంపీహెచ్ఏఎం డి రామకృష్ణ , కే అలేఖ్య, కళాశాల ప్రిన్సిపాల్ జేపీ సత్యనారాయణ, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## పెనుమంట్ర ఏఎస్ఐ గా సత్యనారాయణ నియామకం

**పెనుమంట్ర, పెన్ పవర్,సెప్టెంబర్-26 :**పెనుమంట్ర ఏ ఎస్ ఐ గా మొనవర్తి సత్యనారాయణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన పెనుమంట్ర పోలీస్ స్టేషన్ లో గత కొంత కాలం నుంచి హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తూ ఏ ఎస్ ఐ గా పదోన్నతి పొంది ఇదే స్టేషను లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆయనను అభినందించారు.

## ఇంటి నిర్మాణ సామాగ్రి వితరణ




**చింతూరు, పెన్ పవర్ సెప్టెంబర్ 27:**చట్టి గ్రామానికి చెందిన తుర్రం సీతమ్మ అనే గిరిజన మహిళ ఇల్లు భారీ వర్షాలకు నేలకూలడంతో నిరాశ్రరాలైంది. గ్రామస్తులు సీతమ్మ ఇంటి నిర్మాణానికి గాను సహాయం చేయవలసినదిగా ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ ను సంప్రదించగా నిర్మాణానికి కావలసిన పది ఇనుప పైపులు 10 సిమెంట్ రేకులను తన ట్రస్ట్ జీకే సిటీ ద్వారా సీతమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తుర్రం ముత్తయ్య జెకె సీటి ట్రస్ట్ సభ్యులు ఎస్కే రియాజ్, అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల చదువులకు పునాదులు అంగన్వాడీ కేంద్రాలు - బంజారా బజరంగీ భేరి



**టీ నర్సాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 27 :**బంజారా బజరంగీ భేరి ఆధ్వర్యంలో రేచర్ల గ్రామ అంగన్వాడీ సెంటర్ నందు విద్యార్థులకు పలకలను పంచి పెట్టారు. ఈ సందర్భంగా చింతలపూడి మండల సంఘ నాయకులు భూక్యా శివ నాయక్ మాట్లాడుతూ అమ్మ ఒడి నుండి చదువుల బడికి వెళ్లే పసి పిల్లలకు ఆటలు,పాటల ద్వారా పునాదులు వేసి విద్యాభ్యాసంకు బీజాలు అంగన్వాడీలోనే పడతాయని అన్నారు. గ్రామ కమిటీ కోశాధికారి కునుసోత్ వెంకన్న బాబు నాయక్ మాట్లాడుతూ బడి అంటే భయం పోయి చదువుల పట్ల ఇష్టం కలిగేలా అంగన్వాడీ కేంద్రాలు పిల్లలను విద్యా మార్గంలో ప్రయాణించేలా చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్, హెల్పర్ మరియు సంఘ నాయకులు లకావత్ శివ నాయక్, జరభల చలం నాయక్, భూక్యా రమేష్ నాయక్, లకావత్ రామచంద్రరావు మొదలగువారు పాలుగొన్నారు.

### సబ్ ఇన్స్పెక్టర్లుగా బాధ్యతలు

### చింతూరు మోతుగూడెం పోలీస్ స్టేషన్లో





**చింతూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 27:** డివిజన్ కేంద్రంలో ఉన్నటువంటి రెండు పోలీస్ స్టేషన్స్ కి కొత్తగా సబ్ ఇన్స్పెక్టర్లుగా బాధ్యత స్వీకరించారు. చింతూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు చేపట్టిన పి, రమేష్,మోతుగూడెం ఎస్సైగా కే శివ నారాయణ బాధ్యతలు చేపట్టారు. గతంలో పాడేరులో ఎస్సైగా పనిచేస్తున్న శివ నారాయణ బదిలీపై మోతుగూడెం వచ్చారు.

## పాలకొల్లు రూరల్ ఎస్సైగా సురేంద్ర కుమార్

### బాధ్యతలు చేపట్టిన ఎస్సై కు సిబ్బంది శుభాకాంక్షలు



**పోడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ -27:** నరసాపురం డివిజన్ పాలకొల్లు సర్కిల్ పరిధిలోని పాలకొల్లు రూరల్ ఎస్సైగా బి. సురేంద్ర కుమార్ పదవి బాధ్యతలు శుక్రవారం చేపట్టారు. గతంలో ఈయన పోడూరు ఎస్సైగా పనిచేశారు. బదిలీపై పెనుమంట్ర ఎస్సైగా తదుపరి పాలకొల్లు రూరల్ ఎస్సైగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన ఆయన మాట్లాడుతూ పాలకొల్లు రూరల్ పరిధిలోని ప్రజలకు న్యాయపరమైన ఏ ఫిర్యాదు తమ దృష్టికి వచ్చినా త్వరితగతిన పరిష్కరిస్తానని తెలిపారు. ఎవరైనా చట్ట వ్యతిరేక, అ సాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తానని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సత్వర సేవలందిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. స్టేషన్ పరిధిలోని తోటి పోలీస్ సిబ్బంది పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## పోడూరు ఎస్సైగా సుధాకర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



**పోడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ -27:**నరసాపురం సబ్ డివిజన్, పాలకొల్లు సర్కిల్ పరిధిలోని పోడూరు ఎస్సైగా కె. సుధాకర్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా పనిచేసిన డి రామ్ కుమార్ బదిలీపై వెళ్లాంతో ఆ స్థానంలోకి సుధాకర్ రెడ్డి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పోడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల నుంచి ఏ ఫిర్యాదు అందిన సత్వరం పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని అన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పనిచేస్తానని ఈ సందర్భంగా ఎస్ఐ సుధాకర్ రెడ్డి తెలిపారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# మార్టేరు-పాలకొల్లు రహదారిని పట్టించుకోండి..!






**పెనుమంట్ర, పెన్ పవర్, సెప్టెంబర్ 27:** మండలంలోని మారుటేరు-పాలకొల్లు రహదారిని కాస్త పట్టించుకుని కనీసం మరమ్మతులైన చేపట్టాలని మండలంలోని మారుటేరు గ్రామానికి చెందిన రామకృష్ణ సేవా సమితి సభ్యులు, రిటైర్డ్ ఉద్యోగి చిర్లా సూర్యనారాయణ రెడ్డి అధికారులను, ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మార్టేరు కూ దలి నుండి శివరావుపేట శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి గుడి వరకు అడుగు అడుగున గోతులు ఏర్పాడి ప్రమాదకరంగా మారాయన్నారు. ఈ రహదారిని గత ప్రభుత్వం కూడా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దారి మొత్తం గోతులు వల్ల తరుచు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. దయుంచి అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రహదారి నిర్మాణం మాట ఎలా ఉన్నా, కనీసం గోతులైన పూడ్చి పుణ్యం కట్టుకోవాలని చిర్ల కోరుతున్నారు.

# వైసీపీ హయాంలో భ్రష్టు పట్టిన తిరుమల పవిత్రత

### మత పరమైన గొడవలు సృష్టించేందుకు తోట ప్రయత్నం

### తోట విధానాన్ని ఖండిస్తున్నాం

### ఎమ్మెల్యే వేగుళ్ల




**మండపేట. పెన్ పవర్. సెప్టెంబర్ 27 :**మండపేట: వైసీపీ పాలనలో తిరుమల తిరుపతి పవిత్రతను భ్రష్టు పట్టించారని శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు విమర్శించారు. మండపేట టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన అనంతరం వైసీపీ ఐదేళ్ళ పాలనలో చేసిన అనేక అవకతవకలను బయటపెట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగానే తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి మహా ప్రసాదమైన లడ్డూలో కూడా వైసీపీ ప్రభుత్వ హయాంలో కల్తీ నెయ్యి ఉపయోగించి తిరుమల పవిత్రతను అపవిత్రం చేశారన్నారు. దీనిపై హిందువుల మనోభావాలు దెబ్బతినకుండా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారన్నారు. కాని జగన్, వైసీపీ నాయకులు చేసిన తప్పుకు కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామికి క్షమాపణలు చెప్పుకోవటం మానేసి ఏ మాత్రం సిగ్గు లేకుండా చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు ఎదురుదాడి చేస్తున్నారని మండిపడ్డారు. అందులో భాగంగానే మతపరమైన గొడవలు సృష్టించే ఉద్దేశ్యంతో ఈ నెల 28న మండపేట పట్టణంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేయడానికి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు సిద్దమయ్యారని, ఈ విధానాన్ని పూర్తిగా ఖండిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. దీన్ని అడ్డుకునే తీరతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఈ నెల 28వ తేదీన ఉదయం 9 గంటల 30 నిమిషాలకు మండపేట నియోజకవర్గ జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ మండపేట టీడీపీ కార్యాలయానికి భారీగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

# తలనొప్పిని తేలిగ్గా తీసుకోవద్దు!



బ్రెయిన్ ట్యూమర్...
తలనొప్పే కదా అనుకుంటే దాని వెనుక ప్రమాదం ఉండొచ్చు. మందులు వాడినా తలనొప్పి తగ్గదు. కాని పెరుగుతూ ఉంటుంది. రెండు వారాల వరకు అలాగే ఉందంటే మెదడులో ఏ కణితో ఉందేమో అని అనుమానించాలంటున్నారు వైద్యులు. మెదడులో ఏర్పడిన కణితివల్ల ఇంట్రా క్రేనియల్ ప్రెషర్ పెరిగి, ఆయా నరాలపై ప్రభావం పడుతుంది. అందుకే తలనొప్పితో పాటు వాంతులు, చూపు మసకబారడం, ఫిట్స్ లాంటివి వస్తాయి. వీటిని ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దు.
మెదడులో ఏర్పడే కణితులు క్యాన్సర్ వల్లనే కాదు.., క్యాన్సర్ కాని కణుతులు కూడా ఏర్పడవచ్చు. వీటిని బినైన్ ట్యూమర్లు అంటారు. మెనింజోమాస్, ష్వానోమాస్, పిట్యుటరీ ట్యూమర్లు సాధారణంగా బినైన్ కణితులే ఉంటాయి. గ్లయోమాస్, మెడ్యులో బ్లాస్టోమాస్, లింఫోమాస్ లాంటివి క్యాన్సర్ కణుతులు. ట్యూమర్ ఏర్పడిన భాగాన్ని బట్టి క్యాన్సర్ల పేర్లు ఉంటాయి. న్యూరోఎపిథీలియల్ కణజాలాల నుంచి పుట్టేవి సాధారణంగా గ్లయల్ ట్యూమర్లు అయి ఉంటాయి. వీటిలో ఆస్టియోసైటోమాస్, ఆలిగోడెంట్రో గ్లయోమాస్, ఎపెన్డైమోమాస్ ప్రధానమైనవి. ష్వానోమాస్, న్యూరోఫైబ్రోమాస్ కణుతులు క్రేనియల్ లేదా స్పైనల్ నరాల నుంచి పుడుతాయి. మెదడు పొరలనుంచి పుట్టేవి మెనింజోమాస్. పిట్యుటరీ గ్రంథిలో రెండు రకాల కణుతులు ఏర్పడుతాయి. కొన్ని గ్రంథి పనితీరును దెబ్బతీస్తాయి. కొన్ని నాన్ ఫంక్షనల్ భాగాల్లో ఏర్పడుతాయి. ఫంక్షనల్ ట్యూమర్లు – ప్రొలాక్టినోమాస్, గ్రోత్ హార్మోన్ సెక్రిటింగ్ ట్యూమర్లు. కాగా నాన్ ఫంక్షనల్ ట్యూమర్లను అడినోమాస్ అంటారు. ఇవి గాకుండా లింఫోమాస్, జెర్మ్ సెల్ ట్యూమర్లు, మెటాస్టాటిక్ ట్యూమర్లు కూడా మెదడులో ఏర్పడుతుంటాయి.



లక్షణాలు...
మెదడు పై భాగం (సుప్రా టెంటోరియల్ విభాగం – సెరిబ్రమ్)లో అంటే ఫ్రంటల్ లోబ్లో కణితి ఏర్పడినప్పుడు జ్ఞాపక శక్తి తగ్గిపోతుంది. ప్రవర్తనలో మార్పులు, మూత్ర విసర్జనలో సమస్యలు, కాళ్లూచేతులు బలహీనం అవుతాయి. మాటపై కూడా ప్రభావం పడుతుంది.
పెరిటల్ లోబ్లో కణితి ఉంటే స్పర్శ దెబ్బతింటుంది. చేతితో ఏదైనా పట్టుకున్నా స్పర్శ తెలియదు. టెంపోరల్ లోబ్లో కణితి ఉంటే వినికిడి, వాసనలకు సంబంధించిన సమస్యలు వస్తాయి. ఏ శబ్దమూ లేకపోయినా ఏదో వినిపిస్తుంది. ఏమీ లేకపోయినా వాసన వస్తుంది.
ఆక్సిపీటల్ లోబ్లో కణితి ఉంటే దృష్టి క్షేత్రంలో లోపాలు వస్తాయి. ఎదురుగా ఉన్నది మొత్తం కనిపించదు. మెదడు కింది భాగంలో (ఇంట్రా టెంటోరియల్ విభాగం – బ్రెయిన్ స్టెమ్, సెరిబెల్లమ్, క్రేనియల్ నరాలు) కణితి ఏర్పడినప్పుడు నడకలో సమస్య అంటే సరిగ్గా నడవలేరు. తూలుతూ ఉంటారు. మింగడం, మాటలో సమస్య ఉంటుంది. కంట్రోల్ లేకుండా కళ్లు పైకీ కిందకీ, పక్కలకీ కదిలిస్తుంటారు. (నిస్టేగ్మస్).
చికిత్స...
ముందుగా మెదడుకు సిటి స్కాన్ చేస్తారు. ఆ తరువాత కణితి ఏ గ్రేడ్లో ఉందో తెలుసుకోవడానికి కాంట్రాస్ట్తో ఎంఆర్ఐ చేస్తారు. ఒకవేళ అది మెటాస్టాసిస్ అని బయటపడితే ఏ అవయవం దగ్గర కణితి మొదలైందో తెలుసుకోవడానికి పెట్-సిటి చేస్తారు. సాధారణంగా 3 సెంటీమీటర్ల సైజు కన్నా చిన్నగా ఉండే ట్యూమర్లకు, ష్వానోమాస్కి సర్జరీ అవసరం ఉండదు. రేడియోథెరపీతో చికిత్స చేస్తారు. సర్జరీని జనరల్ అనెస్తీషియాలో చేయొచ్చు. లేదా అవేక్ సర్జరీ కూడా చేయొచ్చు. దీన్ని అవేక్ క్రేనియాటమీ అంటారు. కదలికలను కంట్రోల్ చేసే మోటార్ భాగంలో అంటే ఫ్రంటల్ లోబ్లో కణితులు ఏర్పడినప్పుడు జనరల్ అనెస్తీషియా ఇవ్వడం కన్నా అవేక్ క్రేనియాటమీ మంచి ఫలితాన్ని ఇస్తుంది. కణితిలో కొంచెం భాగం తీసేసి పేషెంట్ మెలకువతో ఉంటాడు కాబట్టి కాళ్లూ చేతుల కదలిక ఎలా ఉందో చెక్ చేయడం దీనివల్ల సాధ్యమవుతుంది. కొన్నిసార్లు కణితిని తీయడానికి ముట్టుకోగానే కదలిక ప్రభావితం కావొచ్చు. ఇలాంటప్పుడు దాన్ని శస్త్రచికిత్సతో తీయకుండా, కీమో లేదా రేడియేషన్ ఇస్తారు. కదలికలు దెబ్బతినకుండా సర్జరీ చేయడం ఈ విధానంలో సాధ్యపడుతుంది.
స్టీరియోటాక్టిక్ బయాప్సీ...
పుర్రె తెరువకుండా దాదాపు 2 మి.మీ. రంధ్రం చేసి, దాని గుండా చిన్న సూదిని పంపి చేసే బయాప్సీ ఇది. ఈ విధానంలో మొదట తలకు ఒక ఫ్రేమ్ ఫిక్స్ చేస్తారు. లోకల్ అనెస్తీషియా ఇస్తారు. తరువాత సిటి/ఎంఆర్ఐ చేస్తారు. అప్పుడు కొన్ని కొలతల ఆధారంగా సూదిని ఎక్కడి నుంచి, ఎంత పొడవు వరకు లోపలికి పంపాలనేది నిర్ణయిస్తారు. ఆ సూదితో బయాప్సీ తీస్తారు.
స్టీరియాటాక్టిక్ బయాప్సీ సాధారణంగా వృద్ధులు, జనరల్ అనెస్తీషియా ఇవ్వలేని వాళ్లకు, ఎక్కువ చోట్ల కణితులున్నవాళ్లకు, కణితి మెదడులో లోతుగా, లోపలి కణజాలాల్లో ఏర్పడినప్పుడు, మోటార్ కార్టెక్స్, థాలమస్, బ్రెయిన్ స్టెమ్ లాంటి కీలకమైన భాగాల్లో కణితులు ఏర్పడినప్పుడు ఈ రకమైన బయాప్సీ చేస్తారు.
సాధారణంగా మెదడులో లోతుగా ఉన్న కణజాలాల్లో ఏర్పడే కణితులు క్యాన్సర్వే అయివుంటాయి. వీటికి కీమో లేదా రేడియేషన్ ఇస్తారు. ఎక్కువ చోట్ల కణితులుండడానికి కారణం టిబి అవ్వొచ్చు.
కారణాలు...
డిఎన్ఎలో ఉత్పరివర్తనాలు (మార్పులు) సంభవించడం
ట్యూమర్ సప్రెసార్ జీన్స్ (పి53) ఇన్హిబిషన్ వల్ల అసాధారణ పెరుగుదల కనిపిస్తుంది.
వంశపారంపర్య కారణాలు – న్యూరోఫైబ్రోమాస్, వాన్ హిప్పెల్ లిండో (విహెచ్ఎల్) సిండ్రోమ్ లాంటివి
తీవ్రమైన గాయాలు (ట్రామా)
ఆధునిక సర్జరీలు
మైక్రోస్కోపిక్ సర్జరీ – మెదడు లోపలి భాగాలను మాగ్నిఫై చేసి చూపిస్తుంది కాబట్టి నార్మల్గా ఉన్న మెదడు కణజాలానికి, ట్యూమర్ కణజాలానికి మధ్య తేడా స్పష్టంగా తెలుస్తుంది.

# విప్లవ చైతన్యానికి మారుపేరు భగత్ సింగ్

**ఇన్ క్విలాబ్ జిందాబాద్ అంటూ ప్రతి భారతీయులులో స్వతంత్ర కాంక్ష నింపిన వీరుడు**

**నేడు అయన జయంతి**



భగత్ సింగ్ ఈ పేరు వినగానే ప్రతి భారతీయుడి రోమాలు నిక్క పోడుచుకుంటాయి.

" ఇన్ క్విలాబ్ జిందాబాద్ " అంటూ ప్రతి భారతీయులులో స్వతంత్ర కాంక్ష నింపిన వీరుడు, భరత మాత దాస్యపు శృంకాలాలు నుండి విముక్తి చేయడం కోసం తన ప్రాణాలు సైతం లెక్క చేయకుండా దివికేగిన నిప్పు కణిక షాహిద్ భగత్ సింగ్.ఆ దేశభక్తుడి ధైర్య సాహసాలు తెలుసుకుందాం బావి తరాలకు తెలియజేద్దాం.

పంజాబ్ రాష్ట్రంలోని ఖత్కర్ కలాన్ ప్రాంతంలో సెప్టెంబరు 28, 1907 తేదీన కిషన్ సింగ్, విద్యావతి దంపతులకు జన్మించాడు భగత్ సింగ్. అప్పటికే అతని కుటుంబసభ్యులు స్వతంత్రపోరాటంలో వున్నారు. ఈ పిల్లాడు పుట్టగానే జైల్ లో ఉన్న వారినందరినీ విడుదల చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అది పిల్లాడు పుట్టిన వేళావిశేషంగా భావించి ఆ బిడ్డకు" భగత్ " అని పేరు పెట్టారు.. భగత్ చిన్నప్పటి నుండే దేశపరిస్థితులు గమనిస్తూ పెరిగాడు..

భగత్ ను 12వ యేట తండ్రి ఆంగ్లేయుల పాఠశాలలో కాకుండా ఆర్యసమాజ్ నడిపే "ఆంగ్లో వైదిక్ "పాఠశాలలో చేర్చాడు. ఖల్సా పాఠశాలలకు కూడా పంపలేదు.

అదే సమయంలో జలియన్ వాలాబాగ్ దురంతం జరిగింది.13 యేళ్ళ భగత్ ఆ దుర్ఘటన విని కోపంతో ఊగిపోయాడు. జలియన్ వాలాబాగ్ కు వెళ్ళి ప్రతీకారం తీసుకుంటానని ప్రతిజ్ఞ చేస్తూ రక్తంతో తడిసిన ఆ మట్టిని తిలకంగా తిద్దుకున్నాడు.

గాంధీజీ యుగం ప్రారంభమైంది.భగత్, గాంధీ ప్రసంగాలకు ఆకర్షితులైనాడు. గాంధీజీ స్వాతంత్రం తీసుకుస్తాడని నమ్మాడు. సహాయ నిరాకరణఉద్యమంలో 13యేండ్లకే పాల్గొన్నాడు. స్కూల్ లో విదేశ వస్తువులను తగలబెట్టాడు. ఉధృతిగా జరుగుతున్న సహాయనిరాకరణద్యమం చౌరీచౌరా దగ్గర హింసాత్మకంగా మారడంతో గాంధీజీ ఉద్యమం ఆపి ప్రభుత్వానికి లొంగిపోయాడు..ఇది భగత్ కు నచ్చలేదు..గాంధీ అహింస నినాదం నచ్చలేదు. బోల్షివిక్ విప్లవం సక్సెస్ కావడంతో యూరప్ ఉద్యమాల చరిత్రను అధ్యయనం చేయసాగాడు. లెనిన్ మార్క్స ఎంగిల్స్ రచించిన పుస్తకాలు చదవసాగాడు..క్రమంగా సామ్యవాదం వైపు మళ్ళాడు.లాహోర్ లోని నేషనల్ కాలేజ్ లో చేరాడు.

భగత్ మంచి గాయకుడు.. కవిత్వం బాగా చెప్పేవాడు. 1923లో హిందీసాహిత్యసమ్మేళన్ లో అద్భుతంగా కవితలు చెప్పడంతో దాని అధ్యక్షుడు భీమ్ సేన్ తో పరిచయం అయింది. అతను భగత్ లోని కాంక్షను గమనించి రాంప్రసాద్ బిస్మల్ ,అష్ఫకుల్లాఖాన్ లతో నడపబడుతున్న హిందూస్తానీ రిపబ్లిక్ అసోషియేషన్ లో చేరమన్నాడు. 16 యేండ్ల కుర్రాడు ?మీసకట్టు కూడా ఏర్పడలేదు..తమ ముందు నిలబడి ఉద్యమంలో చేరతానంటే ఏమిచెప్పాలో బిస్మల్ కు అర్ధం కాలేదు?.కానీ అష్ఫకుల్లాఖాన్ కు మాత్రం భగత్ లోని స్వాతంత్రకాంక్ష తీవ్రంగా ఉన్నట్లు కనిపించింది. భగత్ కు సభ్యత్వం ఇచ్చాడు. అక్కడ బిస్మల్ కవితలు భగత్ ను చాలా ఉత్తేజపరిచాయి. 1925 లో కకోరి రైల్ దోపిడీ జరిగింది. 1927లో బిస్మల్, అష్ఫకుల్లాఖాన్, రోహన్ సింగ్ లతో పాటు భగత్ బాబాయ్ ని కూడా ఉరితీశారు.

బిస్మల్, అష్ఫకుల్లా ఖాన్ చనిపోవడంతో హిందూస్తానీ రిపబ్లిక్ అసోషియన్ ను "హిందూస్తాన్ రిపబ్లిక్ సోషలిష్టు అసోషియేషన్ "గా మార్చారు..

దీనికి చంద్రశేఖర్ అజాద్ , భగత్ సింగ్ , సుఖదేవ్ థాపర్ ,శివరాం, రాజ్ గురు, జై గోపాల్ ముఖ్యసభ్యులు. భారత్ లో తొలి సోషలిష్ట్ సంస్థ ఇదే? ఇదే కాకుండా నౌ జవాన్ సభ , కీర్తి కిసాన్ పార్టీలను స్థాపించి యువకులను విప్లవం వైపు విపరీతంగా ఆకర్షించేలా చేసాడు..

అయితే సైమన్ కమీషన్ కు వ్యతిరేఖంగా నిరసనలు చేస్తున్న లాలాలజపతిరాయ్ గారిని క్రూరంగా కొట్టడంతో ఆయన మరణించారు. దీనికి భగత్ ప్రత్యక్ష సాక్షి. ఆ సంఘటనకు కారణమైన స్కాట్ ను చంపాలని పథకం వేయగా పొరబాటున సాండర్స్ అనే పోలీసును కాల్చిచంపాడు భగత్.

భగత్ ను, సుఖదేవ్ ను చనన్ సింగ్ అనే పోలీసు పట్టుకోగా వీరిని వెంటాడుతూ వస్తున్న చంద్రశేఖర్ అజాద్ చనన్ సింగ్ కాల్చి భగత్ ను,సుఖదేవ్ ను కాపాడి తీసుకెళ్ళిపోయాడు. భగత్ ను కొన్ని రోజులు అజ్ఞాతంలో వుండమనగా?భగత్ సిక్కుల మతవిశ్వాసాలకీ విరుద్ధంగా తలవెంట్రుకలు కత్తిరించుకోని మారువేషంలో కరాచీకి వెళ్ళిపోతాడు. ఇంతలో లార్డ్ కర్జన్ 1905 లో వేసిన విషవిత్తనం మొలకెత్తి విషవృక్షమై హిందూ ముస్లిమ్స్ మధ్య గొడవలకు దారి తీసింది.దీనితో కలత చెందిన భగత్ నాకు మతంలేదు. అది స్వార్ధపూరితమైనది..నేను నాస్తికుడినంటూ ప్రకటించాడు.

ఎటువంటి విచారణలేకుండా విప్లవవాదులను అరెస్ట్ చేయవచ్చనే చట్టం లాహోర్ శాసనసభలో ప్రవేశపెడుతున్నారని, దానికి నిరసనగా సభలో బాంబువేసి తర్వాత లొంగిపోయి కోర్టులో ప్రపంచాన్ని ఆకర్షించే విధంగా తన వాదనలు వినిపిస్తానన్న భగత్ మాటలను విప్లవసభ్యులందరూ సమర్ధించగా చంద్రశేఖర్ అజాద్ మాత్రం తీవ్రంగా వ్యతిరేఖిస్తూ?ఆంగ్లేయులు అంత విశాలహృదయులు కాదనీ ఆ ఆలోచన విరమించుకోమనీ చెప్పి..తాత్కాలికంగా ఆపుతాడు. అయితే చంద్రశేఖర్ అజాద్ లేని సమయం చూసి డమ్మీ బాంబును లాహోర్ శాసనసభలో వేసి లొంగిపోయాడు భగత్. ఆంగ్లేయుల విచారణలో సాండర్స్ చంపిన విషయం కూడా ఒప్పుకోవడంతో భగత్ ,రాజ్ గురు,సుఖదేవ్ లకు ఉరిశిక్ష పడింది.

25 ఏళ్ళ వయసులోనే ఉరిశిక్ష పడుతుందని తెలిసినా భగత్ చేసిన సాహసం అసామాన్యం. ఇప్పటి యువత, రాజకీయ నాయకులు భగత్ సింగ్ ని కచ్చితంగా ఆదర్శంగా తీసుకోవాలి. ఈరోజు భగత్ సింగ్ జన్మదినం సందర్భంగా ఆయనకు ఘనమైన జోహార్లు అర్పిస్తున్నాము.

# సొంత పార్టీ నేతలే టార్గెట్ చేస్తున్నారా... నిన్న రోజా... ఇవాళ తమ్మినేని




**తిరుపతి, సెప్టెంబర్ 27, (పెన్ పవర్)** వైసిపి ఆత్మ రక్షణలో పడింది. గతంలో ఎన్నడూ లేని విధంగా గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది. వైసిపి హయాంలో వైఫల్యాలు బయటకు వస్తున్నాయి.అదే సమయంలో పార్టీ నుంచి బయటకు వెళ్లే నేతల సంఖ్య పెరుగుతోంది. ఒక విధంగా ఇది సంక్లిష్ట పరిస్థితి.అందుకే వ్యూహకర్తలు రంగంలోకి దిగారు. వైసిపి నాయకులతో ప్రెస్ మీట్ లు పెట్టిస్తున్నారు. తాజాగా కొడాలి నాని, వల్లభనేని వంశీ వైసీపీ కార్యాలయంలో ప్రత్యక్షమయ్యారు. కానీ వల్లభనేని వంశీ ఒక్క మాట అనకుండా సైలెంట్ గా ఉన్నారు. అదే సమయంలో కొడాలి నాని సైతం గతానికి భిన్నంగా మాట్లాడారు. ఎక్కడా మాటల్లో మునుపటి దూకుడు తనం ప్రదర్శించలేదు.బూతులు మాట్లాడలేదు. టీటీడీ లడ్డు వ్యవహారంలో వైసిపి తప్పు లేదని మాత్రమే చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో చంద్రబాబుపై సునిశిత విమర్శలు చేశారు. ఆయన మాట్లాడుతున్నంత సేపు వల్లభనేని వంశీ దిగాలుగా కనిపించారు. అయితే అది వ్యూహకర్తల పనేనని ప్రచారం సాగుతోంది.సరిగ్గా ఇదే సమయంలో శ్రీకాకుళంలో మాజీ స్పీకర్ తమ్మినేని సైతం మీడియాతో మాట్లాడారు.గతంలో రాజ్యాంగబద్ధ పదవిలో ఉండేటప్పుడు అడ్డగోలుగా మాట్లాడిన తమ్మినేని.. ఇప్పుడు వైసీపీ నేతగా ఒక పద్ధతి ప్రకారం మాట్లాడారు.అయితే వైసిపి ఆత్మ రక్షణలో పడడం వల్లే దాక్కున్న నేతలంతా బయటకు వచ్చారని ప్రచారం ప్రారంభమైంది.ప్రస్తుతం ఏపీలో తిరుమలలో వ్యవహారం హాట్ టాపిక్ అవుతోంది. ఈ విషయంలో వైసీపీని కార్నర్ చేసింది టిడిపి కూటమి ప్రభుత్వం. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు ముప్పేట దాడి చేస్తున్నారు.గత వంద రోజులు మాట్లాడని వారు మీడియా ముందుకు వచ్చారు. టిడిపి ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలను ఖండించారు. కేవలం డైవర్షన్ పాలిటిక్స్ కోసమే చంద్రబాబు ఈ తరహా ప్రచారానికి తెర తీసారనిజగన్ ఆరోపించారు. సిబిఐతో పాటు సింగిల్ జడ్జి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. టిటిడి చైర్మన్లుగా పనిచేసిన వై వి సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డిలు ఖండించారు. అది తప్పుడు ప్రచారం గా పేర్కొన్నారు. తాజాగా మాజీ మంత్రులు కొడాలి నాని, తమ్మినేని సీతారాం ఈ వివాదం పై మాట్లాడారు. కొడాలి నాని కాస్త కూల్ గా వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబుపై తేలికపాటి విమర్శలకు మాత్రమే పరిమితం అయ్యారు. అయితే స్పీకర్ గా పనిచేసిన సీనియర్ నేత తమ్మినేని సీతారాం చేసిన వ్యాఖ్యలు మాత్రం అభ్యంతరకరంగా ఉన్నాయి. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.తిరుపతి లడ్డూ తయారీలో వినియోగించే నెయ్యి కల్తీ జరిగిందన్నది ప్రధాన ఆరోపణ. అందులో జంతు కొవ్వు కలిసిందన్నది ఓ నిర్ధారణలో తేలినట్లు టిడిపి నేతలు చెబుతున్నారు. అయితే ఈ తప్పును తమ్మినేని ఒప్పుకున్నట్లు ప్రకటన చేశారు. తప్పు టిటిడిది కాదు.. ఆవుది అంటూ అర్థం వచ్చేలా మాట్లాడారు. సాధారణంగా ఆవాలు, పామాయిల్ తినే ఆవులు ఇచ్చే పాలలో కల్తీ అవుతుందని.. అలా నెయ్యిలో కల్తీ జరిగి ఉంటుందని అనుమానం వ్యక్తం చేస్తూ తమ్మినేని చేసిన ప్రకటన వైసీపీకి మరో డ్యామేజ్ చేసే అవకాశం కనిపిస్తోంది.అయితే ఇది ఉద్దేశపూర్వకంగా, రాజకీయ పగతో చేసిన పని అని ఇప్పటివరకు వైసీపీ నేతలు ఆరోపిస్తూ వచ్చారు. కానీ తమ్మినేని మాత్రం ఏకంగా ఆవుపై నెపం మోపడం హాట్ టాపిక్ అవుతోంది. అసలు ఆయన మట్టిలో ఉండే మాట్లాడుతున్నారా? అని నెటిజన్లు ప్రశ్నించే దాకా పరిస్థితి వచ్చింది. అంటే తమ్మినేని కల్తీ జరిగిందని ఒప్పుకున్నట్టేనా? నెయ్యిలో జంతు కొవ్వు కలిసిందా? అని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. సమస్యపై మాట్లాడిస్తే తమ్మినేని ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఏమిటి అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. సొంత పార్టీలోనే తమ్మినేని కామెంట్స్ చర్చకు దారితీస్తున్నాయి.ఈ వివాదం కోట్లాదిమంది హిందువుల మనోభావాలకు సంబంధించిన అంశం. చాలా జాగ్రత్తగా మాట్లాడాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే ఈ వివాదములో వైసీపీకి భారీ డ్యామేజ్ జరిగింది. దాని నుంచి బయటపడేందుకు ఆ పార్టీ ఆపసోపాలు పడుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో ఎంతో జాగ్రత్తగా మాట్లాడాలి. కానీ ఒక సీనియర్ నేతగా ఉన్న తమ్మినేని.. ఒక్కసారిగా అలా మాట్లాడేసరికి ఈ వివాదం యూటర్న్ తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

**ఇక రోజా...**

వైసీపీ ఫైర్ బ్రాండ్లలో మాజీ మంత్రి రోజా ఒకరు. గత ఐదేళ్లుగా ప్రత్యర్థులపై టార్గెట్ చేయడంలో ఆమె తీరే వేరు. 2014లో తొలిసారిగా ఆమె నగిరి ఎమ్మెల్యేగా గెలిచారు. జగన్ వైసీపీ ఏర్పాటుకు ఆ పార్టీలో చేరి.. ఎమ్మెల్యేగా విజయం సాధించాలన్న తన కలను సాకారం చేసుకున్నారు.అయితే ఐదేళ్ల పాటు వైసీపీ విపక్షంలో ఉండిపోయింది. ఆ సమయంలో ఎంతో దూకుడు కనబరిచారు రోజా. జగన్ టీమ్ లో ముఖ్య నేతగా మారిపోయారు. నాడు అధికారపక్షం పై విరుచుకుపడే తీరు ఆకట్టుకుంది.అదే ఆమెను అసెంబ్లీ నుంచి సస్పెన్షన్ వేటుకు కారణమైంది.అయితే రోజా మాత్రం దూకుడు తగ్గించలేదు. అదే స్పీడ్ తో 2019 ఎన్నికల్లో నగిరి నుంచి రెండోసారి గెలిచారు. అక్కడి నుంచి రోజా వెను తిరిగి చూడలేదు. తొలి మంత్రివర్గంలో ఆమెకు చోటు దక్కలేదు. కానీ విస్తరణలో మాత్రం ఛాన్స్ ఇచ్చారు జగన్. అక్కడి నుంచి ప్రత్యర్థులపై విరుచుకుపడేవారు. ఆపై వివాదాస్పదం అయ్యారు. బూతు నేతల సరసన చేరిపోయారు. అదే ఆమెకు ఇబ్బందిగా మారింది. వైసిపి దారుణంగా ఓడిపోయింది. రోజా నగిరి నుంచి భారీ ఓట్ల తేడాతో ఓడిపోయారు. దీంతో కొద్ది రోజులు పాటు రాజకీయంగా సైలెంట్ అయ్యారు. స్థానికంగా కూడా కనిపించకుండా పోయారుతాజాగా తిరుమల లడ్డు వివాదం నేపథ్యంలో తెరపైకి వచ్చారు రోజా. ఈ విషయంలో సీఎం చంద్రబాబును టార్గెట్ చేసుకున్నారు. అసలు వైసీపీ ది తప్పు కాదన్నట్టు చెప్పుకొచ్చారు. తమ పార్టీని వెనుకేసుకొచ్చారు. అయితే పదుల సంఖ్యలో అనుచరులను వెంటేసుకుని పరచు తిరుమలలో విఐపి బ్రేక్ దర్శనాలకు వెళ్లడం ద్వారా రోజా తీవ్ర వ్యతిరేకతను తెచ్చుకున్నారు. బ్రేక్ దర్శనాలతో ఆమె డబ్బులు దండుకున్నారని ఆరోపణలు ఎప్పటినుంచో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆమె తిరుమల లడ్డు వివాదం పై మాట్లాడడం జనాల్లో ఆగ్రహానికి కారణం అవుతోంది. ఈ విషయంలో ఆమె మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని కామెంట్స్ వినిపిస్తున్నాయి.అయితే రోజా తనకు తాను అతిగా ఊహించుకున్నారు. లడ్డు వివాదం నేపథ్యంలో ఒక అడుగు ముందుకు వేశారు. తిరుమల ఎవరి హయాంలో మెరుగ్గా ఉందని.. లడ్డు విషయంలో ఎవరిది తప్పు అంటూ ఆమె తన యూట్యూబ్ ఛానల్ లో పోల్స్ పెట్టారు. మెజారిటీ జనాలు చంద్రబాబుకు జై కొట్టారు. కనీస స్థాయిలో కూడా జగన్ ను సమర్ధించలేదు. ఈ పోల్ రిజల్ట్స్ కు సంబంధించి స్క్రీన్ షాట్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ దెబ్బతో రోజా యూట్యూబ్ ఛానల్ ని మూసివేశారు. ఆపై మాట మార్చారు. అసలు తాను యూట్యూబ్ ఛానల్ లో లేనట్టు చెప్పుకొచ్చారు.

# బాలినేని.. నెక్స్ట్ ఏంటి...



**ఒంగోలు, సెప్టెంబర్ 27, పెన్ పవర్** ఈ లీడర్ జనసేనలోకి వెళు న్నానన్నారు.. టీడీపీ లీడర్స్ వద్దన్నారు.. అయినా ససేమిరా చివరికి పంతం నెగ్గారు ఆ లీడర్. ఇంతకు అంతలా చెప్పింది చెప్పినట్లు చేసిన ఆ లీడర్ ఎవరో తెలుసా.. మాజీ సీఎం జగన్ సమీప బంధువు.. మాజీ మంత్రి.. రాష్ట్ర రాజకీయాలలో ఎప్పుడూ వినబడే లీడర్.. ఆయనే ప్రకాశం జిల్లాకు చెందిన బాలినేని శ్రీనివాసరెడ్డి.ఏపీలో ఎన్నికల అనంతరం టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడగానే.. ఇక వైసీపీ నుండి టీడీపీ, జనసేన పార్టీలలోకి వలసలు ఖాయమనే రాజకీయ విశ్లేషకులు అంచనా వేశారు. వారి అంచనాలకు కొంచెం ఆలస్యమైనా ఇప్పుడిప్పుడే వైసీపీ ప్రముఖ నేతలు.. వలసల పర్వానికి శ్రీకారం చుట్టారు. అయితే ఇక్కడే ఒక పెద్ద చిక్కు కూటమి నేతలకు వచ్చిందనే చెప్పవచ్చు. అదేంటంటే.. ప్రకాశం జిల్లాకు చెందిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేనలో చేరేందుకు సిద్దమై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలిశారు. బాలినేని టీడీపీ బాట పట్టకుండా.. జనసేన వైపు మొగ్గు చూపేందుకు ఓ కారణం కూడా ఉంది. ఆ కారణమే ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, అలాగే స్థానిక టిడిపి నేతలు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో బాలినేని, తమను వేధించారని, అక్రమ కేసులు బనాయించారని స్థానిక టిడిపి నేతల వాదన. అందుకే జనసేన పార్టీ తలుపును బాలినేని తట్టారన్నదే జిల్లాలో జోరుగా చర్చ సాగుతోంది.జనసేన లో బాలినేని చేరుతున్నట్లు తెలుసుకున్న ఒంగోలు టీడీపీ నేతల ఆగ్రహం అంతా ఇంతా కాదు. జనసేనలో బాలినేనిని ఆహ్వానిస్తూ.. అభిమానులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను సైతం టిడిపి నేతలు తొలగించారు. అంతేకాదు అపరచిత వ్యక్తులు ఆ ఫ్లెక్సీలను చించివేశారు కూడా. ఇలా బాలినేని చేరికకు టీడీపీ అడ్డుతగులుతున్న సమయంలో ఆయన మాత్రం జనసేనలో చేరడం ఖాయం అంటూ ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వంలో భాగమైన జనసేనలోకి బాలినేని.. కేవలం కేసుల నుండి తప్పించుకొనేందుకు చేరుతున్నారన్నది టీడీపీ వాదన. ఇటువంటి తరుణంలో బాలినేని చివరకు తన పంతం నెగ్గారనే చెప్పవచ్చు.మంగళగిరిలోని జనసేన రాష్ట్ర పార్టీ కార్యాలయంలో వైసీపీకి చెందిన కీలక నేతలు బాలినేని శ్రీనివాస్ రెడ్డి, కిలారి రోశయ్య, ఉదయభానులు డిప్యూటీ సీఎం పవన్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. వీరికి పవన్ పార్టీ కండువా కప్పి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సమయంలో పవన్ కు జ్ఞాపికను సైతం బాలినేని అందించారు. పార్టీ కండువా కప్పిన అనంతరం బాలినేని ఏదో చెబుతుండగా.. పవన్ సైతం ఆసక్తిగా విన్నారు. ఇలా స్థానిక టీడీపీ నేతలు అడ్డు తగిలినా.. జనసేనలో చేరిన బాలినేని నెక్స్ట్ ఏమి చేయనున్నారు ? అలాగే పార్టీలో కీలక పదవిని దక్కించుకుంటారన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అలాగే కూటమి ప్రభుత్వంలో భాగమైన జనసేన లీడర్ గా బాలినేని మళ్ళీ రాజకీయంగా బలపడి.. చక్రం తిప్పడం ఖాయం అంటున్నారు ఆయన అభిమానులు. ఇది ఇలా ఉంటే బాలినేని చొరవతో మున్ముందు జనసేనలోకి భారీగా చేరికలు ఉంటాయని ప్రచారం ఊపందుకుంది. ఏదైతేనేమి బాలినేని గారూ.. పంతం నెగ్గారు.. ఇంతకు వాట్ నెక్స్ట అంటున్నారు ఆయన దగ్గరి అనుయాయులు.

## నేడు అంతర్జాతీయ సమాచార హక్కుల దినోత్సవం




అంతర్జాతీయ సమాచార హక్కుల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఇదే రోజు సెప్టెబంర్ 28న నిర్వహించాలని యునెస్కో ద్వారా నిర్ణయించబడింది. ప్రభుత్వ పాలనలో పారదర్శకతను పెంచడంకోసం ఈ ఉద్యమం ప్రారంభించబడింది. సమాచార హక్కు చట్టం ప్రభుత్వ విధానాల్లో, ప్రభుత్వ సంస్థలు పనిచేస్తున్న పద్ధతుల్లో పారదర్శకతను పెంచడానికి ఉద్దేశించినది. భారతదేశంలో 2005లో సమాచార హక్కు చట్టం ఏర్పడింది.

2015 నవంబర్ లో ప్రారంభించబడిన ఈ దినోత్సవం 2016, సెప్టెంబర్ 28న మొదటిసారిగా నిర్వహించడం జరిగింది. 2002 సెప్టెంబరులో బల్గేరియా రాజధాని సోఫియాలో అంతర్జాతీయ హక్కు దినోత్సవంగా గుర్తింపు పొంది, అంతర్జాతీయ పౌర సమాజ న్యాయవాదులచే 2012లో మొదలయింది.సెప్టెంబర్ 28వ తేదీన అంతర్జాతీయంగా ఈ దినోత్సవాన్ని జరుపుతూ, ప్రభుత్వ ఆశయాన్ని గురించి ప్రచారం చేయడం జరుగుతుంది.

## మద్యం దుకాణాల్లో కల్లు గీత కార్మికులకు... కేటాయింపులు...

**విజయవాడ, సెప్టెంబర్ 27, పెన్ పవర్** ఏపీలో నూతన మద్యం పాలసీ అమలుకు ప్రభుత్వం శరవేగంగా అడుగులు వేస్తోంది. కొత్త మద్యం దుకాణాల నోటిఫికేషన్ కు రంగం సిద్ధమైంది. దీనిపై ఎక్సైజ్ శాఖ తొలి కసరత్తు చేస్తోంది. రిజర్వేషన్ల కోటాలో షాపులను ఎక్కడెక్కడ కేటాయించాలన్న అంశంపై ప్రత్యేక ఆలోచన చేస్తోంది. కళ్ళు గీత వృత్తి కులాల జనాభా అంశాన్ని సైతం పరిగణలోకి తీసుకుంటోంది. ఇప్పటికే లైసెన్స్ ఫీజు పై ఒక నిర్ణయానికి వచ్చిన సంగతి తెలిసిందే. వైసిపి హయాంలో ప్రభుత్వ మద్యం దుకాణాలు ఏర్పాటయ్యాయి.ప్రస్తుతం అవే నడుస్తున్నాయి. ఈనెల 30తో వాటి గడువు ముగియనుంది. అందుకే ఇప్పుడు కొత్తగా మద్యం షాపుల నోటిఫికేషన్ విడుదలకు ఎక్సైజ్ శాఖ సిద్ధమవుతోంది. రాష్ట్రంలో మొత్తం 3736 మద్యం షాపులకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఇందులో 340 షాపులను కల్లుగీత వృత్తిదారులకు కేటాయించనుంది.గతం మాదిరిగా ప్రైవేటు మద్యం దుకాణాల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. మద్యం అమ్మకాల కోసం ప్రైవేట్ రిటైల్ విధానాన్ని అనుసరించాలని డిసైడ్ అయ్యింది. ఈ నూతన విధానం రెండేళ్ల కాల పరిమితి ఉండేలా నిర్ణయించారు. దీని ద్వారా రిటైలర్ల ఎక్కువ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. తక్కువ ధరకే నాణ్యమైన పలు రకాల మద్యం బ్రాండ్లను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం డిసైడ్ అయింది. క్వార్టర్ మద్యం ధరను కనిష్టంగా 99 రూపాయలు ఉండాలని నిర్ణయించారు. ఐదేళ్లుగా వైసీపీ ఏర్పాటు చేసిన ప్రభుత్వ మద్యం దుకాణాల్లో నాసిరకం బ్రాండ్లు ఎక్కువగా కనిపించాయి. దేశంలో ఎక్కడా లేని బ్రాండ్లు ఏపీలో దర్శనమిచ్చేవి.ఇప్పుడు ప్రైవేటు మద్యం దుకాణాల్లో పాపులర్ మద్యం బ్రాండ్లను అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది. సాధారణ లిక్కర్ షాపులతోపాటు ప్రీమియం రకం మద్యం బ్రాండ్లు దొరికే ఎలైట్ షాపులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది ప్రభుత్వం.రాష్ట్రవ్యాప్తంగా 12 ఎలైట్ షాపుల ప్రారంభానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వనుంది. లైసెన్సీలు వారి షాపులు పక్కనే వాకింగ్ స్టోర్లు ఏర్పాటు చేసుకోవచ్చు. దీనికోసం అదనంగా 5 లక్షల రూపాయలు ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. డ్రాట్ బీరు తయారు చేసి విక్రయించే మైక్రో బ్రూవరీలకు మళ్లీ అనుమతి ఇవ్వనున్నారు. అక్కడికక్కడే బీర్లు తయారు చేసి ఇవ్వనున్నారు. బెంగళూరు వంటి మెట్రోపాలిటన్ సిటీలో ఈ విధానం అమలవుతోంది. వివిధ రాష్ట్రాల్లో క్యాబినెట్ సబ్ కమిటీ అధ్యయనం చేసి నూతన మద్యం పాలసీ కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## జనసేనలో చేరికలపై వ్యూహాలు

**విజయవాడ, సెప్టెంబర్ 27,పెన్ పవర్**జనసేనలో వరస చేరికలు పార్టీ నేతలను కూడా ఆలోచనలో పడేస్తున్నాయి. ఎందుకంటే పదేళ్ల నుంచి లేని చేరికలను పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పుడే ఎందుకు మొదలు పెట్టారన్నది గాజుగ్లాస్ పార్టీ ముఖ్యనేతలకు కూడా అర్థం కాకుండా ఉంది. గత పదేళ్లలో పదుల సంఖ్యలోనే నేతలుండేవారు. బలమైన క్యాడర్‌తో పాటు కాపు సామాజికవర్గం, పవన్ ఫ్యాన్స్ కారణంగా నేతలు చేరకపోయినా 2024 ఎన్నికల్లో హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ వచ్చింది. 21 అసెంబ్లీ స్థానాలు, రెండు పార్లమెంటు స్థానాలనే ఎంచుకుని, అందులోనే పోటీ చేసి అన్నింటిలోనూ గెలిచి పవన్ కళ్యాణ? పదేళ్ల నుంచి తనపై వస్తున్న విమర్శకుల నోళ్లను మూయించగలిగారు.కానీ అధికారంలోకి రాగానే టీడీపీ కంటే జనసేనలో చేరికలు ఎక్కువగా ఉండటం వెనక ఎవరున్నారన్న దానిపై పార్టీలో చర్చ జరుగుతుంది. పవన్ కల్యాణ్ సొంత నిర్ణయం కాదన్నది ఎక్కువ మంది అభిప్రాయంగా వినిపిస్తుంది. ఎందుకంటే పవన్ పెద్దగా చేరికలను ప్రోత్సహించరని అందరికీ తెలిసిందే. ఎందుకంటే పవన్ కు నాయకులకంటే అభిమానులు, ఓటుబ్యాంకు పైనే నమ్మకం ఎక్కువ. అలాంటి పవన్ కల్యాణ గత కొద్ది రోజుల నుంచి చేరికలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం వెనక బలమైన కారణం లేకపోలేదన్న కామెంట్స్ జనసేన నేతలు అంతర్గతంగా చర్చించుకుంటున్నారు. దీనికి కారణం ఏమైనా నేతలు ఎక్కువయితే మిగిలిన పార్టీల మాదిరిగా జనసేన తయారవుతుందేమోనన్న ఆందోళన పార్టీ ముఖ్య నేతల్లో వ్యక్తమవుతుంది. ఇప్పటికే కొందరు నేతల చేరికకు పవన్ కల్యాణ్ ఓకే చెప్పారు. ఈ నెల 26వ తేదీన ముగ్గురు వైసీపీ నేతలను జనసేనలోకి చేర్చుకున్నారు. గుంటూరు జిల్లాకు చెందిన కిలారు రోశయ్య, కృష్ణా జిల్లాకు చెందిన సామినేని ఉదయభాను, ప్రకాశం జిల్లాకు చెందిన బాలినేని శ్రీనివాసులురెడ్డిలు పార్టీలో చేరుతున్నారు. వీరంతా చేరితే ఆ నియోజకవర్గాల్లో టీడీపీ నేతలకు కొంత ఇబ్బందులు ఎదురవుతాయి. అయినా కూడా మిత్రపక్షమైన టీడీపీని కాదని పవన్ ఎందుకు పార్టీలో చేర్చుకుంటున్నారన్నది ప్రశ్న. ఎందుకంటే ఆ నియోజకవర్గాల్లో పొన్నూరులో ధూళిపాళ్ల నరేంద్ర, ఒంగోలులో దామచర్ల జనార్ధన్ రావు, జగ్గయ్యపేటలో శ్రీరామ్ తాతయ్యలు ముగ్గురూ టీడీపీకి చెందిన బలమైన నేతలు. వారు పార్టీలో సుదీర్ఘకాలం నుంచి ఉంటున్న వారు. అలాంటి వారి నియోజకవర్గంలో వైసీపీ నేతలను పవన్ చేర్చుకుంటున్నారంటే అందుకు బలమైన కారణం ఉండే ఉంటుందని జనసేన నేతలు చెబుతున్నారు. ఈ చేరికల వెనక ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నారని అనుమానిస్తున్నారు. ఆయన సూచనతోనే కొందరి నేతలకు పవన్ కల్యాణ్ ఓకే చెప్పినట్లు చర్చించుకుంటున్నారు. వైసీపీని కొన్ని కీలక నియోజకవర్గాల్లో నిర్వీర్యం చేయాలంటే జనసేనలో వారిని చేర్చుకోవాలని చంద్రబాబు సూచన మేరకే ఈ చేరికలకు పవన్ కల్యాణ్ ఓకే చెప్పినట్లు అనుకుంటున్నారు. మరో వైపు తోట త్రిమూర్తులు వంటి వారి చేరికకు నో చెప్పడం కూడా ఈ అనుమానాన్ని మరింత బలపరుస్తుంది. లేకుంటే ఈ సమయంలో పవన్ అంతటి నిర్ణయాలను తీసుకోరన్న టాక్ వినిపిస్తుంది. మరి జనసేన నేతలకు చేరికలపై పవన్ స్పష్టత ఇస్తారా? లేదా? అన్నది తెలియాల్సి ఉంది.

## వెంకట్రామిరెడ్డిపై సస్పెన్షన్ వేటు

**విజయవాడ, సెప్టెంబర్ 27, పెన్ పవర్** వైఎస్ఆర్‌సీపీ అధికారంలో ఉన్నప్పుడు ఉద్యోగ సంఘం నేతలు కూడా వైసీపీకి మద్దతుగా ప్రకటనలు చేశారు. సచివాలయ ఉద్యోగ సంఘం నేత వెంకట్రామిరెడ్డి ఒక అడుగు ముందుక వేసి వైసీపీ కోసం ప్రచారం చేశారు. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత కూడా ఆయన అదే పని చేయడంతో ఎన్నికల సంఘం ఆయనపై సస్పెన్షన్ వేటు వేసింది. అప్పట్నుంచి ఆయన సస్పెన్షన్ లోనే ఉన్నారు. తాజాగా ఆయన అధ్యక్షుడిగా ఉన్న ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం గుర్తింపును ఎందుకు రద్దు చేయకూడదో చెప్పాలని ప్రభుత్వం ఆ సంఘానికి నోటీసులు జారీ చేసింది.వెంకట్రామిరెడ్డి తమ సంఘం అధ్యక్షుడే అయినా ఆయన వ్యక్తిగత హోదాలోలోనే ఎన్నికల ప్రచారం చేశారని ఆయన ప్రచారానికి తమ సంఘానికి సంబంధం లేదని కార్యవర్గంలోని ఇతర సభ్యులు ప్రభుత్వానికి వివరణ ఇచ్చారు. అదే సమయంలో కార్యవర్గంలోని కొంత మంది రాజీనామా చేశారు. ప్రభుత్వం ఈ సంఘానికి గుర్తింపు రద్దు చేస్తే ఇక ఎన్నికలు ఉండవు. వైసీప అధికారంలోకి వచ్చిన తర్వాత వెంకట్రామిరెడ్డి ఈ అసోసియేషన్ అధ్యక్షుడిగా అయ్యారు. వైఎస్ జగన్ సన్నిహితుడిగా గుర్తింపు పొందారు. నేరుగా క్యాంప్ ఆఫీస్‌కు వెళ్లగలరు. ఆయన సిఫారసులతో చాలా మంది అనర్హులకు ప్రమోషన్లు వచ్చాయన్న ఆరోపణలు ఉన్నాయి.

# కాన్పూర్ టెస్ట్... వర్షం కారణంగా త్వరగా ముగిసిన తొలి రోజు ఆట

### తొలి రోజు ఆటకు వరుణుడి అంతరాయం

### మైదానం చిత్తడిగా మారడంతో తొలి రోజు ఆట రద్దు చేస్తూ అంపైర్ల నిర్ణయం

### ఆట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 107 పరుగులు చేసిన బంగ్లా



భారత్–బంగ్లాదేశ్ జట్ల మధ్య కాన్పూర్ వేదికగా జరుగుతున్న రెండవ టెస్ట్ మ్యాచ్ తొలి రోజు ఆట ముగిసింది. వర్షం కారణంగా 35 ఓవర్లు మాత్రమే మ్యాచ్ కొనసాగింది. ఆట మధ్యలో వర్షం పలుమార్లు అంతరాయాలు కలిగించింది. ఆ తర్వాత ఎడతెరిపిలేకుండా పడుతుండడం, మైదానం చిత్తడిగా మారడంతో తొలి రోజు ఆటను రద్దు చేస్తున్నట్టు 3 గంటల సమయంలో అంపైర్లు ప్రకటించారు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి బంగ్లాదేశ్ స్కోరు 3 వికెట్ల నష్టానికి 107 పరుగులుగా ఉంది. క్రీజులో మోమీనుల్ హక్ 40, ముష్ఫికర్ రహీం 6 పరుగులతో క్రీజులో ఉన్నారు. ఇక వర్షం కారణంగా ఈ మ్యాచ్‌లో టాస్ కూడా ఆలస్యంగానే వేశారు. టాస్ గెలిచిన భారత్ కెప్టెన్ రోహిత్ శర్మ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. పర్యాటక జట్టును బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. బ్యాటింగ్ ఆరంభించిన బంగ్లా ఆదిలోనే రెండు కీలక వికెట్లు నష్టపోయింది. భారత పేసర్ ఆకాశ్ దీప్ చెలరేగడంతో బంగ్లా జట్టు స్కోరు 26 పరుగుల వద్ద తొలి వికెట్ కోల్పోయింది. తొలుత ఓపెనర్ జకీర్ హసన్ (0)ను ఔట్ చేసిన ఆకాశ్ దీప్... ఆ వెంటనే 29 పరుగుల వద్ద రెండవ వికెట్‌గా షద్మాన్ ఇస్లామ్‌ను (24) ఔట్ చేశాడు.

దీంతో భారత్‌కు శుభారంభం లభించినట్టయింది. ఇక బంగ్లాదేశ్ స్కోర్ 80 పరుగుల వద్ద డేంజరస్ బ్యాటర్, కెప్టెన్ శాంటోను (31) అశ్విన్ ఔట్ చేశాడు. బంగ్లాదేశ్ 80 పరుగులకే మూడు కీలకమైన వికెట్లు కోల్పోయింది. భారత బౌలర్లలో ఆకాశ్ దీప్ 2, అశ్విన్ 1 వికెట్ తీశారు.

# 8 టెస్టుల్లోనే 1000 పరుగులు.. బ్రాడ్ మన్ సరసన కామిందు మెండీస్



శ్రీలంక మిడిల్ ఆర్డర్ బ్యాటర్ కామిందు మెండీస్ టెస్ట్ క్రికెట్ లో అస్సలు తగ్గేదే లేదంటున్నాడు. టెస్ట్ క్రికెట్ లో నిలకడకు మారుపేరుగా దూసుకుపోతున్నాడు. 8 టెస్టుల్లోనే ఎన్నో రికార్డులు తన ఖాతాలో వేసుకుంటున్నాడు. గాలే వేదికగా న్యూజిలాండ్ పై జరుగుతున్న రెండో టెస్ట్ తొలి రోజు ఆటలో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకొని టెస్టు క్రికెట్ చరిత్రలో ఆడిన తొలి 8 టెస్టుల్లో 50కి పైగా స్కోర్ చేసిన తొలి బ్యాటర్ గా చరిత్ర సృష్టించాడు. ఇదే క్రమంలో కేవలం 13 ఇన్నింగ్స్ ల్లో 1000 పరుగులను పూర్తి చేసుకొని ఆస్ట్రేలియా ఆల్ టైం బెస్ట్ ప్లేయర్ సర్ డాన్ బ్రాడ్ మన్ సరసన చేరాడు. బ్రాడ్ మన్ 1000 పరుగులు చేయడానికి కేవలం 13 ఇన్నింగ్స్ లు అవసరం కాగా.. మెండీస్ ఆ రికార్డ్ సమం చేశాడు. ఓవరాల్ గా ఈ రికార్డ్ ఇంగ్లాండ్ ఆటగాడు హెర్బర్ట్ సట్‌క్లిఫ్, వెస్టిండీస్ ఆటగాడు ఎవర్టన్ వీక్స్ పేరిట ఉంది. ఇద్దరు 12 ఇన్నింగ్స్ ల్లో 1000 పరుగులను పూర్తి చేసుకున్నారు.

ఈ మ్యాచ్ లో మొత్తం 182 పరుగులు చేసిన కామిందు మెండీస్ అజేయంగా నిలిచాడు. అతను డబుల్ సెంచరీ కొట్టకుండానే శ్రీలంక ఇన్నింగ్స్ ను డిక్లేర్ చేసింది. కామిందు మెండీస్ భారీ సెంచరీకి తోడు కుశాల్ మెండీస్(106) చండీమల్ (116) సెంచరీలు చేయడంతో గాలే వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో 5 వికెట్ల నష్టానికి 602 పరుగుల వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది

# భారత్-బంగ్లాదేశ్ టెస్ట్ మ్యాచ్ జరుగుతున్న స్టేడియానికి భద్రతగా కొండముచ్చులు... కారణం ఏంటంటే

### కోతుల బెడద వేగలేక కొండముచ్చులను రంగంలోకి దించిన యూపీసీఏ

### కొండముచ్చులనుచూస్తే సాధారణ కోతులు భయపడి పారిపోతాయంటున్న నిర్వాహకులు

### ప్రేక్షకుల ఆహార పదార్థాలు, ఫోన్లు ఎత్తుకెళుతున్న కోతులు

### కొండముచ్చులతో కోతులకు చెక్



ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ వేదికగా భారత్–బంగ్లాదేశ్ మధ్య రెండవ టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది. గ్రీన్ పార్క్ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌కు కోతుల బెడద పొంచివుంది. స్టేడియంలో మ్యాచ్ వీక్షించేందుకు వచ్చిన క్రికెట్ అభిమానుల నుంచి ఆహార పదార్థాలు, మొబైల్ ఫోన్లు, ఇతర వస్తువులను ఈ కోతులు లాక్కెళ్తున్నాయి. ఈసారి టెస్ట్ మ్యాచ్ కావడంతో 5 రోజులపాటు ఈ కోతి చేష్టలు భరించలేమని భావించిన ఉత్తరప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ (యూపీసీఏ) అధికారులు సరికొత్త ఉపాయంతో ముందుకొచ్చారు. ముల్లుని ముల్లుతోనే తియ్యాలి అన్నట్టు కోతులకు కోతులతోనే యూపీసీఏ అధికారులు చెక్ పెట్టారు. కొండముచ్చులను స్టేడియంలో భద్రత కోసం రంగంలోకి దించారు. కొండముచ్చులతో పాటు వాటి నిర్వాహకులను కూడా స్టేడియంలో నియమించారని 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' కథనం పేర్కొంది. స్టేడియంలో పోలీసుల భద్రత ఉన్నప్పటికీ.. మరో అంచె భద్రతగా ఈ కొండముచ్చులు ఉపయోగపడతాయని చెబుతున్నారు. కోతుల బెడదను నివారించేందుకు కొండముచ్చులను ప్రత్యేకంగా తీసుకొచ్చామని యూపీసీఏ డైరెక్టర్ సంజయ్ కపూర్ చెప్పారు. స్టాండ్స్‌లో కెమెరామెన్లు పనిచేయడం ఇబ్బందికరంగా మారిందని, వారి ఆహారం, పానీయాల విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఆహార పదార్థాలను వానరాలు లాక్కెళ్తున్నాయని కపూర్ వివరించారు. బ్రాడ్‌కాస్టర్ల కెమెరాలు, బౌండరీ రోప్ వద్ద ఉండే తినుబండారాలను కూడా గుర్తించి వస్తున్నాయని, ఆహార పదార్థాలపై నల్లని వస్త్రాలను కప్పాల్సి వస్తోందని ఆయన పేర్కొన్నారు.

**కొండముచ్చులే ఎందుకు?**

ఆహారాన్ని లాక్కునే కోతుల బెడద నుంచి కొండముచ్చులు తప్పిస్తాయని స్టేడియం నిర్వాహకులు చెబుతున్నారు. ఇవి ఉంటే సాధారణ కోతులు దగ్గరకు రావని, భయపడి దూరంగా పారిపోతాయని వివరించారు. కాగా కొండముచ్చులు పరిమాణంలో కోతుల కంటే కొంచెం పెద్దగా ఉంటాయి. మూతి నల్లగా, జుట్టు తెల్లగా ఉంటుంది. వీటి అలవాట్లు కూడా భిన్నంగా ఉంటాయి. తేమతో కూడిన అడవులు లేదా రాతి ప్రాంతాల్లో ఉండడానికి ఇవి ఇష్టపడతాయి. చాలా కోతులు వర్షాలు ఎక్కువగా కురిసే అరణ్యాలలో నివసిస్తాయి. ఇవి ఆకులను ఆహారంగా తీసుకుంటాయి. పండిన కాయలను కాకుండా పచ్చి కాయలను తింటుంటాయి.

# హాట్ బ్యూటీల నోట ఆ మాట..అదేంటంటే?







వితిక షేరు యొక్క డ్రెస్ మీ దవడ డ్రాప్ చేస్తుంది

బీచ్ అంటే ఎవరికి ఇష్ట ఉండదు. సాగర తీరం అందాలని ఆస్వాదించాలనే దేశాలు..ఖండాలు సైతం దాటెళ్లిపోతుంటారు సెలబ్రిటీలు. మాల్దీవులతో వివాదం లేనంత కాలం ఎంచక్కా హీరయిన్లు అంతా ఫ్లైట్ ఎక్కి అక్కడ వాలిపోయారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. మాల్దీవులకు ధీటుగా లక్ష్య దీవుల్ని రెడీ చేస్తున్నారు. అండమాన్ దీవులు అంతే అందంగా ఉంటాయి. దేశంలో ఇతర సాగర తీరాలను మరింత వృద్ధిలోకి తీసుకొస్తున్నారు. మరి ఈ బీచ్ బ్యూటీ గురించి హాట్ భామల మనసులో ఏమనుకుంటు న్నారంటే?... నేషనల్ క్రష్ రష్మిక మందన్నా అలల శబ్దానికి కష్టాలన్నీమర్చిపోతుందిట. మనసు ప్రశాంతంగా ఉటుందంది. అలాగే శ్రీలీల %-%బీచ్ ని దగ్గర నుంచి చూస్తే భావోద్వేగాలు అదుపులో ఉండవు అంది. చిన్న పిల్లలా మారిపోతుందిట. నీలం రంగు నీళ్ల వైపు అలా చూస్తుంటే మనసు తెలియని ఆనందానికి లోనవుతుందని జాన్వీ కపూర్ చెప్పుకొచ్చింది. %ూశ్రీంశీ =ఝ% - గొప్ప వ్యక్తిత్వంతో మనసులు గెలుచుకున్న గాయకుడు %-%తీరానాకి సముద్రం రాసే ప్రేమ లేఖలు అలలు%-% అంటూ హాట్ బ్యూటీ కేతిక శర్మ ముందుకొచ్చింది. ఇక అలియాభట్ బీచ్ లో సన్ సెట్ ని చూస్తుంటే ప్రపంచాన్నే మర్చిపోతుందిట. %-%నీళ్లను చూస్తే చాలు మనసు ప్రశాంతంగా అనిపిస్తుంది. పాడిల్ బోర్డింగ్ అయితే పక్కా ఉండాలి అంటోంది సంయుక్తా మీనన్. ఇక సారా అలీఖాన్ బీచ్ ఇష్టమా? కొండలు చూడటం అంటే ఇష్టమా? అంటే బీచ్ లో సన్ సెట్ ని ఇష్టపడుతన్నట్లు తెలిపింది. ఇక ప్రగ్యా జైశ్వాల్ మనసునైతే సముద్రం దోచేస్తుందిట. అలాగే మాలీవుడ్ బ్యూటీ అనుపమ బీచ్ లో బర్త్ డే చేసుకుంటే ఆ కిక్కే వేరప్పా అంటూ పవన్ కళ్యాణ్ డైలాగ్ కొట్టింది. సూర్యోదయం నుంచి సూర్యాస్త మయం వరకూ బీచ్ లో గడపడం ఎంతో ఇష్టం అంటోంది రకుల్ ప్రీత్ సింగ్. ఇక బీచ్ అందాల్లో ఈ బ్యూటీలంతా ఎలా చెలరేగుతారు? అన్నది చెప్పాల్సిన పనిలేదు. టూపీస్...బికినీ...స్విమ్ షూట్ లో దూరిపోతారు. హాట్ ఫోటోలతో వైవిధ్యమైన భంగిమలతో ఆకట్టుకోవడం పరిపాటే.

కృతి శెట్టి మీరు ఆమె స్టైల్‌పై విరుచుకు పడతారు

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com